స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd. H/VJ No. 49

సంపుటం: 77; సంచిక: 334 ఉదయం *** విజయవాడ మంగళవారం 5-3-91 పుటలు: 8, వెల: రు. 1-30 పైసలు

కలువపూల నవ వనితా పక్షపత్రిక
స్త్రీల సమస్యలను ప్రతిబింబించే వ్యాసాలు, కాలక్షేపానికి కథలు, సీరియల్సు, విజ్ఞానానికి వివిధ శీర్షికలు యింకా అనేక ఆకర్షణలతో వెలువడే 'కలువపూల'ను చదవండి.

అద్భుత చిత్ర వీరపత్రిక
"చావాణివకోట" సీరియల్
తాళ్లపొన్నూరు జాగర్లమూడి
త్వరలో ప్రారంభం!

మరుపురాని పాదుపుబడ్జెట్

న్యూఢిల్లీ, మార్చి 4. 1991-92 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను పార్లమెంటు బాగా ఆమోదించారు. కొన్ని ప్రతిపాదనలు సవరణలతో ప్రభుత్వం తన పెట్టుబడిని 20 శాతం తగ్గించుకుంది. భారత్ బచావో బ్యాంకును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.

ఆర్థిక మంత్రి శ్రీ యశ్వంత్ సిన్హా శోకవణు నేడు సమర్పించిన తాత్కాలిక బడ్జెట్‌లో ప్రస్తుత పన్నుల రేట్లన్నీ కలుపుకొని 9977 కోట్ల రూపాయల లోటు వుంది.

అనలు బడ్జెట్‌ను మే నెలలో సమర్పిస్తారు.

సబ్సిడీలను 1934 కోట్ల రూపాయలు, మేరకు తగ్గించారు.

ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడిని 20 శాతం తగ్గించుకోవడం వల్ల నిర్వహణ మరింత పెరుగుతుంది, దీనికి ఆర్థిక వనరులు కూడా సమకూరుతాయని ఆర్థికమంత్రి శ్రీ సిన్హా పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వ లోటు 1991-92లో 26000 కోట్ల రూపాయలు ఆదాయం రాగలదన్నారు.

లోటు 9977 కోట్లు

లేదు పన్నుల వేటు



న్యూఢిల్లీ, మార్చి 4 : ఆదాయంపన్ను ప్రస్తుత రేట్లే 1991-92లో కూడా కొనసాగుతాయి.

కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ సుంకాలలో మార్పులు వుండవు. కస్టమ్స్ అమలంధ సుంకాలు, ఎక్సైజ్ ప్రత్యేక సుంకాలకు సంబంధించి ప్రస్తుత రేట్లే వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొనసాగుతాయి.

1990-91 సంవత్సరం పన్నుల స్థాయిని బట్టి బడ్జెట్ లోటు 9977 కోట్ల రూపాయలు వుంటుంది.

వచ్చే ఏడాదికి రక్షణ వ్యయం 16850కోట్ల రూపాయలు.

ఈ ఏడాది ప్రవేశపెట్టిన గ్రామీణ ఋణ విమోచన పథకం క్రింద వచ్చే ఏడాది ఇందుకోసం 1500 కోట్ల రూపాయల మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది.

ఎగుమతులపైన, ఎరువులపైన, ఆహారంపైన సబ్సిడీలను తగ్గించారు. 1990-91 బడ్జెట్‌లో సవరించిన అంచనాలప్రకారం వీటికి 9550 కోట్ల రూపాయలు సబ్సిడీలు యివ్వగా, 1991-92 బడ్జెట్‌లో 8616 కోట్ల రూపాయలు కేటాయించారు.

కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రభుత్వం తన ఈక్విటీ పెట్టుబడిని 20 శాతం వరకు తగ్గించుకుంటుంది. ప్రభుత్వ రంగసంస్థలలో మ్యూచువల్ ఫండ్స్‌కు, ఆర్థిక సంస్థలకు, పెట్టుబడి సంస్థలకు పెట్టుబడి పెట్టేందుకు అవకాశం యిస్తారు.

1990-91 సవరించిన బడ్జెట్‌లోటు 10772 కోట్ల రూపాయలు. వర్తమాన సంవత్సరం బడ్జెట్ అంచనాల ప్రకారం లోటు 7206 కోట్ల రూపాయలు.

1990-91లో ఆర్థికలోటు బడ్జెట్‌లో 36795 కోట్ల రూపాయలు వుంటుందని ఊహించగా, అది 43331 కోట్లు వుండవచ్చని అంచనా. దేశం మొత్తం ఉత్పత్తిలో ఆర్థిక లోటు 8.59 శాతం వుండగలదని అంచనా.

1990-91 పన్ను రేట్ల ప్రకారం మొత్తం ఆదాయం 100190 కోట్ల రూపాయలు వుంటుందని అంచనా. మొత్తం ఖర్చు 110167 కోట్ల రూపాయలు. వచ్చే ఏడాది బడ్జెట్‌లో రక్షణ వ్యయం 16850 కోట్లు రూపాయలు.

గ్రామీణ ఋణ విమోచన పథకం క్రింద వచ్చే ఏడాది బడ్జెట్‌లో 1500 కోట్ల రూపాయలు కేటాయించారు.

వచ్చే ఏడాది అదనపు కరువు భత్యాలకు సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. తగిన ఆర్థిక చర్యలను తీసుకోవడం ద్వారా అన్ని మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ శాఖలు అదనపు భారాన్ని భరించాలని ప్రభుత్వం కోరింది.

1991-92లో కేంద్ర ప్రణాళిక పెట్టుబడికి బడ్జెట్‌లో 18550 కోట్ల రూపాయలు కేటాయించారు. రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రణాళికలకు బడ్జెట్‌లో 14710 కోట్ల రూపాయల కేంద్ర సహాయం లభిస్తుంది.

సబ్సిడీలు, రాయితీలుకోత

పబ్లిక్ రంగానికివాత

అనలు బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి ముందు ఈ తాత్కాలిక బడ్జెట్ కాలంలో ఆదాయ వ్యయాలను జాగ్రత్తగా పరిశీలించి సమీక్ష చేస్తారు. దీని ఆధారంగా 1991-92లో కేంద్రప్రభుత్వం లోటు 6.5 శాతం మాత్రమే వుండే రీతిగా తగు చర్యలు గైకొంటారు.

'భారత్ బచత్ బ్యాంకు'ను స్థాపించాలని ప్రభుత్వం సంకల్పించింది. జాతీయ పొదుపు మొత్తాల పథకాన్ని దీనికి బదలాయిస్తారు.

మొత్తం ప్రణాళికేతర వ్యయం ఈ సంవత్సరం కంటె వచ్చే ఏడాది బడ్జెట్‌లో స్వల్పంగా పెరిగింది. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రణాళికేతర వ్యయం 76761 కోట్ల రూపాయలు కాగా, 1991-92 బడ్జెట్‌లో ఈ వ్యయం 76907 కోట్ల రూపాయలు వుంది.

1990-91 సవరించిన బడ్జెట్ అంచనాలలో ఎగుమతులు, ఎరువులు, ఆహార ధాన్యాల సబ్సిడీకి కేటాయింపులు 9550 కోట్ల రూపాయలు కాగా, 1991-92 బడ్జెట్ అంచనాలలో ఈ సబ్సిడీలకు కేటాయింపుల మొత్తం 8616 కోట్ల రూపాయలకు తగ్గించాలి తలపెట్టినట్లు ఆర్థికమంత్రి శ్రీ యశ్వంత్‌సిన్హా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ సిన్హా 1991-92 సంవత్సరానికి తాత్కాలిక బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ ఆర్థిక పటిష్ఠతకోసం సబ్సిడీలపై వ్యయం క్రమబద్ధం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. సబ్సిడీల నిర్వహణ స్థితిని మెరుగుపరచి, బీదవారికీ, అవసరమైన వారికి అందుబాటులో వుండేట్టు చెయ్యడంద్వారా ఆశించిన లక్ష్యాల సాధనకు కృషి జరగాలని ఆయన అన్నారు.

వచ్చే ఏడాది గ్రామీణ ఉపాధి పథకానికి 1500 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని, రక్షణ వ్యయంక్రింద 16850 కోట్ల రూపాయలు కేటాయించిందని ఆర్థికమంత్రి తెలియజేసారు.

బడ్జెట్ లోటురు.9977కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 4: 1991-92 సంవత్సరానికి తాత్కాలిక బడ్జెట్‌లో 9977 కోట్ల రూపాయలు లోటు వుంటుందని ఆర్థికమంత్రి శ్రీ యశ్వంత్‌సిన్హా నేడు ప్రకటించారు.

ప్రస్తుత పన్నులరేట్లు ప్రాతిపదికపై వచ్చే ఏడాదికి ఆదాయం రూ. 1,00,190 కోట్లు వుంటుందని అంచనా వేయబడినట్లు ఆర్థికమంత్రి తెలిపారు. మొత్తం వ్యయం రు. 1,10,167 కోట్లు వుంటుందని అంచనా వేయబడిందని అదనపు వనరులు సమీకరించకుండా బడ్జెట్‌లోటు రూ. 9977 కోట్లు వుండగలదని అంచనా వేయబడిందని శ్రీ సిన్హా వెల్లడించారు.

ప్రస్తుత సంవత్సరం సవరించిన అంచనాలక్రింద పన్నుల రేవెన్యూ (గ్రాస్) 58916 కోట్ల రూపాయలు కాగా, వచ్చే ఏడాది ఈ ఆదాయం 65354 కోట్ల రూపాయలు వుంటుందని అంచనా వేసినట్లు ఆయన తెలియజేసారు. వచ్చే ఏడాదికి పన్నుల ఆదాయంలో రాష్ట్రాలవాటా 15900 కోట్ల రూపాయలుగా అంచనా వేయబడిందని ఆయన తెలిపారు.

పన్నులవల్ల లభించే ఆదాయంతో పాటు కేంద్రానికి వచ్చే ఏడు నికర రెవెన్యూ ఆదాయం 63584 కోట్ల రూపాయలు వుంటుందని అంచనా వేసినట్లు ఆర్థికమంత్రి తెలిపారు.

కేంద్ర ప్రణాళిక పెట్టుబడి 42148 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 4 - 1991-92 సంవత్సరానికి కేంద్ర ప్రణాళిక పెట్టుబడి 42148 కోట్లు రూపాయిలుగా నిర్ణయించారు. ప్రస్తుత సంవత్సరం సవరించిన అంచనాల మొత్తం కన్నా ఇది 11 శాతం ఎక్కువ.

1990-91 సంవత్సరానికి సవరించిన కేంద్ర ప్రణాళికా పెట్టుబడి 38053 కోట్ల రూపాయలకి, ఇది మొదటి అంచనాల కన్నా 1276 కోట్ల రూపాయలు తక్కువని ఆర్థిక మంత్రి శ్రీ యశ్వంత్ సిన్హా 1991-92 సంవత్సరానికి తాత్కాలిక బడ్జెట్ సమర్పిస్తూ లోక్‌సభకు తెలియజేశారు.

దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాల కింద గ్రామీణ ఉపాధి కల్పనకు 2100 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని వచ్చే ఏడాది జవహర్ రోజ్‌గార్ కింద 1020 మిలియన్ పని రోజులు ఉపాధి కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ప్రణాళిక పెట్టుబడిలో 20 శాతం బావుల నిర్మాణానికి, షెడ్యూల్డు కులాల, జాతుల భూమి అభివృద్ధికి, కట్టు బానిసల విముక్తికి కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

పట్టణవాసులకు ఉపాధి కల్పనకు

ఆర్థిక బిల్లు సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 4: కొన్ని మార్పులతో ప్రస్తుతం అమలులోవున్న ఆదాయంపన్ను రేట్లనే వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా కొనసాగించాలని కోరుతూ ఆర్థికమంత్రి శ్రీ యశ్వంత్ సిన్హా నేడు లోక్‌సభకు ఆర్థిక బిల్లును సమర్పించారు.

కస్టమ్స్ అనుబంధ సుంకాలను, ఎక్సైజ్ ప్రత్యేక సుంకాలను కొనసాగించాలనికూడా ఆర్థికమంత్రి ప్రతిపాదించారు.

113 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, 1991-92లో 3-57 లక్షల మంది పట్టణ ప్రాంతాల్లోని బీదవారికి స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కార్మిక ఉపాధి కింద 428 లక్షల పని దినాలను కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.

టెలి కమ్యూనికేషన్లకు 3203 కోట్లు, తపాలాకు 72 కోట్లు, సమాచార, ప్రసార శాఖకు 489 కోట్లు, కుటుంబ సంక్షేమానికి 749 కోట్లు, మహిళలు, బాలల అభివృద్ధి పథకాలకు 400 కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.

ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 4 : 1991-92 సంవత్సరానికి సమగ్రమైన సాధారణ బడ్జెట్‌ను ప్రతిపాదించడంలో ప్రభుత్వం వైఫల్యానికి నిరసనగా నేడు దళ సభ్యులు, ప్రభుత్వాన్ని బలపరుస్తున్న పార్టీలు మినహా మొత్తం ప్రతిపక్షం వాకౌట్ చేసింది.

ఆర్థిక మంత్రి శ్రీ యశ్వంత్ సిన్హా తాత్కాలిక బడ్జెట్ ప్రతిపాదించడానికి ముందు, బి.జె.పి. నాయకుడు శ్రీ ఎల్.కె. అద్వాని, ఇతర ప్రతిపక్ష నాయకులు లేచి సమగ్ర బడ్జెట్ బదులు కొద్ది మాసాల కాలానికి వోట్ ఆన్ అకౌంట్ ప్రతిపాదనల నిర్వహించడం ద్వారా దేశం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక పరిస్థితిని ఎదుర్కోవడంలో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకున్నదని విమర్శించారు.

రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్(ఐ) సహాయంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని వారు అంటూ, ప్రస్తుత పార్లమెంటు సమావేశం ప్రారంభ కావటానికి కేవలం ఆరు రోజుల ముందు ఫిబ్రవరి 15వ తారీ చేసిన లోక్‌సభ బులిటన్‌లో ద్రవ్యవినిమయ, సభాపతిచే ఆమోదింపబడిన సమగ్ర బడ్జెట్ సమర్పించనట్లు పేర్కొని, ఇప్పుడు సమగ్ర బడ్జెట్ ఎందుకు సమర్పించలేదో ప్రధాని సంతాయిషీ ఇవ్వాలని వారు కోరారు.

నిబంధనలను పేర్కొనే విషయంపై పాయింట్స్ ఆఫ్ ఆర్డర్ ఇవ్వడానికి స్పీకర్ శ్రీ రబీరే త్రోసివుచ్చారు. కాంగ్రెస్ చీఫ్ విప్ శ్రీ పి. జె. కురియన్, ఇతర పార్టీ సభ్యులు ప్రతిపక్షాల ఆరోపణను త్రోసివుచ్చుతూ, సమగ్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టరాదన్న నిర్ణయం పూర్తిగా ప్రభుత్వానిదేనని, తమ పార్టీ పాత్ర అందులో లేదని పేర్కొన్నారు. మొదట అభ్యంతరం లేవదీసిన శ్రీ అద్వానీ మాట్లాడుతూ, ఇది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కాబట్టి, తాత్కాలిక బడ్జెట్ అనడం తప్పని అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా వుందని, దీనిని చక్కదిద్దడానికి గట్టి చర్యలు తీసుకోవాలని శ్రీ అద్వానీ చెప్పారు. సమస్యను అర్థం చేసుకోవడానికి బదులు, ప్రభుత్వం అపోహాపూర్వకంగా వ్యవహరిస్తోందని అన్నారు.

శ్రీ సోమ్‌నాథ్ చటర్జీ (సి.పి.ఎం.) మాట్లాడుతూ, తాత్కాలిక బడ్జెట్‌కు రాజ్యాంగంలో నిబంధనకాని రూల్స్‌గాని లేదని చెప్పారు.

నక్సల్స్‌చే రైల్వే స్టేషన్ దగ్ధం

మద్రాసు, మార్చి 4 : నేటి తెల్లవారుఝామున నక్సలైట్లుగా పేర్కొనబడుతున్న సంఘమంది గుంపు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో దర్మవరం-హిందూపూర్ స్టేషన్‌లోగల మక్కాచివల్లి రైల్వేస్టేషన్‌ను పూర్తిగా తగలబెట్టినట్లు దక్షిణ రైల్వే అధికారులు ఇక్కడ చెప్పారు.

మారణాయుధాలతో వచ్చిన ఈ గుంపు రైల్వేస్టేషన్ తగలబెట్టడానికి ముందు రైల్వే సిబ్బందిని, ప్రయాణీకులను ఆ ఆవరణ నుంచి బలవంతంగా బయటకు పంపివేశారు.

ఈ సంఘటనలో కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. స్టేషన్‌లోని పరికరాలు, ఇతర వస్తువులు ధ్వంసమయ్యాయి. చీకటిలో దుండగులంతా స్టేషన్‌కు నిప్పు పెట్టి పారిపోయారు.

రైల్వే పోలీసులు తేను రిజిస్టరుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్టీకిహసీనా గుడ్‌బై

ఢాకా, మార్చి 4 : బంగ్లాదేశ్ అవామీలీగ్ అధ్యక్షురాలు శ్రీమతి షేక్ హసీనా (44) పార్టీ నాయకత్వానికి రాజీనామా చేశారు. పార్లమెంటరీ ఎన్నికల్లో తమ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఆమె రాజీనామా చేశారు. ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత పార్టీ కేంద్ర కార్యవర్గ తొలి సమావేశంలో శ్రీమతి హసీనా తమ రాజీనామాను పార్టీ ప్రధాన కార్యదర్శి బేగం సజేదాచౌదరికి సమర్పించారు. ప్రజల నాడి తెలుసుకోవడంలో పార్టీ నాయకత్వం విఫలమయిందంటూ కొందరు సీనియర్ నాయకులు విమర్శించినట్లు వార్తలు వచ్చాయి. అవామీలీగ్ 84 సీట్లు గెల్చుకోగా, ప్రధాన ప్రత్యర్థి బేగం ఖాలీదా జియా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ 140 సీట్లు పొందింది. శ్రీమతి హసీనా తమ స్వంత నియోజకవర్గం గోపాల్‌గంజ్‌లో గెలుపొందినా ఢాకాలో రెండు స్థానాల్లో బి.ఎన్.పి. అభ్యర్థుల చేతిలో ఓడిపోయారు.

శ్రీమతి హసీనా రాజీనామాపై వెంటనే వ్యాఖ్యానించడానికి ప్రధాన కార్యదర్శి బేగం సజేదాచౌదరి అందుబాటులో లేరు. అవామీలీగ్ ప్రధాన కార్యదర్శి ముహ్మద్ నసీమ్ యు. ఎన్.ఐ.తో మాట్లాడుతూ, కేంద్ర కమిటీ సభ్యులంతా షేక్ హసీనా నాయకత్వానికి పూర్తి మద్దతు తెలిపారని చెప్పారు.

రాజీవ్ ఇంటిపై హర్యానా వేగులనిఘా

న్యూఢిల్లీ, మార్చి 4 : కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఇంటి సమీపంలో ఇద్దరు వ్యక్తుల అరెస్టు పంచుటన పార్లమెంటు ఉభయ సభలలో తుఫాను సృష్టించింది. ఎలాంటి కార్యకలాపాలు సాగకుండానే రాజ్యసభ సోమవారంనాడు వాయిదా పడింది. రాజ్యసభలో ఈ విషయంపై తీవ్రస్థాయిలో అలజడి జరుగుతుండగా డిప్యూటీ చైర్మన్ నజ్మా హెప్తుల్లా సభ్యుల ప్రవర్తనపట్ల నిరసనగా సభను వాయిదా వేశారు.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాగానే కాంగ్రెస్ (ఐ) సభ్యులు సభ మధ్యలోకి దూసుకువచ్చి వైరాయింపు చేశారు. ఈ విషయంపై ప్రధాని శ్రీ చంద్రశేఖర్ ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

సభ్యులను శాంతింప జేయడానికి డాక్టర్ నజ్మా హెప్తుల్లా విఫలయత్నం చేసి సభను మూడుసార్లు వాయిదా వేశారు. సభ మళ్లీ సమావేశమయినప్పుడు కాంగ్రెస్(ఐ) సభ్యులు తిరిగి సభ మధ్యలో గుమికూడి నినాదాలు చేశారు. సభా కార్యక్రమాలను జరపడానికి డాక్టర్ హెప్తుల్లాను అనుమతించలేదు.

సభ్యుల ప్రవర్తన చూస్తుంటే సభను ఈరోజుకు వాయిదా వేయక తప్పదు లేదని ఆమె అన్నారు.

అంతకు ముందు ఈ విషయం లోక్‌సభలో కూడా ప్రస్తావనకు వచ్చింది. శ్రీ రాజీవ్ ఇంటిపై నిఘాను తాను ఆమోదించలేదని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ సభలో ప్రకటించారు. ఈ నిఘాతో ప్రభుత్వానికెట్టి సంబంధం లేదని, దోషులపై సత్వరం చర్య తీసుకుంటామని ఆయన అన్నారు.

భోజన విరామానికి ముందు రాజ్యసభ ఈ విషయంపై రెండుసార్లు వాయిదా పడింది. భోజన విరామానంతరం కూడా కాంగ్రెస్ (ఐ) సభ్యులు తమ పట్టు వీడలేదు. సభలో శ్రీ చంద్రశేఖర్ ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు.

శ్రీ చంద్రశేఖర్ గుజరాత్ వెళ్లవలసి వున్నందున మరునాడు సభలో శ్రీ చంద్రశేఖర్ ప్రకటన చేస్తారని డాక్టర్ హెప్తుల్లా చెప్పినప్పటికీ సభ్యులు శాంతించలేదు. నినాదాలు చేస్తూనే వున్నారు. సభ్యుల ప్రవర్తనకు విసుగెత్తిన డిప్యూటీ చైర్మన్ సభను మూడవ పర్యాయం అరగంటసేపు వాయిదా వేశారు.

శ్రీ రాజీవ్ ఇంటిపై నిఘావేసివున్న హర్యానా పోలీసు శాఖ వ్యక్తులిద్దరిని శనివారం నాడు పట్టుకున్నట్లు పార్లమెంటులో కాంగ్రెస్ (ఐ) సభ్యులు వెల్లడించారు.

తాత్కాలిక బడ్జెట్ పత్రాలను సభలో ప్రవేశపెట్టాలని ఆర్థికమంత్రి శ్రీ యశ్వంత్‌సిన్హాను డాక్టర్ హెప్తుల్లా కోరినప్పటికీ సభ్యులు వినివ్వలేదు. సభలో ప్రధాని ఎందుకు లేరని వారు ప్రశ్నించారు.

ప్రధాని శ్రీ చంద్రశేఖర్ లంచ్

సమయంలో తన చేంబర్‌కు వచ్చారనీ, గుజరాత్‌లో పర్యటనకు వెళుతున్నట్లు చెప్పారనీ, మరునాడు తిరిగి వస్తామని చెప్పారని, ఈ విషయంపై లోక్‌సభలో ఇప్పటికే ఒక ప్రకటన చేశామని అన్నారని శ్రీమతి నజ్మా హెప్తుల్లా వివరించారు.

శ్రీమతి హెప్తుల్లా సమాధానం కాంగ్రెస్ (ఐ) సభ్యులకు సంతృప్తి నివ్వలేదు. చంద్రశేఖర్ నిఘాను అనుమతించలేమని వారు నినాదాలు చేశారు.

లోక్‌సభలో ప్రధాని ఒక ప్రకటన చేస్తూ ప్రభుత్వం ఈ నిఘాను ఆమోదించదన్నారు. శ్రీ రాజీవ్ ఇంటి వెలుపల ఇద్దరు వ్యక్తులను శనివారం నాడు ఢిల్లీ పోలీసులు నిర్బంధించారని, వారు హర్యానా గూఢచార ఏజెంట్లని తెలిసిందనీ ఆయన చెప్పారు. ప్రధాని ప్రకటన చూస్తే పరిస్థితిని మరింత చీకటిలోకి నెడుతోందని ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వానీ వ్యాఖ్యానించారు.

టెలిఫోన్ టాపింగ్‌పై సి.బి.ఐ. నివేదికను సభముందుంచాలని, దానిపై క్షుణ్ణంగా చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆ నివేదిక అధ్యాయం ముగిసిపోలేదని, ప్రభుత్వం దాన్ని పరిశీలిస్తోందని, పరిశీలన పూర్తికాగానే సభముందు పెడతామని ప్రధాని చెప్పారు. శ్రీ రాజీవ్ ఇంటివద్ద నిఘా వేసిన గూఢచారులు హర్యానా ప్రభుత్వం ఆదేశం మీద ఆ పని చేశారా? లేక స్వయంగా నిఘా వేశారా? అనే విషయం తెలియలేదని ప్రధాని చెప్పారు.

సీనియర్ అధికారుల మార్గదర్శకత్వంలో హర్యానా అధికారులే ఈ నిఘా ఏర్పాటు చేశారని, సీనియర్ అధికారులు తరచూ ఢిల్లీ వచ్చి హర్యానా భవనం నుండి ఆదేశాలు జారీ చేస్తున్నారని, ప్రధానికూడా వారి నిఘాలో వున్నందున ఆయనకూడా అప్రమత్తంగా ఉండాలని శ్రీ బన్సీలాల్ (కాంగ్రెస్-ఐ) పేర్కొన్నారు.

హర్యానా పోలీసులకు రాజధానిలో స్వంతంగా వైర్‌లెస్ సదుపాయాలను ఎందుకు అనుమతించారని శ్రీ బన్సీలాల్ ఆశ్చర్యం ప్రకటించారు.

పార్లమెంటులో అలజడి

రాజ్యసభ వాయిదా

లాలూ తల్లి మృతి

పాట్నా, మార్చి 4: బీహార్ ముఖ్యమంత్రి శ్రీ లాలూప్రసాద్‌యాదవ్ తల్లి (92) ఆదివారం రాత్రి మరణించారు. ఆమె దీర్ఘకాలంగా అస్వస్థులుగా వున్నారు. ఆమెకు ఆరుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

గిరిజనులపై దాడి

ఒంగోలు, మార్చి 4 (నవవార్త): చేపల చెరువు గిరిజన సొసైటీకి దక్కిందన్న కోపంతో కాంగ్రెస్ సర్పంచి ఆధ్వర్యంలో 70 కుటుంబాలకు చెందిన గిరిజనులపై దాడి జరిపి 6 ఇండ్లు తగలబెట్టడం జరిగింది.

ఈ సంఘటనలో 6గురు వ్యక్తులు తీవ్రగాయాలకు లోనైనారు.

ప్రకాశం జిల్లా మండల కేంద్రమైన పంతుమాగులూరు గ్రామంలో ఎరుకుల, యానాది కులస్తులకు పి.డబ్ల్యు.డి. చెరువునందు సొసైటీ క్రింద చేపలు పట్టుకొనులకు వేలం పాట రావడంతో అది సహించలేని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆ గ్రామ సర్పంచి చినంజీవిరెడ్డి, మాజీ సర్పంచి అమరలింగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి 12-30 గంటలకు 25 మందికి పైగా రెడ్డి కులస్తులు దాడి జరిపి ఎరుకుల, యానాది కులాలకు చెందిన వారిని కొట్టడం జరిగింది. ఆరుగురు తీవ్రగాయాలకులోనైనారు. 6 పూరిండ్లను కూడా వారు దగ్ధం చేశారు.

గతంలో ఈ చెరువులోని చేపలు రెడ్డి కులస్తులే పట్టుకునే వారని తెలిసింది.

ప్రస్తుతం సదరు చెరువునందు చేపలు పట్టుకునే హక్కు సొసైటీ ద్వారా గిరిజనులకు సంక్రమించడంతో వారు ఈర్ష్యాద్వేషాలకు లోనై ఈ దాడికి తలపడ్డట్లు తెలిసింది.

ఈ విషయంపై 70 కుటుంబాలకు చెందిన గిరిజనులు సంతమాగులూరు నుండి కుటుంబాలతో సహా ఒంగోలుకు సోమవారం సాయంత్రం చేరుకొని జరిగిన సంఘటనను జిల్లా కలెక్టరుకి ఒక వినతిపత్రం సమర్పించారు.

గిరిజనులకు తగు రక్షణ కల్పించేందుకు జిల్లా కలెక్టరు శ్రీ పి. అప్పన్న తక్షణ చర్యలు గైకొన్నారు.

వారం-వర్జ్యం

మంగళవారం

శ్రీ ప్రమోదనామ సం. ఫాల్గుణమాసం బ. పంచమి: రా. 10-44, స్వాతి: రా. 9-01, వర్జ్యం: రా. 3-08 మొదలు 4-53 వరకు.

మత్స్యకారులఅభివృద్ధికి రు. 22 కోట్ల ప్రాజక్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4: : రాష్ట్రంలో కృష్ణా, గుంటూరు, విశాఖపట్నం జిల్లాలలోని మత్స్యకారుల అభివృద్ధికి రు. 22 కోట్లు వ్యయం కాగల మత్స్యప్రాజెక్టును వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలు జరుపుతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి తెలిపారు. కృష్ణాజిల్లా పర్యటనను ముగించుకొని ఆదివారం సాయంత్రం నగరానికి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి తన నివాసగృహంలో పత్రికా విలేఖర్లతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు ఖర్చుచేస్తున్న రు. 22 కోట్లలో, రు. 8 కోట్లు కృష్ణా జిల్లాలో మత్స్యకారుల అభివృద్ధికి వెచ్చిస్తామని ఆయన చెప్పారు.

ప్రపంచ బ్యాంకు నిధులతో కృష్ణా జిల్లాలో అమలు చేయనున్న తుపాను పునర్నిర్మాణ కార్యక్రమాలలో పంచాయతీరాజ్, రహదార్లు భవనాల శాఖకు చెందిన పనుల టెండర్ల రేట్లు తక్కువగా వున్నాయని ఇంజనీర్లు, ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని, గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్ణయించిన టెండర్ల రేట్లు తక్కువగా వున్నందున ఈ రేట్లను రీ షెడ్యూల్ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రపంచ బ్యాంకు నిధులతో ఇటీవల కాలంలో నిర్ణయించిన ఇరిగేషన్ పనుల టెండర్లను రద్దుచేయటం జరిగిందని ఆయన తెలిపారు.

• కృష్ణాజిల్లాలో డ్రైన్ పనులకు సంబంధించి మొత్తం 22 పనులలో మూడు పనులకు టెండర్లను ఖరారు చేశామని, పనులను కూడా ప్రారంభించటం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు. తుఫాను పునర్నిర్మాణ పనులకు సంబంధించి కొత్త టెండర్లను స్వల్పవ్యవధి నోటీసు టెండర్లను ఆహ్వానించటం జరుగుతుందని ఇప్పటివరకు కృష్ణాజిల్లాలో 17 పనులకు టెండర్లు వచ్చాయని దీనిలో 16 టెండర్లను ఆమోదించటం జరిగిందని - టైడేబాక్స్‌కు సంబంధించి మొత్తం 28 పనులలో 24 పనులు ఖరారుచేసి ప్రారంభించటం జరిగిందని, మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించి 11 పనులలో 4 టెండర్లు అందాయని దీనిలో 3 టెండర్లను ఆమోదించే అవకాశం వుందని ఆయన తెలిపారు.

వచ్చే సీజన్ నాటికి షెడ్యూల్ ప్రకారం తుఫాను పునర్నిర్మాణ పనులను పూర్తిచేయటం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

రూపాయి రాబడి-ఖర్చు

న్యూఢిల్లీ, మార్చి 4 : 1991-92లో ప్రభుత్వ ఖజానాకు చేరే ప్రతి రూపాయిలో 21పైసలు కేంద్ర ఎక్సయిజ్ పన్నుల నుండి, దేశీయ రుణాల ద్వారా 19 పైసలు, మరో 19 పైసలు కస్టమ్స్ సుంకాల నుండి వస్తాయి.

కాగా పన్ను విధింపులేని ఆదాయం వల్ల 11 పైసలు, ఆదాయం పన్ను, కార్పొరేషన్ టాక్సులువల్ల అయిదుపైసల చొప్పున, ఇతర పన్నుల ద్వారా రెండు పైసలు లభిస్తాయి. విదేశీ రుణాల రూపంలో మూడు పైసలు, ఇతర పెట్టుబడుల వల్ల ఏడు పైసలు ఖజానాకు ముడుతాయి. లోటు ఎనిమిది పైసలు ఉంది. ప్రభుత్వం ఖర్చుపెట్టే ప్రతి రూపాయిలో కేంద్ర ప్రణాళికకు 15 పైసలు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రణాళికకు 11 పైసలు వెళుతోంది. వడ్డీ చెల్లింపులకు 21 పైసలు పోతోంది. 1991-92లో వ్యయం 13 పైసలు కాగా, ప్రణాళికేతర నవీయం కింద ఆరుపైసలు, 13 పైసలు టాక్సులో వాటాగా పోతుంది.

రక్షణకు 16850 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 4 : వర్తమాన సంవత్సరంలో రక్షణ వ్యయాన్ని ప్రభుత్వం 4 శాతం పెంచింది. గత ఏడాది రక్షణ ఖర్చు 15750 కోట్ల రూపాయలు కాగా, తాత్కాలిక బడ్జెట్‌లో అది 16850 కోట్ల రూపాయలు వుంది.

ప్రభుత్వం సోమవారంనాడు లోక్‌సభలో ప్రతిపాదించిన వర్తులలో రక్షణ వ్యయం దాదాపు 1100 కోట్లు పెరిగింది. మొత్తం పెట్టుబడిలో రక్షణకు కేటాయించింది 13 శాతం. 1991-92 సంవత్సరం మొత్తం పెట్టుబడి 110167 కోట్ల రూపాయలు.

త్రివిధ దళాలలో పదాతి దళానికి ఎక్కువ కేటాయించారు. రక్షణ బడ్జెట్‌లో పదాతిదళం వాటా 8380 కోట్ల రూపాయలు, వైమానిక దళానికి 2091 కోట్ల రూపాయలు, నావికాదళానికి 982 కోట్ల రూపాయలు కేటాయించారు.

ఆయుధ కర్మాగారాలకు 184.63 కోట్ల రూపాయలు కేటాయించారు.

గత ఏడాది 8262 కోట్ల నుండి 8668 కోట్ల రూపాయలకు సవరించిన అంచనాలతో చూస్తే వర్తమాన సంవత్సరానికి పదాతిదళానికి కేటాయింపు పెరిగినట్లే. వైమానిక దళానికి కేటాయింపు కూడా స్వల్పంగా పెరిగింది. నావికాదళానికి కేటాయింపు 156 కోట్లు పెరిగింది.

నేవల్ ప్రాజెక్టు విశాఖపట్నం-14

విశాఖపట్నం, శ్రీహరిపురంవద్దనున్న ఎంజిటిఎస్ కాంప్లెక్స్ (MGTOC Complex)నకు పైప్‌లింగు ఫెన్సింగ్ ఏర్పాటుకు టెండరుడాక్యుమెంట్లు జారీకై 8 మార్చి 91 నాటికి తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్ల నుండి సీడబ్ల్యుశి(వర్క్స్-1), డైరక్టర్ జనరల్, నేవల్ ప్రాజెక్టు, విశాఖపట్నం-530014 వారిచే దరఖాస్తు పాత్రలు కోరబడుచున్నవి అంచనా ఖరీదు రూ.4-00 లక్షలు దరఖాస్తుసొమ్ము రూ.6,000/- వివరములకు 6 మార్చి 91 నాటి టెండర్ జర్నల్ చూడండి. టెండర్ జర్నల్‌లో పొందుపరచిన వివరములలో లేని దరఖాస్తులు అంగీకరించబడవు.

davp 681(157)90

గత నెలలో పెదమల్లాలంక వద్ద జరిగిన పడవ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందజేస్తున్న పి.సి.సి. అధ్యక్షులు శ్రీ వి. హనుమంతరావు.

బి.కె.యు. ధర్నా విరమణ

న్యూఢిల్లీ, మార్చి 4: : ఈనెల 5 నుండి ఇక్కడి బోట్‌క్లబ్ వద్ద భారతీయ కిసాన్ యూనియన్ జరుపతలపెట్టిన నిరవధిక ధర్నాను విరమించుకుంది. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుంటుందని, ప్రధాని ఇచ్చిన హామీమేరకు బి.కె.యు. ఈ నిర్ణయం తీసుకుంది. బి.కె.యు. అధ్యక్షుడు శ్రీ మహేందర్‌సింగ్ తికాయత్, కార్యదర్శి శ్రీ హర్‌పాల్‌సింగ్‌లు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉపప్రధాని శ్రీ దేవీలాల్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్‌లు కూడా ఇదే విధమైన హామీలు ఇచ్చినట్టు తెలియజేశారు. గత డిశంబరులో ముజాఫర్‌నగర్‌లో జరిగిన రైతు ర్యాలీ సందర్భంగా, శ్రీ చంద్రశేఖర్, శ్రీ దేవీలాల్‌లు రైతులకు అనేక వాగ్దానాలు చేశారన్నారు. 1988 ఏప్రిల్ నుండి 1989 నవంబరు వరకు రైతులు చెల్లించాల్సిన విద్యుత్ బిల్లులను మాఫీ చేయాలనికోరారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గత రెండేళ్ల విద్యుత్ బిల్లులను రద్దుచేసిందన్నారు. రైతుల రుణ మాఫీ పథకాన్ని పూర్తిగా అమలుపరచాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బంజరు భూములలో వ్యవసాయోత్పత్తులు పెంచేందుకు కృషి సలపాలని కోరారు.

ప్రాణాలతో బయటపడ్డ టి.వి. సిబ్బంది

లండన్, మార్చి 4 : దాదాపు 41 రోజులపాటు ఇరాక్ చెరలో వుండి విడుదలైన నల్గురు సి.బి.ఎస్. దూరదర్శన్ సిబ్బంది ఆదివారం బ్రిటన్ చేరుకున్నారు. ఇరాక్ చెరలో వున్నప్పుడు వారు బాంబుదాడి నుండి తృటిలో తప్పించుకొని ప్రాణాలతో బయటపడ్డారు. లండన్‌లోని ఒక ఆసుపత్రిలో బాబ్ సైమన్, పీటర్‌బ్లన్, రాబర్ట్ ఆల్వరెజ్ జూనాన్ కాల్లెవా అనే ఆ నల్గురునీ ఒక వైద్యుడు పరీక్షించి ఇరాక్‌లో కష్టాలు నెదుర్కొన్నప్పుడు వారు గాయపడ్డారనీ, అదిది అతి స్వల్పంగానే అని పేర్కొన్నారు. వారి మానసిక పరిస్థితి సరిగానే వున్నట్లు విశ్వసిస్తున్నామన్నారు.

కార్యదర్శుల ఆందోళనకు కామ్రేడ్‌ల మద్దతు

ఏలూరు, మార్చి 4: : రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల కార్యదర్శులు మరియు ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం చేస్తున్న ఆందోళనకు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సి.ఐ.టి.యు.) పశ్చిమగోదావరి జిల్లా కమిటీ తన సంపూర్ణ మద్దతు తెలిపింది. సి.ఐ.టి.యు. జిల్లా కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ ఈమేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 1973లో నియమించబడిన నాటినుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ 6 వేలమందికి సరైన జీతభత్యాలు గాని కనీసం ఉద్యోగ భద్రత కూడా కల్పించకపోవడం దారుణమైన విషయమని శ్రీ అల్లూరి పేర్కొన్నారు.

వీరి కనీస కోర్కెల కోసం 1973 నుండి అనేక ఆందోళనలు, పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారిని "డీ క్యాడరైజ్డ్" చేయడం దురదృష్టమని అన్నారు. వివిధ జిల్లాల్లో విధిలేని పరిస్థితుల్లో తమ డిమాండ్లు పరిష్కారం కోసం అమరణ నిరాహారదీక్షలు చేస్తున్న వేలువురు సహకార కార్యదర్శులు, ఉద్యోగ నాయకుల ఆరోగ్యాలు క్షీణించడం అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లేనా లేకపోవడం ఆందోళన కల్గిస్తున్నదని అన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల ప్రాణాలు కాపాడాలని, వారిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 118 రోజుల సమ్మెకాలం జీతం వెంటనే చెల్లించి వారి సమస్యలు పరిష్కరించాలని సి.ఐ.టి.యు. జిల్లా కార్యదర్శి శ్రీ అల్లూరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. శ్రీ అల్లూరు మంగళవారం నాడు నిరాహారదీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఉద్యోగులను ఆయన పరామర్శించి వారి ఆందోళనకు మద్దతు తెలిపారు. (వి)

పోస్టల్ ఉద్యోగానికి, జైలు జీవితానికి తేడాలేదు

బందరు, మార్చి 4: (నవవార్త) : తపాలాశాఖలో ఉద్యోగం చేయటం అంటే జైలు జీవితం లాంటిదని, అన్ని బరువు బాధ్యతలు ఈ శాఖలో పనిచేసే వ్యక్తులపై ఉన్నాయని మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ ఎల్. బుల్లయ్య అన్నారు. రక్షణశాఖ, రైల్వేల తరువాత దేశవ్యాప్తంగా లక్షలాది ఉద్యోగులు వున్న తపాలాశాఖలో ఉద్యోగిగా పనిచేయటం అందరివల్లకాదని ఆయన అన్నారు.

బందరు సబ్‌పోస్ట్‌మాస్టర్‌గా ఉద్యోగ విరమణ చేసిన శ్రీ మజ్జి సీతన్నాయుడు లయన్స్‌క్లబ్ హాలులో ఏలు ట్రేడ్‌యూనియన్లు ఏర్పాటు చేసిన సన్మాన సభకు శ్రీ బుల్లయ్య అధ్యక్షత వహించారు. చాలామంది గ్రామాలు అభివృద్ధి చెందాలంటారు కాని గ్రామాల్లో పనిచేయరని శ్రీ సీతన్నాయుడు తన ఉద్యోగకాలంలో ఎక్కువగా గ్రామ ప్రాంతాల్లో సబ్ పోస్ట్ మాస్టర్‌గా పనిచేసి ఏ మచ్చ లేకుండా, ఏ తప్పు లేకుండా ఉద్యోగ విరమణ చేసినందుకు సంతోషంగా ఉందని శ్రీ బుల్లయ్య అన్నారు. తొలుత శ్రీ సీతన్నాయుడిని శ్రీ ఎల్. బుల్లయ్య సన్మానించారు.

ఈ సభలో ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ అసిస్టెంటు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ముత్యాలు, లయన్స్‌క్లబ్ మాజీ కార్యదర్శి శ్రీ బి.ఎల్. ప్రసాద్, భారత్ ఎలక్ట్రానిక్సు లిమిటెడ్ కార్మిక సంఘాల నాయకులు శ్రీ తోకల అంజనేయులు, శ్రీ ఎం. కె. పాస్సేన్, మచిలీపట్నం బ్యాంక్ ఎంప్లాయీస్ కో- ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి శ్రీ కె. రాధాకృష్ణ, పోస్టల్ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీ టి. ఎన్. ఎన్. ఆచారి, శ్రీ నెల్లూరి లక్ష్మీనారాయణ, శ్రీ ఎన్. ఏకాంబరేశ్వరరావు, జనతాదళ్ నాయకులు శ్రీ కె.ఎం.వి.కె. మోహనరావు, పోర్ట్ మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ కొక్కిలిగడ్డ వీరరాములు పాల్గొని ప్రసంగించారు.

చేతబడి సంఘటనపై 13 మంది అరెస్ట్

కాకినాడ, మార్చి 4: తూర్పు గోదావరి జిల్లా దోనెలంకలో ఐదుగురు గిరిజన మహిళలను కొట్టి చంపారన్న ఆరోపణలపై 13 మందిని పోలీసులు అరెస్ట్‌చేశారు.

చేతబడి చేస్తున్నారన్న అనుమానంపై ఆ గ్రామపెద్దలు పంచాయతీ జరిపి కూలా అయమ్మ, కోనెల లింగమ్మ, కొండెల గంగాయమ్మ, కొండెల నుబ్బాయమ్మ, కొండెల బుల్లెయమ్మలను కొట్టి చంపేందుకు అనుమతినివ్వటం జరిగింది. దోనెలంకలో మృతిదేహం పోస్టుమార్టం జరిపారు.

పడవమృతుల కుటుంబాలకు పి.సి.సి. ఆర్థికసాయం

తాడేపల్లిగూడెం, , మార్చి 4: (నవవార్త) :పశ్చిమగోదావరి జిల్లా, ఆచంట మండలంలోని పెదమల్లాలంక గ్రామంలో గత నెల 19న గోదావరి నదిలో సంభవించిన పడవ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలను పి.సి.సి. అధ్యక్షులు శ్రీ వి. హనుమంతరావు ఆదివారం నాడు పరామర్శించారు.

మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రు.1500లు ఆర్థికసహాయాన్ని శ్రీ హనుమంతరావు పి.సి.సి. తరుపున అందజేసారు.

ఈ సందర్భంగా మృతుల కుటుంబాల నుద్దేశించి శ్రీ హనుమంతరావు మాట్లాడుతూ, జరిగిన ఘోరప్రమాదం పట్ల పి.సి.సి. విచారం వ్యక్తంచేస్తుందని, శ్రీ రాజీవ్‌గాంధీ కూడా బాధిత కుటుంబాలకు తన సానుభూతి వ్యక్తంచేయమని తనను ఇక్కడకు పంపించారని శ్రీ హనుమంతరావు అన్నారు.

ఎన్.సి, ఎన్.టి, కార్పొరేషన్ ద్వారా బాధితుల కుటుంబాలకు ప్రభుత్వపరంగానుపాయపడగలమని,డి.ఆర్.డి.ఎ ద్వారా బాధితుల కుటుంబాలకు గేదలు ఇప్పించవలసిందిగా అక్కడవున్న ఆచంట ఎం.డి.వోను శ్రీ హనుమంతరావు కోరారు. గ్రామసర్పంచ్ శ్రీ డి. దానయ్య గోదావరి దాటేందుకు రెండు పడవలు ఇప్పించవలసిందిగా శ్రీ హనుమంతరావును కోరారు. ప్రభుత్వం సంప్రదించి పడవలు ఏర్పాటుచేయగలనని ఆయన హామీ నిచ్చారు.

ప.గో.జిల్లా డి.సి.సి. అధ్యక్షులు శ్రీ కమ్మల బాలసుబ్బారావు, తూ.గో. జిల్లా పి.సి.సి. అధ్యక్షులు శ్రీ టి.వి.సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డొకల మురళి, జి. లక్ష్మీపతిరాజ, కె. బుచ్చి రామప్రసాద్, పి.ఎస్. పాత్రుడు, శ్రీ హనుమంతరావు వెంట వున్నారు.



ప్రసంగిస్తున్న 'విసు' చైర్మన్ శ్రీ సి.సి. రెడ్డి, వేదికపై మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్, శ్రీ ఎం.సి. దాస్‌లు ఉన్నారు.

ఆగని సామ్రాజ్యవాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 4:: గల్ఫ్ యుద్ధం అంతమైనా అమెరికా సామ్రాజ్యవాదం మాత్రం అంతం కాలేదని ఎ.పి.సి.ఎల్.సి. భారతజాతుల సంఘం, విరసం మొదలైన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటైన సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యవేదిక ఆరోపించింది.

ఆదివారం సాయంత్రం ప్రెస్‌క్లబ్‌లో రాడికల్ యూత్‌లీగ్‌కు చెందిన శ్రీ భరద్వాజ్ అధ్యక్షతన సభ జరిగింది. యుద్ధం ఆగినా అమెరికా సామ్రాజ్యక్షాదం ఆగలేదని విరసం కార్యవర్గ సభ్యుడు శ్రీ కె.ఎన్. హారి అన్నారు. సామ్రాజ్యవాదం అంతం అయ్యేవరకు పీడిత ప్రజలు పోరాటం సాగించాలని కోరారు.

జాతుల సమగ్రతకు, స్వయం నిర్ణయాధికారానికి సామ్రాజ్యవాదులు అడ్డుపడుతున్నారని భారత జాతుల సంఘంకు చెందిన శ్రీ మెహమూద్ ఆరోపించారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జాతులు పోరాడాలని కోరారు. అనేక యుద్ధాలకు సామ్రాజ్యవాద దేశమైన అమెరికాయే కారణమన్నారు. శ్రీ సురేష్, తదితరులు ప్రసంగించారు.

అమెరికాలో ఉన్నతవిద్య ధనవంతులకేకాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 4:: అమెరికాలో ఉన్నత విద్య మన దేశంలోని ధనవంతులకు, ప్రతిభావంతులకు, నగరవాసులకు మాత్రమే పరిమితమని అనుకుంటే పొరపాటని 'విసు' చైర్మన్ శ్రీ సి.సి రెడ్డి అన్నారు. అమెరికాలో విద్య అవకాశాలు గురించి మన దేశంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏర్పడిన 'విసు' కన్సల్‌టెన్సీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక రోటరీ ఆడిటోరియంలో అమెరికాలో 'విద్యలాభాలు-సవాళ్లు' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్య ప్రతి ఒక్కడికీ జన్మహక్కు, దానికి పాడ్డుల్లేవు, దేశకాల పరిమితుల్లేవని ఆయన అన్నారు. అమెరికా వెళ్లి చదువుకోవాలనుకునేవారికి చాలా విషయాలు తెలియక, చెప్పేవారులేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేకమంది నష్టపోతున్నారని శ్రీ రెడ్డి వివరించారు. అమెరికాలో 3 వేల విశ్వవిద్యాలయాలున్నాయి. వీటిలో ఏటా 10 వేల మంది భారతీయులు చదువుతున్నారని తెలిపారు. మన రాష్ట్రం నుంచి ఏటా కనీసం వెయ్యిమంది విద్యాభ్యాసానికి వెడుతున్నారన్నారు.

వైద్య, ఇంజనీరింగ్, కంప్యూటర్ కోర్సులనేకాక కొత్త కోర్సుల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అమెరికాలో స్వయం ఉపాధికల్పించుకుని, ఎవరి చదువు వారు కొనసాగించుకునే సావాసం ఉన్నవారికి మంచి అవకాశాలున్నాయని శ్రీ రెడ్డి చెప్పారు. కాలేజీల ఎంపిక, కోర్సుల వివరణ, వీసా ఏర్పాట్లు మొదలైన అంశాల్లో తమ సంస్థ విద్యార్థులకు పూర్తిగా సహకరిస్తుందని అన్నారు. అమెరికాలోనే కాదు కష్టపడి పనిచేసేవారికి ప్రపంచంలో ఎక్కడైనా ఉపాధి లభిస్తుందని హర్షధ్వానాలమధ్య చెప్పారు. విదేశాల్లో చదువుకోటానికి బ్యాంకులు రుణ సౌకర్యం కల్పిస్తున్నాయని తెలిపారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన లయోలా కాలేజీ లెక్చరర్ శ్రీ ఎం.సి. దాస్ మాట్లాడుతూ విదేశాల్లో చదివే వారు దేశభక్తికి కళంకమని అనుకుంటే మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజీ మొదలైన మహనీయుల విజయాలు తిని శంకించవలసి వస్తుందని అన్నారు. కుల, మత, భాషాభిమానాలు పోవాలంటే ప్రపంచం అంతా తిరగడం మంచిదని చెప్పారు దేశ అభివృద్ధికోసం కూడా విదేశాల్లో చదువుకోవాలని కోరారు. దేనికైనా ఆంక్షలున్నాయి కానీ విద్యకు ఆంక్షలు లేవన్నారు. మన దేశీయులు విదేశాల్లో పేరుప్రఖ్యాతులు పొందుతున్నారంటే అది మన దేశానికి గర్వకారణమేనని చెప్పారు. వచ్చే పది ఏళ్లలో భారతదేశం ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకుంటుందని శ్రీ దాస్ అన్నారు.

మన డాక్టర్లు, ఇంజనీరు, ఇంకా అనేకమంది మేధావులు వలసపోతున్నారని విమర్శచేయడం సరికాదని ముఖ్య అతిథిగా పాల్గొన్న నగరమేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్ అన్నారు. కమ్యూనిస్టులమని చెప్పుకునే చాలామంది రోజూ అమెరికాను విమర్శిస్తూ వారి పిల్లలను అమెరికా పంపాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. విద్యావంతులు అమెరికా వెళ్లిపోతున్నారని అంటున్నారే గాని వారినుంచి మన దేశానికి విదేశీ కరెన్సీ లభిస్తోందని గ్రహించడంలేదని అన్నారు. గల్ఫ్ వెళ్లిన కేరళీయులవల్ల ఏటా రు. 2 వేల కోట్ల విదేశీ కరెన్సీ లభిస్తోందని చెప్పారు. అమెరికాలో చదువుకునేందుకు సహకారాలు అందించే 'విసు' సంస్థ దినదినాభివృద్ధి చెందాలని మేయర్ డాక్టర్ శంకర్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. మన రాష్ట్రం నుంచి ఏటా 100 మంది వైద్యులు అమెరికా వెడుతుండగా అందులో 25 మంది గుంటూరు జిల్లా నుంచి వెళ్లడం విశేషమన్నారు. సమావేశానికి తొలుత డాక్టర్ రమాదేవి స్వాగతం చెప్పగా, శ్రీ డేనియేలు వందన సమర్పణ చేశారు.

హత్యా? ఆత్మహత్యా?

నరసరావుపేట, మార్చి 4: (నవవార్త) : మూడు రోజులుగా కనుపించకుండా పోయి చివరకు శవంగా కనిపించిన ఓ ఆర్టీసీ కండక్టరు విషాద సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం- కుంకలగుంట గ్రామస్థుడైన వై. ఏడుకొండలు (30) నరసరావుపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్నాడు. తనకు వచ్చిన జీతం, వాచీని ఇంట్లో అప్పగించి ఎక్కడికో వెళ్లినట్లు తెలిసింది. అయితే ఇక్కడకు సమీపంలోని కోటప్పకొండ, గురవాయపాలెం మధ్య గల కాల్వ ప్రక్కనగల కొండరాళ్లలో శవంగా పడి ఉండటాన్ని శనివారం సాయంత్రం గుర్తించినట్లు సి.ఐ. శ్రీ మేరుగ రామకోటేశ్వరరావు తెలియజేశారు. శవం ప్రక్కన పురుగుమందుల డబ్బాలోటాలు వాంతి చేసుకున్న ఆనవాలు కన్పిస్తున్నాయని, అయితే ఇది హత్యా, ఆత్మహత్యా పోస్టుమార్టమ్ రిపోర్టు వచ్చేవరకు నిర్ధారించలేమని, మృతదేహం పడి వున్న స్థలాన్ని సందర్శించినట్లు సి.ఐ. శ్రీ రామకోటేశ్వరరావు చెప్పారు.కాగా ఏడుకొండలు తండ్రి తన కుమారుని మృతి పట్ల అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నూతన దంపతులకు రక్షణ కల్పించాలి

కంకిపాడు, మార్చి 4: (నవవార్త): కంకిపాడు గ్రామానికి చెందిన ఇందుపల్లి డేవిడ్‌రాజు కుమారుడు అజయ్(22), పడమటి రామారావు కుమార్తె నిర్మలాదేవి(21) గతనెల 27న విజయవాడ లబ్బీపేట శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణమండపంలో పెళ్లి చేసుకున్నారు. అదే రోజు కంకిపాడు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తమకు రక్షణ కల్పించమని దంపతులిద్దరూ కోరి పోలీస్‌స్టేషన్‌లోనే ఉండిపోయారు. కులాంతర వివాహం గిట్టని పెళ్లికుమార్తె తరవారు కొందరు వధూవరులను విడదీయాలని కుట్రచేస్తున్నారని ఈనెల 1న తెల్లవారుఝామున సుమారు 4గంటలకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి నిర్మలాదేవి తండ్రికి పక్షవాతం వచ్చినట్లు చెప్పి దంపతులిద్దరిని నిర్మలదేవి ఇంటికి తీసుకువెళ్లారు. అక్కడ పెండ్లి కుమార్తె బావ శాయి అజయ్‌పై దౌర్జన్యంగా ప్రవర్తించారట. శాయిని వెంటనే అరెస్టు చేయమని కంకిపాడు మండల అంబేద్కర్ సంఘం డిమాండ్ చేసింది

మామిడిరైతు సదస్సు

విస్సన్నపేట, మార్చి 4: (నవవార్త): విస్సన్నపేట పంచాయితీ భవన ప్రాంగణంలో జరిగిన కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లా మామిడి రైతు సదస్సులో జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ నూరంపేని విజయసారథి మాట్లాడుతూ, మామిడి తోటలకు మన రాష్ట్రం ప్రశస్తమైనదన్నారు. రాష్ట్రంలో 4లక్షల ఎకరాల తోటలు ఉన్నవని అన్నారు మామిడికాయల రవాణా సదుపాయాలకోసం తీవ్ర కృషి సల్పవలెనని చెప్పారు.

శ్రీ, సుంకర సత్యనారాయణ, పశ్చిమగోదావరిజిల్లాకి చెందిన శ్రీ అన్నెం వెంకటేశ్వరరావు, విస్సన్నపేట మండల అధ్యక్షులు శ్రీ గడ్డం సత్యనారాయణ, రెడ్డిగూడెం మండలాధ్యక్షులు శ్రీ విజయబాబు ప్రభృతులు ప్రసంగించారు.

విస్సన్నపేట పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ అకుల పుల్లయ్య, జిల్లా రైతు కార్యదర్శి శ్రీ వై. కేశవరావు, శ్రీ చలసాని జగన్నాథరావు, శ్రీ పి.కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

యనమదల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 4: సహకార సంఘ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 4 నుండి స్థానిక సబ్‌కలెక్టరు కార్యాలయం ఎదుట చేస్తున్న నిరవధిక నిరాహారదీక్షల్లో భాగంగా 8 రోజులుగా నిరశన చేస్తున్న శ్రీ యనమదల రామారావును శనివారం సాయంత్రం పోలీసులు అరెస్టు చేసారు. ఆయనను అరెస్టు చేయటాన్ని వి.సి.సి. బ్యాంకు పరిధిలోని కార్యదర్శుల సంఘ ట్రెజరర్ శ్రీ చెరుకూరి రామకోటేశ్వరరావు ఖండించారు. ఆదివారం శ్రీయుతులు రాజేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రత్నారావు, విశ్వేశ్వరరావు, జి.వి.వి. రాజు, సుధాకరరావు, షరీఫ్, సీతారామ్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావులు రిలే నిరాహారదీక్ష చేసారు. 11 నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. 6వ విజయవాడలో ఉద్యోగులు ప్రదర్శన, బహిరంగసభ జరుపుతామని శ్రీ చెరుకూరి చెప్పారు.

అరుదైనది 'చంద్ర' ప్రభుత్వం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 4: ప్రపంచంలో చాలా అరుదైన ప్రభుత్వం-చంద్రశేఖర్‌దని పి.సి.సి.ఎం. రాష్ట్ర కార్యదర్శి శ్రీ లావు బాలగంగాధరరావు అన్నారు. 50 మంది సభ్యులు గల పార్టీ అధికారంలోకి రావడం చిత్రంగా ఉందన్నారు. జనతాదళ్ (ఎస్) పార్టీ మైనార్టీ ప్రభుత్వమని, దేశాన్ని పాలించే హక్కులేదని అన్నారు.

ఆదివారం సాయంత్రం స్థానిక రాఘవయ్యపార్కు వద్ద పి.సి.సి.ఎం. జిల్లా, నగర శాఖల కార్యాలయ భవనానికి పి.సి.సి.ఎం. రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ అల్లూరి శ్రీమన్నారాయణ శంకుస్థాపన చేశారు. నిర్మించబోయే భవనానికి 'సుందరయ్య భవన్' అని పేరు పెట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మాజీ మేయర్ శ్రీ అయితా రాములు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ లావు బాలగంగాధరరావు ప్రసంగిస్తూ, గల్ఫ్‌లో యుద్ధం ముగిసిందని చెపుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదం ముగియదన్నారు. అమెరికా అది మంచి తన సామ్రాజ్యవాదాన్ని చాటిచెపుతోందని, అనేకదేశాలను ఆక్రమించిందని విమర్శించారు. యుద్ధం విరమణకు రష్యా, చైనా పాత్రలను గురించి వివరించారు.

కృష్ణాజిల్లా, నగర కమిటీల అవసరం కోసం నిర్మించనున్న సుందరయ్య భవన్ కేంద్రంగా చేసి పార్టీ ఉద్యమానికి దోహదపడేలా చేయాలన్నారు. సభలో జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీ తులసీరావు, నగర కార్యదర్శి శ్రీ ఉమామహేశ్వరరావు తదితరుల

క్రైమ్...క్రైమ్

మహిళ మృతి

నెల్లూరు, మార్చి 4 (నవవార్త) : జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం మండల పరిధిలో గల పోలినాయుడు చెరువు గ్రామంలో గతనెల 24వ తేదీ వంట చేస్తూ అగ్నిప్రమాదం సంభవించి, స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న షేక్‌గౌస్ ఉన్నీసా అనే మహిళ శనివారం మృతిచెందింది. బుచ్చిరెడ్డిపాలెం పోలీసులు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు

మరో మహిళ మృతి

నెల్లూరు పట్టణంలోని కిసాన్ నగర్‌కు చెందిన లక్ష్మీదేవి అనే వివాహిత మహిళ గతనెల 24వ తేదీ స్టౌ ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతోంది. ఆమె శనివారం రాత్రి వైద్యశాలలో మృతిచెందినట్లు పోలీసులు తెలియజేశారు.

21 వేల బంగారు గొలుసు చోరీ

మెడలో బంగారు గొలుసు వేసుకొని పదిమందికి కన్ను కుట్టేలా కనిపిస్తూ బస్సులో ఎక్కబోతున్న ఓ మహిళ మెడలో రు. 22 వేల విలువచేసే 7 సవర్ల బంగారు గొలుసును తెంచుకొని ఓ దోర సామ్రాట్టు పలాయనం చిత్తగించారు. ఈ మహిళ నారాయణరెడ్డి పేటకు పోయే బస్సు ఎక్కుతుండగా ఈ సంఘటన జరిగింది. అదివారం స్థానిక ఆత్మకూరు బస్టాండ్‌లో బంగారు గొలుసు చోరికి పాల్పడ్డ వ్యక్తి ఆచూకీ తెలియలేదని పోలీసులు తెలిపారు. ఈ విధంగా మహిళల మెడల్లో బంగారు గొలుసుల్ని లాక్కొని వెళ్లటం తరచూ జరుగుతోంది.

హత్యాప్రయత్నం

నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట మండల పరిధిలోని జలగం వారి దొరువు కండ్రిగ గ్రామంలో వి. రామలింగయ్య అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన అనుమల నరసయ్యను గొడ్డలితో హత్యాప్రయత్నం చేయబోయినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. నిందితుడు అనుమల నరసయ్య గొడ్డలితో దాడిచేసి రామలింగయ్య మెడపై గాయపరిచినట్లు, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇందుకూరుపేట పోలీసులు తెలిపారు.

'దేశం'నాయకుల విమర్శలు విచారకరం

తిరుమల, మార్చి 4 (నవవార్త): కళాబందు, టి.టి.డి. బోర్డు చైర్మన్ టి. సుబ్బరామిరెడ్డి కళాసీరం సెక్రటరీ శ్రీ గంగిరెడ్డి మరియు సభ్యులు తమ నాయకుడిని విమర్శించడం పట్ల స్పందిస్తూ తెలుగుదేశం నాయకులు శ్రీ చంద్రబాబునాయుడు, శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడులపట్ల ఒక ప్రకటనలో తమ విరసన వ్యక్త పరిచారు

తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు వారు అధికార దుర్వినియోగం చేసినప్పుడు ఎన్ వి. గెస్ట్‌హౌస్‌ను పార్టీ కార్యాలయంగా మార్చినప్పుడు ఎన్.టి.ఆర్. అదుపు ఆజ్ఞలో లేకుండా దేవస్థానం బానాన్ని వాడుకున్నప్పుడు, నరవారిపల్లెలో కళ్యాణమండపం మంజూరు చేయించుకొన్నప్పుడు ఈ విమర్శలు ఏమైనాయని వారు ప్రశ్నించారు.

సౌమ్యుడు, కార్యదక్షుడు, సహనశీలి, భక్తుడు, అయిన కార్యనిర్వహణాధికారి శ్రీ ప్రసాద్ మచ్చలేని నీతి నిజాయితీగల ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ అని వారిని అవవసరంగా వీరి రాజకీయ పైకుంరపాలిలోకి చేర్చవద్దని తెలుగుదేశం నాయకులను కోరారు.

దేవస్థాన ఉద్యోగస్తుల సమన్వయ సంఘాలు శ్రీ చెంగారెడ్డి ఆధ్వర్యంలో వాఖి పాలక మండలి అధ్యక్షుణ్ణి సన్మానం చేయటం అప్లోదకరమేగాని అధికార దుర్వినియోగం కాదని ఈ మాజీ నాయకులు ఉద్యోగుల విషయంలో విమర్శల ద్వారా వీరుగార్చే ప్రయత్నాలు చేయటం విచారకరమని ఆ ప్రకటనలో వారు పేర్కొన్నారు.

వ్యాపారులను ఆదుకోవాలి

గిద్దలూరు, మార్చి 4 (నవవార్త): ఇటీవల తరచుగా సంభవిస్తున్న బంద్‌లు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రాంతీయ ఘర్షణలవల్ల వ్యాపార సంస్థలు, అనేక వ్యాపార దినములు నష్టపోయారని అలాగే గత మూడు సంవత్సరాలుగా సంవత్సర సంవత్సరం పెరుగు బ్యాంకు కమీషనులు, రైలు బస్సులు ఛార్జీలు, రవాణా ఛార్జీలు, విద్యుత్ రేట్లు పెరగటంతో పాటు అద్దెలు పెరగడంతో వ్యాపారస్తులకు పెనుభారంగా ఉందని, నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరగటంతో ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిపోయిందని, ఫలితంగా వ్యాపారం బాగా తగ్గిపోయిందని, యిలాంటి పరిస్థితులలో ప్రభుత్వం సానుకూలించి వ్యాపారస్తులకు సహకరించాలని గిద్దలూరు తాలూకా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్ కార్యనిర్వాహక వర్గం సమావేశంకోరింది.

రాత్రి 8 దాటిన పదిన వ్యాపారాలు చేసినట్లు అవుతే ప్రాంతీయ లేబరు అధికార్లు కేసులు నమోదు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం లేబరు పట్టాన్ని సవరించి వ్యాపార సంస్థలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలి

నెల్లూరు, మార్చి 4 (నవవార్త) : రాష్ట్రంలోని సహకార సంఘాల కార్యదర్శులు మరియు ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెల సాధనంకోసం చేపట్టిన నిరవధిక నిరాహారదీక్షలు 33 రోజులు దాటినా ప్రభుత్వం మొండివైఖరి అవలంబించి సమస్య పరిష్కారానికి ఎలాంటి మార్గం యోచించకపోవడాన్ని జిల్లా సహకార సంఘ కార్యదర్శుల మరియు ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి వేణుగోపాలరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీలు 80 మంది కార్యదర్శులు నిరవధిక నిరాహారదీక్షలు ప్రారంభించి వారి ఆరోగ్యాలు పూర్తిగా క్షీణించిపోయాయన్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడమేకాక వారు తమను మరిణయత్ర సాగించాలన్నదే ధ్యేయంగా పెట్టుకొన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. పాక్స్-ఎ-మిలియన్ తాజ్ పథకంక్రింద విద్య, వైద్య, విద్యుత్ మరియు పి. డబ్ల్యు.డి. శాఖలను మాత్రం ప్రభుత్వోద్యోగులుగా గుర్తించి తమను మాత్రం 16 సంవత్సరాలుగా ప్రభుత్వోద్యోగులుగా గుర్తించమని కోరుతున్నా గుర్తించకపోవడం గత ప్రభుత్వ అవమర్యాదగా ఆయన పేర్కొన్నారు

నెల్లూరు జిల్లాలో శ్రీ దాట్ల శ్రీనివాసులు 8 రోజులు, సి. పాపి. మస్తానయ్య 3 రోజులు, శ్రీ ఎన్. వి. రవీంద్ర 10 రోజులు, శ్రీ బి. వి. శివకుమార్ 8 రోజులు నిరవధిక నిరాహారదీక్షలు చేసి అరెస్టు కాబడి ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. గత రెండు రోజులుగా కృష్ణపట్నం పి ఎ. సి. యస్ కార్యదర్శి శ్రీ కాకాని శ్రీనివాసరావు జిల్లా 'కలెక్టర్ కార్యాలయంవద్ద దీక్షలు సాగిస్తున్నారని, ఆయనకు మద్దతుగా శుక్రవారం శ్రీ పి శ్రీనివాసులు, శ్రీ పి. మల్లిఖార్జునరెడ్డి, శ్రీ ఎన్ మనోహర్ రిలేదీక్షల్లో పాల్గొన్నారని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రివెంటనే తమ దయనీయ పరిస్థితి తెలుసుకొని, ఆప్కాబ్ మరియు వ్యవసాయ కమిషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్, లేబర్ కమిషనర్‌లను కలిసి న్యాయమైన తమ కోర్కెలను పరిశీలించి, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే విదంగా చర్యలు గైకొనవలసిందిగా ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు.

"రారా నాసామిరంగా"

నెల్లూరు, మార్చి 4 (నవవార్త) :నెల్లూరు జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధనలో భాగంగా అక్షర కళాయాత్ర కళాబృందాల ద్వారా నిరక్షరాస్యులు మేలుకొలిపే కళాప్రదర్శనలు సత్ఫలితాలు సాధిస్తున్నాయని విద్యకు నోచుకోనివారు నిత్య జీవితంలో నష్టపోతున్న దేమిటో కళ్ళకు గట్టేలాగా చదువులేందుకు నాటిక, ఇంత వయస్సు వచ్చాక పెద్దోళ్ళకు చదువులెందుకు అని రాత్రి బడికి రానని మొరాయించిన భర్తను లాలించి ఆయన కర్తవ్యం గుర్తు చేసి రాత్రి బడికి తీసుకెళ్ళిన భార్య తన భర్తతో సంవాదం చేసిన 'రారా నాసామిరంగా' అను వృత్య రూపకాన్ని ప్రదర్శిస్తున్నారని బాగా ఆకర్షిస్తూ ఈ ప్రదర్శనలు అక్షరాస్యతలో తోడ్పడుతున్నాయని జిల్లా సాక్షరత సాంస్కృతిక కమిటీ చైర్మన్ శ్రీ సుందరకుమార్ తెలిపారు.

ఆరోగ్య జాగ్రత్తల్ని పాటించక

అక్షరాస్యతలో అంకితమైన కళాబృందాలు

మూడనమ్మకాల ముసుగులో కొట్టుమిట్టాడుతూ సకాలంలో వైద్యం చేయించుకోలేక ప్రాణాలు పోగొట్టుకొంటున్న కొందరివి చైతన్యవంతులుగా చెయ్యడానికి "అనుపత్రి" నాటిక, "అచ్చరం యాడున్నదో- అక్కడే సుఖముందిరా" అంటూ ఓ జాలరి పడవలో సాగే నృత్యరూపకం "అక్షరనావ", లాంటి కళారూపాల్ని 44 కళాబృందాలు ప్రదర్శనలిస్తున్నాయన్నారు. అక్షరం అవసరాన్ని తెలియజెప్పే 12 పాటల్ని అక్షర కళాబృందాలు పాడి ప్రచారాన్ని గావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అన్ని మండలాల్లో సెలక్షన్ కమిటీలు పర్యటించి 484 మంది కళాకారుల్ని ఎంపిక చేసినట్లు శ్రీ సుందరకుమార్ తెలిపారు.

జిల్లాలోని నెల్లూరు, గూడూరు మినహా 44 మండలాల్లోని 14 మండల కేంద్రాల్ని ఎంపిక చేసుకొని గతనెలలో శిక్షణా శిబిరాలు ఆ మండలాల్లో నిర్వహించినట్లు 44 మండలాలలో ఒక్కొక్క కళాబృందం 45 రోజుల పాటు కొనసాగించే కళాప్రదర్శనల్ని గతనెల 18 నుండి ప్రారంభించామన్నారు. ఈ ప్రదర్శనలు 19 మంది సెంట్రల్ డైరెక్టరులు, అర్గనైజర్లు పర్యవేక్షణలో నిర్వహణ జరుపుతున్నాయని ఆయన తెలిపారు.

కష్టాలకోర్చని కళాకారులు

అక్షరాస్యతా సాధనలో అంకితమైన కళాకారులు సముద్ర తీరప్రాంతాల నుండి ఉదయగిరి కొండ ప్రాంతాల వరకు రవాణా సౌకర్యం లేకున్నా కష్టాలకోర్చి ఎన్నడూ కళాప్రదర్శనలకు నోచుకోని ప్రాంతాల్లో అక్షర బృందాలు తాము కళాప్రదర్శనల్ని ఇస్తున్నట్లు శ్రీ సుందర కుమార్ కళాకారులు అభినందించారు. జిల్లాలో ఒకసారి ఈ కళాబృందాలు ఈ ప్రదర్శనలిచ్చిన అనంతరం రెండవసారి "పల్లె సుద్దులు" కళారూపకం మూడవసారి "గిరిజన నృత్యం" కళారూపకం అటుతర్వాత వివిధ కళారూపాల ద్వారా అక్షర ఉద్యమాన్ని విజయవంతం చెయ్యడానికి కృషి సల్పబోతున్నామన్నారు. ప్రతిమండల కేంద్రంలోను సాక్షరతా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చే శిబిరాల్లో అక్షరకళాయాత్ర నెల్లూరు జిల్లా కేంద్ర బృందం ప్రదర్శనలిస్తున్నట్లు తెలిపారు. ఈ కళాకారులంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అక్షరాస్యతా యజ్ఞంలో పాలుపంచుకొంటున్నట్లు వున్న 503 మంది కళాకారుల్లో 64 మంది మహిళలు వున్నట్లు ఆయన పేర్కొన్నారు. అక్షరదీపం సాహిత్యంతో వివిధ బాణీలతో సమకూర్చిన పాటల క్యాసెట్లు అన్నిమండలాలకు పంపిణీ చెయ్యడం జరిగిందని తెలిపారు. ప్రతిమండలంలోని బృందానికి ఒక "కంజరా" వాయిద్య పరికరాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా కళాకారులందరికీ సీలిరంగు యూనిఫారం కుట్టించామన్నారు యన్.సి. కార్పోరేషన్ 50 శాతం సబ్సిడీతో 40 మంది కళాకారులకు మైక్ సెట్లు ఇప్పించి ఈ కళాబృందాల ప్రచారానికి వినియోగిస్తున్నట్లు ఆయన తెలియజేసారు. సాంస్కృతిక కమిటీ సారధ్యంలో 23 వాహనాలకు మైక్ సెట్లు ఏర్పాటు చేసి, అక్షర గీతాలు వున్న క్యాసెట్లు ప్రచారం సాగిస్తున్నట్లు శ్రీ సుందరకుమార్ వివరించారు.

రిజర్వేషన్లకేమామద్దతు

నెల్లూరు, మార్చి 4 (నవవార్త) : దేశంలో అట్టడుగువారికి రాజ్యాంగం కల్పిస్తున్న రిజర్వేషన్‌కు తాము వ్యతిరేకులము కాదని, రిజర్వేషన్లను సక్రమంగా అమలుజరపాలని నవభారత్ పార్టీ అధినేత శ్రీ కామినేని వెంకటేశ్వరరావు అన్నారు.

పరిశ్రమల్లో కార్మికుల్ని భాగస్వాములు చేస్తామని ప్రభుత్వాలు చేసే బూటకపు ప్రకటనలకు స్పష్టి పలకాలని,

నవభారత్ పార్టీ నేత ప్రకటన

ఏ ప్రభుత్వమైనా పరిశ్రమలు స్థాపించి ఆ పరిశ్రమలు కార్మికులకే పూర్తిగా అంకితం చేసి తమ విజాయితీని రుజువుచేసుకోవాలని శ్రీ కామినేని అన్నారు.

చిత్తూరు జిల్లాలోని తిరుపతి మండి తమ పార్టీ ప్రచారాన్ని నిర్వహిస్తూ, నెల్లూరు వచ్చిన సందర్భంగా ఆయన్ను కలసిన విలేఖర్లతో మాట్లాడుతూ కార్మికుల అభ్యున్నతి కోసం పరిశ్రమలు స్థాపిస్తామనే ఈ ప్రభుత్వాలు ఆ పరిశ్రమలకు స్పెషల్ ఆఫీసర్లను, డైరెక్టరులను గాని, రాజకీయ ప్రతినిధుల్ని డైరెక్టర్లుగా నియమించరాదని, అయా పరిశ్రమల్లో కార్మికులనే యజమానుల్ని చేయాలని శ్రీ కామినేని డిమాండ్ చేశారు. సోళ్ల కట్టలతో రాజకీయ అధికారాల్ని పొందగతం చేసుకొందామనుకునే రాజకీయ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు త్వరలో వున్నాయన్నారు. ప్రజలకు అంకిత భావంతో నిజమైన సేవ అందించే పార్టీల్ని ఆదరించడానికి ప్రజల్లో చైతన్యం వస్తుందని అన్నారు. ఈ దేశంలో కుల నిర్మూలన జరగాలని, వర్ణాంతర వివాహాలకు ప్రోత్సాహం కల్పించి అలాంటి వివాహాలు చేసుకొన్న వారికే ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, అప్పుడే కులాల కతీతమైన సమసమాజ స్థాపన జరగడానికి వీలు కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

వరకట్న సమస్యను ఎంతో సులభంగా పరిష్కరించవచ్చునని చెబుతూ పట్టణ ఆస్తులను పరిమితం చేయాలని, ఆ డబ్బుతో ఈ దేశాన్ని పారిశ్రామికంగా తీర్చిదిద్ది ప్రగతిపథంలో నడపడానికి వీలు కలుగుతుందని ఆయన అన్నారు. ఈ పరిశ్రమల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తే మగవారిపై ఆధారపడవలసిన అవసరం ఉండదని, తన స్వంత కాళ్లపై నిలుచునే అవకాశం మహిళలకు కల్పిస్తే ఈ వరకట్న రక్కసి తనంత తాను పారిపోతుందని అన్నారు.

రాబోయే పార్లమెంట్, మునిసిపాలిటీ ఎన్నికల్లో తమ నవభారత్ పార్టీ అన్ని జిల్లాల్లో అభ్యర్థుల్ని నిలబెట్టాలన్న ఆలోచనలో వున్నదన్నారు. ఎంతోమంది తమ పార్టీని ఆదరిస్తూ ఉత్తరాల ద్వారా తమ అభిమానాన్ని తెలుపుతున్నారని, అన్ని జిల్లాలలో సభ్యత్వం చేర్చుకునే కార్యక్రమం ముమ్మరం చేయబోతున్నామని శ్రీ కామినేని వెంకటేశ్వరరావు తెలియజేశారు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత శ్రీ రామారావు బాణీలో శ్రీ వెంకటేశ్వరరావు ఒక ప్రచార రథాన్ని ఏర్పాటుచేసుకొని జనం వుండే కూడలిలలో అప్పటికప్పుడు ఆ ప్రచార రథంపైనుండి ఉపన్యసిస్తూ ప్రజలకు తమ పార్టీ సిద్ధాంతాల్ని తెలియజేస్తున్నారు

కొత్త బస్ సర్వీసులు

నెల్లూరు, మార్చి 4 (నవవార్త) : నెల్లూరు నుండి రంగుమూరుకు వెళ్లే రెండు కొత్త డీలక్స్ సర్వీసుల్ని శుక్రవారం సాయంత్రం నెల్లూరులో ప్రారంభించారు ఈ కొత్త డీలక్స్ రెండు బస్సుల్ని నెల్లూరు, సర్వేపల్లి శాసనసభ్యులు శ్రీ కె. కె. రెడ్డి, శ్రీ సి.పి శేషారెడ్డి ప్రారంభించారు హైడ్రాలిక్ స్టీరింగ్ సైడ్, సౌండ్‌ప్రూఫ్‌లతో అత్యంత ఆరుదనిరంగా వుండే ఈ బస్సులు రు, 13 లక్షల వ్యయంతో తయారు కాబడ్డాయి ఈ రెండు బస్సులు ఒకటి ప్రతిరోజూ సాయంత్రం 7 గంటలకు నెల్లూరునుండి బెంగుళూరుకు బయలుదేరగా, ఒకబస్సు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు బెంగుళూరు నుండి నెల్లూరు బయలుదేరి వస్తుందని ఆర్.టి.సి. డివిజనల్ మేనేజర్ శ్రీ జయశంకర ప్రసాద్ తెలిపారు. 43 సీట్లు వున్న ఈ బస్సులో 94 రూపాయలు ఛార్జీ వసూలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విక్రమ సింహపురి రీజినల్ మేనేజర్ శ్రీ డి. ప్రభాకరశాస్త్రి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

రాజకీయ సన్యాసం? 'శినయ్య'సరికొత్తవిన్యాసం!

నెల్లూరు, మార్చి 4 (నవవార్త): ఒక్కసారి శ్రీ రాజీవ్‌గాంధీని ప్రధాన మంత్రిగా చూసుకోవాలనుంది. నేను రాజకీయాల్లో ఉంటానో లేక రాజకీయ సన్యాసం చేస్తానో తెలియదు కాని ప్రపంచ రాజకీయాల్లో శాంతి దూతగా, శాంతి కాముకుడుగా పేరుగడించిన శ్రీ రాజీవ్‌గాంధీ ప్రధాని సింహాసనంపై కూర్చోబెట్టి తన కోరిక తీర్చుకోవాలి అంటూ మాజీమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదివారం ఆయన స్వగృహంలో జరిగిన పత్రికా విలేకర్ల సమావేశంలో తన రాజకీయ వైరాగ్యం ప్రదర్శించారు. రాజకీయాల నుండి పైదొలగి కృష్ణా, రామా అంటూ శేషజీవితాన్ని గడుపుతారా అన్న అనుమానం కలిగే రీతిలో ఆయన మాట్లాడారు. ఈ కుహనా రాజకీయాల్లో తాను ఇమడలేకపోతున్నానని ఆయన ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీని తాను ఎన్నడూ ఉపయోగించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సుకోసం తాను పాటుపడ్డానని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీని తాను విడనాడిన తరువాత ఆ పార్టీ విధానాన్ని తూర్పారబడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి దాదాపు 200 బహిరంగ సభలు నిర్వహించానన్నారు. ఈ దేశంలో ప్రజలకు సుస్థిరపాలన అందించగల పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. మంత్రి పదవి లేకుండా శ్రీ శినయ్య తన స్వంత జిల్లా నెల్లూరుకు 3 వ తేదీ రావడం ఇది మూడవసారి. ఈసారి రాజకీయ వైరాగ్యాన్ని శ్రీ శినయ్య ప్రదర్శించడంతో శ్రీ శినయ్య రాజకీయాలకు గుడ్‌బై కొడతారేమోనని ఆయన అనుయాయులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడూ పోరాటమార్గమే నాది అని చెప్పే శ్రీ శినయ్య ఇలా సిరుకారిపోవడం ఆశ్చర్యం కలిగించింది.

దాతలకు ధన్యవాదాలు

నెల్లూరు, మార్చి 4 (నవవార్త): జిల్లాలో వివిధ ప్రాంతాలలో గ్రంధాలయ భవనాల నిర్మాణానికి, కొన్ని భవనాల మరమ్మత్తులకు ఎంతో మంది దాతలు తమ ఆర్థిక సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చినట్లు, ఆవదాన్యులకు తామ ధన్యవాదాలు చెబుతున్నట్లు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శ్రీ టి. మధుసూధనరావు తెలిపారు.

నెల్లూరు పట్టణంలోని దొడ్ల పద్మావతమ్మ మహిళా గ్రంధాలయం మరమ్మత్తులకు, మరుగుదొడ్ల నిర్మాణానికి అంగీకారాన్ని తెలిపి 30 వేలు వ్యయం చేసి పని ప్రారంభించిన శ్రీ దొడ్ల వెంచురామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గూడూరు పట్టణంలో గ్రంధాలయ భవనానికి మున్సిపాలిటీ ద్వారా స్థల సేకరణ చేయిస్తామని స్థానిక శాసనసభ్యుడు శ్రీ పత్రా ప్రకాశరావు, శ్రీ యల్లసిరి గోపాలరెడ్డి హామీ ఇచ్చినట్లు ఈగూడూరు గ్రామంలో తుఫాను తాకిడికి గురై పూర్తిగా శిథిలావస్థకు అక్కడ గ్రంధాలయం చేరిపోగా అక్క రూపాయల వ్యయంతో ఆ గ్రామ సర్పంచ్ గ్రామస్తులు సహకారంతో పునర్నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

కలిగిరి మండలంలో గ్రామ సర్పంచ్ గ్రంధాలయ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించగలమని హామీ ఇచ్చారని ఆత్మకూరు మండలాధ్యక్షుడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 50 వేల వ్యయంతో భవన నిర్మాణాన్ని నిర్మించడానికి అంగీకారం తెలిపినట్లు, బోగోలు సర్పంచ్ మార్చి మాసంలోగా బోగోలులో గ్రంధాలయ భవనం నిర్మించి ఇవ్వగలమని హామీ ఇచ్చారని, అదే విధంగా కావలి మున్సిపల్ కమీషనర్ జిల్లా కలెక్టర్ అనుమతించినచో రోజ్‌గార్ నిధులతో గ్రంధాలయ భవనం కట్టించి ఇవ్వగలమని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌పాలనలోశాంతికరువు

ఒంగోలు, మార్చి 4 (నవవార్త) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, శాంతిభద్రతలు పూర్తిగా కనుమరుగైనాయని ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తులు అనేకమంది దారుణంగా హత్యగావించబడ్డారని ప్రకాశం జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ గుత్తా వెంకటసుబ్బయ్య శనివారం నాడు ఆయన నివాసగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు.

గుత్తా ఆరోపణ

హత్యలు ఎవరు చేశారు, అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని, తమ పార్టీ మనుషులనే చంపి, తమ పార్టీపైనే బురదచల్లాలనే ప్రయత్నించడం కాంగ్రెస్ నాయకుల నీచ చరిత్రలో భాగమని శ్రీ వెంకటసుబ్బయ్య తీవ్రంగా ఆగ్రహించారు. జరిగిన హత్యలపై వాస్తవాలను వెల్లడిచేసి, భవిష్యత్తులో హత్యా రాజకీయాలను రూపుమాపాల్సిన బాధ్యత అధికార కాంగ్రెస్ పార్టీ నమ్యలపై ఉన్నదని శ్రీ గుత్తా అన్నారు డా. చెన్నెం సింగయ్య హత్యకేసులో ఆయన భార్య కుట్రదారురాలుగా కాంగ్రెస్ నాయకులు పేర్కొనడం సిగ్గుచేటైన విషయమని, వారి నీచ మనస్కృతికి అద్దం పడుతుందని ఆయన ఆవేశంగా విమర్శించారు. తమపార్టీ ఏనేరస్థుణ్ణీ వదలిపెట్టడానికి ఒప్పుకోదని, ఖచ్చితమైన ముద్దాయికి శిక్ష పడుతుంటే తెలుగుదేశం వారు అడ్డుతగలరని ఆయన అన్నారు.

నేరస్థులను పోలీసులు అరెస్టు చేయడంలో పరిపూర్ణమైన స్వేచ్ఛ యివ్వాలని తాము కోరుకుంటున్నట్లు పోలీసుల మీద వత్తిడి తామెన్నడూ తేలేదని శ్రీ వెంకటసుబ్బయ్య సెలవిచ్చారు. ప్రకాశంజిల్లాలో హత్యా రాజకీయాలకు సంబంధించి నేరస్థులను పట్టుకోలేక పోవడం, అధికార పార్టీ పైన, ల్యానికి ప్రత్యక్ష నిదర్శనమని, ఆ పార్టీకి చెందిన జిల్లాలోని 11 మంది శాసనసభ్యులు రాజీనామా చేయడం సమంజసమని శ్రీ గుత్తా డిమాండ్ చేశారు.

ఈ విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా ఆలూరి ప్రభాకరరావు, శ్రీ మారెళ్ల వివేకానంద, శ్రీ వై. వి. సుబ్బారావు, డా. యం. అంజయ్య, సంతనూతలపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

సహకార ఋణాలు మాఫీకి అంగీకారం

గుంటూరు, మార్చి 4 (నవవార్త) : గుంటూరు జిల్లాలో తొలుత నిర్ణయించిన ప్రకారం 44 మండలాల్లోని 98, 174 మందికి చెందిన 33.40 కోట్ల సహకార ఋణాల మాఫీకి ప్రభుత్వం అంగీకరించిందని పార్లమెంటు సభ్యులు డా. యలమంచిలి శివాజి తెలిపారు.

ఈ విషయమై హైదరాబాద్‌లో ప్రభుత్వాధికారులు శ్రీ కె. మాధవరావు, శ్రీ మోహన్‌కందా, శ్రీ హెచ్.కె. బాబులతో మాట్లాడానన్నారు ముఖ్యమంత్రి గుంటూరు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఈ మేరకు అధికారికంగా ప్రకటించగలరంటున్నారు

ప్రిన్సిపాలేయముడైతే...

ఖమ్మం, మార్చి 4: (నవవార్త) : పాలమీగడ తరగల్లాంటి విద్యార్థులను తీర్చిదిద్దారనే మహత్తరాశయంతో ప్రారంభించామని చెప్పుకొంటున్న నవోదయ విద్యాలయాలు విద్యార్థుల పాలిట ప్రత్యక్షనరకకూపాలుగా రూపుదిద్దుకొంటున్నాయి మట్టిలోంచి మాణిక్యాలు వెలికి తీయాల్సిన ఈ విద్యాసంస్థలు మక్కు పచ్చలారని బాలల బంగారు భవితవ్యం మీద చేటలతో నిప్పులు చెరుగుతున్నాయి లంచగొండి లధికార వర్గం, అధ్యాపక బృందం తమ స్వార్థ ప్రయోజనాలకై అభం, శుభం తెలియని బాలల బ్రతుకులతో చెలగాటం మాడుతున్న సజీవ సంఘటనే ఇది. పైన ఉటంకించిన మాటలేవీ అసత్యాలు, కల్పితాలుకావు. తమ కిరాతక చర్యలకు అడ్డు తగులుతున్నాడన్న కక్షతో అక్కడి ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఒక ప్రతిభావంతుడైన విద్యార్థి జీవితాన్ని నాశనం చేయ సంకల్పించారు విద్యార్థుల "సత్ప్రవర్తనకై అహర్నిశం" కృషి చేయవలసిన ప్రిన్సిపాలు, ఉపాధ్యాయబృందం ఆ విద్యార్థిని ఏ విధంగానైనా లొంగదీసుకోవాలనే దుష్టబుద్ధితో, శారీరక, మానసిక, చిత్రహింసలకు గురి చేశారు. సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన ఉపాధ్యాయ బృందం కంచే చేను మేసిన విషయం పూర్వాపరాలిలా ఉన్నాయి.

ఖమ్మంలోని ఒక ప్రైవేటు ట్యుటోరియల్ కళాశాల అధినేత, ప్రజారచయితల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ నరసింహారావు కుమారుడు యన్. ప్రజీత్ గత నాలుగు సంవత్సరాలుగా పాలేరు నవోదయా విద్యాలయాలో విద్యార్జన చేస్తున్నాడు. విద్యా, సాంస్కృతిక, సాహితీ విషయాల్లో ఆ బాలుడు అందివేసిన చేయి. అందరిమెప్పు పొందినవాడు. చదువుల్లో ఉత్తమస్థానంతోపాటు అతడు విద్యార్థి సంఘానికి నాయకుడుగానూ ఉన్నాడు. విద్యార్థులకు సంబంధించిన ఎన్నో విషయాలను ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపించటంలో కృషి చేస్తున్నాడు. ఈ సంవత్సరం ప్రారంభంనుకూ ప్రిన్సిపాల్‌గా ఉండి విద్యార్థుల, తల్లిదండ్రుల మెప్పూ పొందారు. మూతన సంవత్సరంలో ప్రిన్సిపాల్‌గా శ్రీ చంద్రశేఖర్ అనే ఆయన బాధ్యత తీసుకున్నారు. అయితే శ్రీ చంద్రశేఖర్ అనే మర్మతనూ, అవినీతిని ప్రజీత్ ప్రశ్నిస్తూ వచ్చాడు.దీంతో ప్రిన్సిపాల్ ఆగ్రహోద్గుడై ప్రజీత్ పై కక్షసాధింపు చర్యలకు పూనుకొన్నాడు. విద్యార్థులకు ఇవ్వవలసిన స్టేషనరీ సామానులు సకాలంలో ఇవ్వక కోతవిధించారు. చాకలి సౌకర్యాన్ని రద్దు చేసారు. విద్యార్థి నాయకుడుగా ప్రజీత్ తమ సమస్యలను ప్రిన్సిపాల్ దృష్టికి తెస్తునేవున్నారు.

ఈ లోగా మరికొన్ని విషాద సంఘటనలు పాలేరు నవోదయా విద్యార్థులను కలచివేశాయి. ఒక విద్యార్థి ఉదయం ఇచ్చే అల్పాహారవిందులో ఒక పూరీ ఎక్కువ తిన్నాడనే నెపంతో శ్రీ బ్రహ్మారెడ్డి అనే ఉపాధ్యాయుడు ఆ విద్యార్థిని విపరీతంగా కొట్టి అమానుషంగా హింసించాడు. మానసికంగా, శారీరకంగా ఆ విద్యార్థి తీవ్ర అస్వస్థతకు గురికాగా ఆయన తండ్రి శ్రీ ఇ.వి. నూర్యనారాయణ తన కుమారుని ఖమ్మం తీసుకు వెళ్ళి వైద్యం చేయించి తిరిగి పాఠశాలలో అప్పగించగా శ్

డైలీసీరియల్ 3

[గత సంచిక తరువాయి]

ముందుగా పోలీస్ జీప్ వచ్చి ఆగింది షామియానా వద్దకా. దాని వెనగ్గా వరుసగా ఎనిమిది కార్లు ఆగాయి. ముందున్న ప్రభుత్వ వాహనం నుంచి హుందాగా దిగాడు మంత్రి యోగీంద్ర. రక్షణగా పోలీసులు అతని చుట్టూ నిలబడ్డారు. స్వాగతం చెప్పేందుకు శంకరదాదా పరుగెత్తాడు.

నవ్వుతూ అక్కడి వున్న అందరికీ నమస్కారం చేస్తూ స్టేజీ వద్దకు కదిలాడు యోగీంద్ర.

మూడవ కారులోంచి దిగాడు ఆటో అశోక్ అతనికి రక్షణగా అటూ ఇటూ నిలబడ్డారు అతని మనుషులు. సామాన్యమైన ఎత్తులో నల్లగా వుంటాడు అతను. మరీ లావు మరీ సన్నము కాని శరీరం. పెద్దకళ్లు, కొద్దిగా లావైన ముక్కు, చూస్తూనే ఏదో చెప్పలేని మొరటుదనం కనిపిస్తుంది అతన్లో. తెల్లని లాల్చీ పైజామా వేసుకున్నాడు. దానితో అతని రంగు మరింత స్పష్టంగా తెలుస్తోంది.

అతన్ని ప్రత్యక్షంగా చూచినవాళ్ళు తక్కువే అయినా ఆటో అశోక్ అన్న పేరు వినని వాళ్ళు మాత్రం ఆ నగరంలోలేరు. ఏదో ఒక సందర్భంగా, ఏదో ఒకచోట తప్పకుండా అతని పేరు వినేవుంటారు.

అయితే నగరంలోని ప్రముఖులకు, అధికార, అనధికారులకు అందరికీ అతను బాగా తెలుసు. అతను ఏం చేస్తాడో, ఏం చెయ్యగలడో తెలుసు. కొందరికి అతనంటే భయం, కొందరికి అతనంటే ఇష్టం.

అశోక్ అంటే చాలామందికి తెలియకపోవచ్చుకాని, ఆటో అశోక్ అంటే మాత్రం అందరికీ తెలుసు. ఆటో అన్నది అతని ఇంటిపేరులా స్థిరపడిపోయింది.

పది సంవత్సరాల క్రితం ఒంటరిగా, పొట్ట చేతబట్టుకుని ఆ నగరం వచ్చాడు అశోక్. పదహారు సంవత్సరాలుంటాయి అప్పుడు అతనికి. కూలీగా జీవితం ప్రారంభించి సంవత్సరంలో ఆటో డ్రయివర్ అయ్యాడు. ఆ తరువాత అంచెలంచెలుగా ఎదిగాడు. ఎలా ఎదిగాడు అన్న విషయం చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

అశోక్‌కు ఎంత ఆస్తి వుందో అతనికే తెలీదు. అబిడ్స్ సెంటరులో అతనికి ఓ పెద్ద మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ వుంది. అతని నివాసమూ అక్కడే. నగరంలోని దాదాపు అయిదు వందల ఆటోలకు అతను అధిపతి. ప్రజలకు తెలిసిన అతని వ్యాపారాలు అవే. తెలియనివి, తెర వెనుక జరిగేవి చాలా వున్నాయి. కథలు కథలుగా చెప్పుకుంటారు వాటిని.

నగరంలోకి బ్రౌన్ షుగర్, ఎల్. ఎస్. డి. మొదలైన మాదక ద్రవ్యాలన్నీ దిగుమతి అయ్యేది అతని ద్వారానే. వ్యభిచారం దగ్గర నుంచి నగరంలో జరిగే ప్రతి నేరం వెనుక అతని హస్తం తప్పక వుంటుంది. పెద్ద పెద్ద రాజకీయ నాయకులతోను, అధికారులతోను అతనికి మంచి సంబంధాలు వున్నాయి. వాటివల్లే అతను కోటీశ్వరుడయ్యాడు.

ఒకసారి డబ్బు చేరటం ప్రారంభం అయితే సంఘంలో ఆ మనిషి విలువ అంతకంతకూ పెరిగిపోతుంది. అతను చేసే నేరాలు, పాపాలు అన్నీ ఆ డబ్బు కడిగేస్తుంది. అతన్ని సమీపించటానికే భయపడతారు ఎవరైనా. సాక్ష్యాల్ని, న్యాయాన్ని, ధర్మాన్ని అన్నీ కొనెయ్యగలదు డబ్బు.

ఆ స్థితికి చేరుకున్నాడు ఆటో అశోక్.

ఆ నగరంలో అతను ఏమైనా చేయగలడు. కాంట్రాక్టులు యిప్పించాలన్నా, కాంట్రాక్టుల తప్పించాలన్నా మంచినీళ్ళప్రాయం అతనికి.

వ్యాపారం మునుగులో నగరంలో నిరంకుశాధికారం చలాయిస్తున్న మాఫియా కింగ్ అశోక్.

సాదారంగా ఆవ్వానిస్తూ అశోక్‌ను ముందుకు తీసుకు వెళ్ళాడు శంకర్‌దాదా. అక్కడ వున్న అందరినీ ఓరకంట గమనిస్తూ కదిలాడు అశోక్. అతన్ని గుర్తు పట్టిన కొంతమంది జనం గుసగుసలాడుకోసాగారు

స్టేజీమీద నిలబడి ఉపన్యాసం ప్రారంభించబోతూ క్రిందవున్న కుర్చీలో కూర్చోబోతున్న అశోక్‌ను చూశాడు యోగీంద్ర. వెంటనే అతన్ని స్టేజిమీదకు రమ్మని అభ్యర్థించాడు. అశోక్ స్టేజ్ మీద లేకపోవటం తన గౌరవానికే భంగం అన్నట్లు మాట్లాడాడు. నవ్వుకుంటూ స్టేజీఎక్కి మంత్రి ప్రక్కన కూర్చున్నాడు అశోక్.

ఒక్క స్టేజీమీద ప్రభుత్వంలో భాగమైన ఓ మంత్రి, ఓ మాఫియా కింగ్ కూర్చోగలిగినంత స్వేచ్ఛ వున్న ప్రజాస్వామ్య దేశం మనది.

ఉపన్యాసం ప్రారంభించాడు యోగీంద్ర. ముందుగా అశోక్ గురించి మాట్లాడాడు. అతడు స్వయంకృషితో పైకి వచ్చిన యువకుడని అందరికీ ఆదర్శమని అన్నాడు. ఆ తరువాత తన ప్రభుత్వం చెయ్యదలచుకున్న పనులన్నీ వరుసగా వివరించటం ప్రారంభించాడు.

"అవన్నీ నిజంగా పూర్తి కావాలంటే జిల్లాకో గోల్డ్‌మైన్ వదాలి" అరిచారు జనంనుంచి ఎవరో. పెద్దగా నవ్వారు అంతా.

క్షణం ఆగి మళ్ళీ అందుకున్నాడు యోగీంద్ర.

"అవును ప్రతి జిల్లాకు ఓ గోల్డ్‌మైన్ వచ్చేలా మనం ప్రయత్నించాలి. బంగారం ధర తగ్గేలా చేయాలి" అంటూ ఓ అరగంటపాటు ఊదరగొట్టాడు.

ఈసారి కోమెంట్ చేయటానికి కూడ భయపడ్డారు జనం. కామెంట్‌చేస్తే దాన్ని పట్టుకుని మరో అరగంట ఉపన్యాసం పాడిగిస్తాడని ఊరకుండిపోయారు.

చివరగా ఆ శివాలయాన్ని గురించి రెండు మాటలు చెప్పి ఉపన్యాసం ముగించాడు యోగీంద్ర. ఆ ఆలయానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించి చెక్కును మంత్రికి అందించాడు అశోక్. అందరూ చప్పట్లు కొట్టారు ఆనందంతో. అతని దాన గుణాన్ని పొగిడారు.

చేపను పట్టటానికి ఎరను విసరాలన్న విషయం బాగా తెలిసినవాడు అశోక్. అతను లక్ష రూపాయల విరాళం ప్రకటించాడు. అంటే అక్కడి నుంచి పది లక్షల లాభం ఆశిస్తాడని అర్థం. పైకి కనిపించేవి తప్ప అంతర్గతంగా జరిగేవి జరుగబోయేవి తెలియవు జనానికి. తెలిసినవాళ్ళు పాలకులౌతారు. తెలియనివాళ్ళు ప్రజలుగానే మిగిలిపోతారు.

జనం వంక పరిశీలనగా చూస్తున్నాడు అశోక్. గంభీరంగా కూర్చున్నాడు యోగీంద్ర. శంకుస్థాపనకు మంచిముహూర్తం దాటిపోతోంది. ఎప్పుడు స్టేజీ దిగివస్తారో ఏమో అనుకుంటూ ఎదురు చూస్తున్నాడు పురోహితుడు.

"గిప్పుడు మనం గుడిగిట్ల మంచిగ గట్టాలి. గవడు దేవుడ్కి కానా ఖుష్ అయితది మనపరే షాద్‌చోతుంది పాపాలు జరంత తగ్గాయ్" అంటూ ఏరిలెరల్లో చెప్పుకుపోతున్నాడు శంకరదాదా.

అశోక్ చూపులు ఓ చోట ఆగిపోయాయి ఆ వనిని చూస్తూనే

అశోక్ తననే చూస్తున్నాడని గమనించి ఆ మనిషి జనం మధ్యనుంచి ముందుకు రాబోయాడు.

రావద్దని చేత్తోనే వారించాడు అశోక్. కారు దగ్గరికి వెళ్ళి నిలబడమని కళ్ళతో సైగ చేశాడు. అర్థం చేసుకున్న అతను అలాగే చేశాడు.

కామాక్షి దగ్గరనుంచి వచ్చిన మనిషి అతను.

మరో అరగంటకు శంకు స్థాపనా కార్యక్రమాలన్నీ పూర్తయ్యాయి. కారులోకి వచ్చి కూర్చున్నాడు అశోక్. వెంటనే కమాక్షి ఇంటి దగ్గర జరిగిన విషయం అంతా తెలిసిపోయింది అతనికి. ప్రక్కనవున్న రంగా వైపు, మస్తాన్‌వైపు చూశాడు అశోక్. ఏం చెయ్యాలో అర్థమైంది ఆ ఇద్దరికీ ఆ చూపులనుబట్టీ. కారు ముందుకు కదిలింది వేగంగా.

శంకుస్థాపనా కార్యక్రమం వైభవంగా జరిగిందన్న ఆనందంతో సమీపంలోని బారులోకి దారి తీశారు శంకర్‌ధాదా, అతని శిష్యులు.

* * *

"ఇ విష్‌యం గుడ్‌లక్ మిస్టర్ జయంత్" కరచాలనం చేస్తూ ప్రేమగా గంభీరంగా అన్నాడు పోలీసు కమీషనర్ చక్రపాణి.

"థాంక్యూ సర్. థాంక్యూ. ఐయామ్ ఎట్ యువర్ సర్వీస్ యండ్ కమాండ్ సర్" శాంత గంభీర స్వరంతో చెప్పాడు జయంత్.

"ఐనో, ఐనో" ఆప్యాయంగా జయంత్ భుజం తట్టి కదిలాడు చక్రపాణి.

నవ్వుతూ తన రివాల్వింగ్ చెయిర్‌లో కూర్చున్నాడు జయంత్. అది విశాలమైన ఎయిర్ కండిషన్డు గది. నేలంతా మెత్తని తివాచి పరచి వుంది. కమ్మటి సువాసన నిండి వుంది గదంతా.

నిశ్శబ్దం కూడా గంభీరంగా వుంది అక్కడ. గాలి కూడా అటెన్షన్‌లో నిలబడి వుంది.

ఆ రోజే నగర అసిస్టెంట్ పోలీసు కమీషనర్‌గా ఛార్జి తీసుకున్నాడు జయంత్. ముప్ఫయి ఏళ్ళలోపే వుంటుంది అతని వయస్సు. అంత చిన్న వయస్సులోనే అసిస్టెంట్ కమీషనర్ కావటమన్నది అసాధ్యమైన విషయం. కాని దాన్ని సాధించాడు జయంత్.

డైరెక్ట్‌గా ఐ.పి.ఎస్. సెలెక్ట్ అయిన వ్యక్తి జయంత్. దాదాపు ఆరడుగుల ఎత్తు, బలిష్టమైన శరీరం, గంభీరమైన విగ్రహం అతనిది. కొనదేలిన ముక్కు, నల్లని పెద్ద కళ్ళు, విశాలమైన ఫాలభాగం, ఎర్రని శరీర ఛాయ. మాడగానే ఎవరినైనా ఆకర్షిస్తాడు. అందగాడని అనుకుంటారు ఎవరైనా. ట్రైనింగ్ పీరియడ్‌లో అయితే అతన్ని స్నేహితులందరు ఆటపట్టించే వాళ్ళు. సినిమారంగంలోకి వెళితే ఖచ్చితంగా హీరోవి అయిపోతావు. లక్షలు సంపాదించవచ్చు అనే వాళ్ళు సిన్సియర్‌గా. ఆ విషయాలు ఏ మాత్రం పట్టించుకునే వాడు కాదు జయంత్. కేవలం నవ్వి ఊరుకునేవాడు.

కోరినంత కట్నంతో పిల్లనిస్తామంటూ ఎందరో ఎగబడ్డారు. కాని అంగీకరించలేదు జయంత్. ఇంకా అవివాహితుడిగానే వున్నాడు. అతనికంటూ ఎవ్వరూలేరు. ఒకవిధంగా ఏకాకి.

అతని సర్వీసు చాలా తక్కువ కాలమే అయినా అద్భుతమైన విజయాలను సాధించాడు జయంత్. నిర్భయంగా, నిజాయితీగా ముక్కుసూటిగా వెళ్లే వ్యక్తిగా పేరు వచ్చింది అతనికి డిపార్టుమెంటులో. తక్కువకాలంలోనే అంచెలంచెలుగా ఎదిగి ఆ స్థాయికి వచ్చాడు.

అతని పేరంటే నేరస్తులకు సింహస్వప్నం. క్రింది ఉద్యోగులంతా గడగడలాడిపోతారు అతన్నిచూస్తే. మామూలు సమయాల్లో ఎంతకలుపుగోలుగ వుంటాడో అవసరసమయాల్లో అంత కఠినంగా వుంటాడు. ఐరన్‌మ్యాన్ అని పిలుచుకుంటారు అతన్ని ముద్దుగా.

అతడు అసిస్టెంట్ కమీషనర్‌గా వస్తున్నాడని తెలియగానే అతని పరిధిలోని ఆఫీసర్లందరూ వణికిపోయారు. పరోక్షంగా వారందరికీ అతని గురించి తెలుసు.

కమీషనర్ చక్రపాణి దగ్గరే వుండి చార్జి యిచ్చారు జయంత్‌కు. అందర్నీ పరిచయం చేసి, అతని గదికి వచ్చి సీటు చూపించి వెళ్లాడు. నిజాయితీ వున్న అధికారిని చూస్తే గౌరవంతో పాటు భయం కూడ వుంటుంది మిగిలినవారికి.

కానిస్టేబులును పిలిచి టేబుల్‌మీద వున్న పూలమాలలన్నీ తీసెయ్యమని చెప్పాడు జయంత్. మెల్లగా తన పరిధిలోని రికార్డ్స్ అన్నీ పరిశీలించసాగాడు.

కాలం గడుస్తోంది. ఎయిర్ కండీషనర్ శబ్దం తప్ప మరేమీలేదు ఆ గదిలో.

"గుడ్‌మార్నింగ్ సర్" అతని ఏకాగ్రతను భంగపరుస్తూ వినిపించింది తియ్యని కంఠం.

తల ఎత్తాడు జయంత్. ఎదురుగా నిలబడి వుంది ఓ యువతి. ఆకుపచ్చని కంచి పట్టుచీరతో, అదేరంగు స్లీవ్‌లెస్‌బౌకెట్‌తో నిలబడి వుంది ఆమె. గాగుల్స్ చేతిలో పట్టుకుంది. పెదాలకు అంటీ అంటనట్లు లిప్‌స్టిక్ రాసుకుంది. గుండ్రని భుజాలు నున్నగా ఎర్రగా కనిపిస్తున్నాయి. చక్కని ముక్కు, నల్లని కళ్లు, తీర్చిదిద్దినట్లు మెడ, ఎత్తుగా ముందుకు పొంగుకొచ్చిన వక్ష సంపద, కొద్దిగా లావున్నా అందంగా కనిపిస్తున్న నడుము, చీర క్రిందికి కట్టడం వల్ల లోతుగా కనిపిస్తున్న నాభి, సెక్సీగావుంది ఆమె. ముప్ఫ అయిదేళ్ల వయసుంటుంది ఆమెకు. కాని అంతకన్నా తక్కువగా కనిపిస్తుంది.

చూపులతోనే ఆమె వయస్సును, స్వభావాన్ని అంచనా వేసుకున్నాడు జయంత్.

(ఇంకా వుంది)

రాజమండ్రి తాడితోట వద్ద 74 లక్షల వ్యయంతో నిర్మించే ఎల్టి9కల్ సబ్ స్టేషనుకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ డి.యల్. రవీంద్రరెడ్డి, పశుసంవర్ధక, మత్స్యశాఖా మంత్రి శ్రీ సంగీత వెంకటరెడ్డి, కడియం శాసనసభ్యులు శ్రీ జక్కంపూడి రామమోహనరావు యీ చిత్రంలో గలరు.

పూర్తిగా పనికల్పించాలి

గిద్దలూరు, మార్చి 4 (నవవార్త): గిద్దలూరు పట్టుపరిశ్రమ విభాగంలో ప్రభుత్వ ఆదేశాల ననుసరించి 1984లో పట్టుదారము తీయుటలో శిక్షణ పొంది, ప్రతి సంవత్సరం నాలుగు మాసాలు పాటు రోజువారి కూలిపైన పట్టుపరిశ్రమ దారము తీస్తూ ఎనిమిది మాసాలు ఖాళీగా ఉండవలసి వస్తుందని తమకు సంవత్సరం పూర్తి కాలం పనులు చూపించాలని శిక్షణ పొందిన పలువురు మహిళలు ఇటీవల గిద్దలూరు మండలం దిగువమెంట్ట సందర్శించిన జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు.

నివేశన స్థలాలు ఇవ్వండి

గిద్దలూరు మండలం దిగువమెట్ట గ్రామంలో గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదం బాధితులయిన 202 కుటుంబాలకు నివేశన పట్టాలు మంజూరు చేయించాలని గిద్దలూరు మండలాధ్యక్షులు శ్రీ దప్పిలి రంగస్వామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

దిగువమెట్ట అగ్నిబాధితుల నివేశన స్థలాల విషయం గురించి జిల్లా కలెక్టరు మార్కాపురం రెవిన్యూ డివిజనల్ అధికారిని వివరణ కోరగా, ప్రభుత్వ జంబరు భూమి 70 నివాస గృహాలకు సరిపడింది ఉన్నదని, మిగతా భూమి రైతాంగం నుండి కొనుగోలు చేసి ఇవ్వవలసి ఉన్నదని, అందుకు ప్రస్తుతం నిధుల కొరత ఉందని రానున్న ఏప్రిల్, మే మాసాలలో ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే భూమి కొనుగోలు చేసి పట్టాలు ఇవ్వగలమని వివరించారు.

నిధులు దుర్వినియోగం

రావర్ల సమిష్టి వ్యవసాయక్షేత్రంలో లక్షలరూపాయల ఖరీదు చేయు ట్రాక్టరు, సర్‌ఫేస్ మోటార్లు, విద్యుత్ మోటార్లు పాలకవర్గం గల్లంతు చేసిందని యీ వ్యవసాయ క్షేత్రంపై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని గిద్దలూరు శాసన సభ్యులు శ్రీయాళ్లూరి వెంకటరెడ్డి జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

ఇటీవల రావర్ల సమిష్టి వ్యవసాయ క్షేత్రం పాలకవర్గం ఎన్నికలు జరిగాయని వాటిలో అవకతవకలు జరిగి పాతవారే ఎన్నికైనట్లు ప్రకటించారని యీ విషయాలపై దర్యాప్తు చేసి అక్కడున్న సభ్యులకు న్యాయం చేకూర్చాలని కోరారు.

స్వయం ఉపాధికి కుట్టుమిషన్

ఏలూరు, మార్చి 4 : జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి గౌరవనీయులైన టి. వరలోలు సహకారంతో స్త్రీలకు స్వయం ఉపాధి పథకం ద్వారా కుట్టుమిషను ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం కార్యాలయానికి తమ స్వంత గృహంలో ఒక గది ఎంతో ఉదారంగా తోటి మహిళల పురోభివృద్ధిని కోరుతూ ఉచితంగా ఇచ్చిన శ్రీమతి కె. భవాని కుట్టు సెంటరుకి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా మహిళా సంఘ కార్యాలయంలో జరిగిన సభకు, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి టి. ప్రభావతి అధ్యక్షత వహించారు. సభలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి శ్రీమతి అల్లూరి మనోహినీ ప్రసంగించారు. (వి)

నిధులు దుర్వినియోగపరచవద్దు

నగరం, మార్చి 4 (నవవార్త) : గుంటూరు జిల్లా, నిజాంపట్నం మండల సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఈ సమావేశానికి మండలాధ్యక్షులు శ్రీ మోపిదేవి వెంకట రమణారావు అధ్యక్షత వహించారు. ప్రజ్ఞం, లొర్రావారి పాలెం, కొత్తపాలెం గ్రామ సర్పంచులు మినహా అంతా సమావేశంలో పాలుపంచుకున్నారు. నిజాంపట్నం పంచాయితీ

అభివృద్ధి కృషి చేసిన ప్రసాద్‌కు సత్కారం

అత్తిలి, మార్చి 4: (నవవార్త): రాజకీయాలకు అతీతంగా ఉంటూ పారాశాల అభివృద్ధికి 10 సంవత్సరాలు కృషి చేసిన శ్రీ పి.హెచ్.ఎన్.కె ప్రసాద్‌ను సత్కరించటం సముచితమని ప్రముఖ పారిశ్రామికవేత్త, విశాఖ డాక్ - లేబర్‌బోర్డు అధ్యక్షుడు శ్రీ కొప్పూరి గంగిరెడ్డి అన్నారు. అత్తిలి మండలం ఆరవల్లిలో గురువారం జరిగిన వెలుకార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం జరిగిన బహిరంగ సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఆరవల్లి ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా మార్చేందుకు కృషి చేయగలనని ఆయన హామీ ఇచ్చారు.

అత్తిలి శాసనసభ్యుడు శ్రీ దండు శివరామరాజు మాట్లాడుతూ పూర్వకాలంలో ఉపాధ్యాయులపట్ల గౌరవభావం అధికంగా ఉండేదిని, ప్రస్తుతం అది కొరవడిందని అన్నారు. ఆరవల్లి వచ్చే రోడ్డు దుస్థితిని తొలగించేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయగలమని ఆయన వాగ్దానం చేశారు

సభలో డాక్టర్ ఎం.వి. రామకృష్ణారెడ్డి, శ్రీ పోలిశెట్టి సూర్యచంద్రరావు, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పదవీవిరమణ చేసిన పారశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ శ్రీకృష్ణప్రసాద్‌ను శ్రీ గంగిరెడ్డి సన్మానించారు. అలాగే విద్యార్థులు, సిబ్బంది, ప్రజలు కూడా శ్రీ ప్రసాద్‌ను సత్కరించారు. పారశాల వేదికను శ్రీ గంగిరెడ్డి ప్రారంభించారు. ప్రముఖ డోలు వాయిద్య కళాకారుడు శ్రీలంక నకులుడును కూడా ఆయన సత్కరించారు. గాంధి, వెహ్రూ, కీ శే ఆర్తమూరి సుబ్బిరెడ్డి, కీ శే మాగంటి సీతారామదాసు శిలావిగ్రహాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆరవల్లి సర్పంచ్ శ్రీ వెలగల సోమిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శ్రీ జొన్నల నర్సింహారావు, శ్రీ కందుల శ్రీరామమూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత శ్రీ శ్రీకృష్ణప్రసాద్‌ను మేళతాళాలతో గ్రామం అంతా ఊరేగించారు.

తనిఖీకి వచ్చిన జిల్లా పంచాయితీ అధికారి శ్రీ సి వెంకటేశ్వరరావు, ఇ.ఇ.డి. ఎల్.పి.ఓ. శ్రీ వెంకటేశ్వర్లు విచ్చేశారు.

శ్రీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోజ్‌గార్ నిధులు రాకపూర్వం మితమైన నిధులతో పంచాయితీలు పలు ఇబ్బందులు పడేవని, ఆ ఇబ్బందులు రోజ్‌గార్ నిధులు రాకతో తొలగిపోయాయని అన్నారు. అంచనాలకు అదనపు వ్యయం అయ్యేషక్షంలో దానికితోడు 10 శాతం అదనంగా నిధులు మంజూరు కాగలవని తెలుపుతూ, నిధులను దుర్వినియోగపరచవద్దని కోరారు.

మండలాధ్యక్షులు శ్రీ రమణారావు సమావేశాలకు విద్యుత్, ఇరిగేషన్ అధికారులు రాకపోవడంపట్ల తీవ్ర నిరసన వ్యక్తపరిచారు.

మండల నిదుల మండి ఆముదాల పల్లి మండల ప్రజాపరిషత్ పాఠశాల భవనానికి 2 లక్షలు, అగ్నికుల క్షత్రియులపేటకు 80 వేలు, సింకపాలెం పాఠశాలకు 85 వేలు మంజూరుచేసినట్లు ఎం.డి.ఓ. తెలిపారు. ఈ సీజనులో పంటలకు వాడే పురుగు మందులు పంటల కాలం పూర్తయ్యాక వచ్చాయని వీటివల్ల లాభం యేమిటని గరువుపాలెం, కల్లిపాలం గ్రామ సర్పంచ్‌లు వ్యవసాయ శాఖాధికారులను నిలదీశారు ఉప్పునీటి ముంపుకు గురైన భూములకు ప్రభుత్వం విడుదల చేసిన డబ్బును రైతాంగానికి ఇవ్వడానికి అడవులదీవి చైతన్య బ్యాంకువారు పెక్కు ఇబ్బందులు పెడుతున్నారని అడవులదీవి, గురునాథనగర్, పోలీస్ పేట సర్పంచ్‌లు విమర్శించారు.

అరుంధతి నగర్‌కు తీర్చి దిద్దుతా: గోపయ్య

గుంటూరు, మార్చి 4 (నవవార్త) : ఇంతకాలం సమస్యల సుడిగుండంలో చిక్కుకొని శల్యమైన అరుంధతి నగర్‌ను తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్మన్ శ్రీ వనుపులేటి గోపయ్య హామీ ఇచ్చారు

స్థానిక లారీటుపాడులోని అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన సన్మానసభకు కౌన్సిలర్ శ్రీ కొరసాని ముత్యాలరెడ్డి అధ్యక్షత వహించారు

శ్రీ గోపయ్య ప్రసంగిస్తూ, తాను బిల్డింగ్స్ సమీపానగల పంతెనను పునర్నిర్మించగలనని, అరుంధతినగర్‌లోని మొత్తం బోరింగులకు మరమ్మత్తులు చేయించగలనని, అదనంగా మున్సిపాల్టీ ద్వారా రెండు మంచినీటి కుళాయిలు వేయించగలనని అన్నారు మహిళల వర్గానికి తగిన ఆర్థిక సహాయం అందించగల మన్నారు

ఈ సందర్భంగా విద్యావేత్తలు సంఘ అధ్యక్షులు శ్రీ బుచ్చిబాబు శ్రీయుతులు యశోద కుమార్, చంద్రబాబు, సంజీవి, ప్రసాద్, బాబురావు, వీరయ్య, బసవయ్య శ్రీ గోపయ్యను ఘనంగా సత్కరించారు

సభలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ అతుకూరి లంజనేయులు, మున్సిపల్ ఇంజినీర్ శ్రీ రామారావు, తాపీ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి, నాయుడు హైస్కూలు హైడ్మాస్టర్ శ్రీ ఎన్ ఇక్ష్వాకురావు, శ్రీ శివారెడ్డి ప్రసంగించారు

కూర్మి నాయకులుకి వీడ్కోలు

మునగపాక, మార్చి 4 [నవవార్త] : మునగపాక మండలాభివృద్ధి అధికారిగా పని చేసిన శ్రీ ఎమ్. కూర్మి నాయకులు పదవి విరమణ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సన్మాననభకు మండలాధ్యక్షులు శ్రీ పి.వి. రమణ అధ్యక్షత వహించగా, స్థానిక స్టేట్‌బ్యాంక్ బ్రాంచి మేనేజర్ శ్రీ పి. ఉమావెంకటేశ్వరరావు, వైద్యాధికారి శ్రీ జి. శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండలంలో గల 28 గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

తొలుత శ్రీ పి.వి. రమణ పదవి విరమణ చేసిన శ్రీ కూర్మినాయకులను దుశ్శాలువతో సన్మానించారు. గ్రామసర్పంచ్‌లు అరటులం బంగారు ఉంగరాన్ని అందచేసి వారి అభిమానాన్ని, గౌరవాన్ని తెలియబరచుకొన్నారు. శ్రీ కూర్మినాయకులు తనకు జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

మునగపాక ఇన్‌ఛార్జి ఎమ్.డి.ఓ గా కశింకోట ఎమ్.డి.ఓ. శ్రీ బి. కాంతరాజ్ పదవి బాధ్యతలు స్వీకరించారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

పాడేరు, మార్చి 4 (నవవార్త) : శ్రీ బి ఆర్ అంబేద్కర్ ఉత్సవాలు రేపటి నుంచి వారంలో అనగా 24వ తేదీ, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల షెడ్యూల్ తెగల ప్రెసిడెంట్ శ్రీ పాంటిగురునాథరావు తెలిపారు ఈ సందర్భంగా చిట్టివలసలో అంబేద్కార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు

ఈ సందర్భంగా క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈనెల 14-24 మధ్య ఆటలపోటీలను జిల్లాల నుండి వచ్చే క్రికెట్ క్రీడాకారులకు హోలిక సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ గురునాథరావు తెలిపారు

ఈ కార్యక్రమానికి ముఖ్య కార్యదర్శులుగా శ్రీ కె ఎన్ ఆర్ మూర్తి, శ్రీ సి అప్పునరావు, శ్రీ మాధవరావు లు వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. జూన్ 1న పెద్ద ఎత్తున ఊరేగింపులు, బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రామచంద్రాపురం అర్బన్ బ్యాంకు నూతన భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డా. డి.ఎల్. రవీంద్రరెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ సంగీతం వెంకటరెడ్డి, శ్రీ సుభాష్‌చంద్రబోస్‌ను కూడా చూడవచ్చు.

రాజాంలో బస్టాండు నిర్మించాలి

రేగిడి, మార్చి 4 [నవవార్త] : రేగిడి, వంగర, సంతకవిటి, జి.సిగడాం, రాజాం గ్రామాలకు ముఖ్యపట్టణంగా నిలయమై, రెండు జిల్లాలకూ మూలకేంద్రంగా, ముఖ్యరహదారి అయిన రాజాంలో ఇప్పటికీ బస్టాండు లేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. సుమారు రెండువందల బస్సు సర్వీసులు నడుస్తూ, సాలూరు, పార్వతీపురం, విశాఖపట్నం, కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం, పాలకొండ డిపోలకు చెందిన బస్సులు రాజాం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్తున్నా, రోజూ బస్సుల కోసం వసివాడ్లతో, రోడ్డు ప్రక్కన ఎండలో సామానులు పట్టుకుని ప్రయాణీకులు 'పడిగాపులు' పడవలసి వస్తున్నది.

ఇదిలా ఉండగా, బస్టాండు లేని కారణంగా నాలుగు రోడ్ల జంక్షన్‌లో ఏ 'రూటు' వెళ్లవలసిన బస్సులను ఆ రూటులోనే ఆపుతూంటారు. దీంతో ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ జంక్షన్‌లో ప్రయాణీకుల పాట్లు చెప్పనవి కాకుండున్నది. దీనికి తోడు ఉన్న 'కాస్త' స్థలంలో మంచి టీ సెంటర్లు మొగ్గలైంది

జంక్షను ప్రయాణీకుల రద్దీకి తోడుగా రోడ్డు ప్రక్కనున్న ఆర్. అండ్ బి. స్థలం అక్రమాలకు గురై పెద్ద మరీ ఇరుకుగా తయారై ప్రమాదాలకు నిలయాలయ్యాయి మేము కూడా తీసిపోం! అన్న రీతిలో బండ్లపై వివిధ రకాలైన 'పండ్లు' వేసి, ప్రయాణీకులు నడవడానికి కూడా ఆటంకంను కొంతమంది కల్గిస్తున్నారు

అర్టీసి బస్టాండు కోసం స్థలాన్ని సారది, రాజాం పంచాయితీల పరిధిలో గల 'గాంధీ పార్కు'ను అటూ పంచాయితీలు ఉచితంగా యివ్వడానికి తీర్మానాల ద్వారా అర్టీసికు తెల్పింది. తెల్పి, అరు నెలలు దాటినా, ఏ అధికారి కూడా ఇంతవరకూ వచ్చి స్థలాన్ని పరిశీలించడంగాని, దానిపై చర్యలు చేపట్టడంగాని ఎక్కడా దాఖలాలు లేవు ఆ స్థలం నిర్మాణం ఎప్పుడు జరుగుతుందో ఎవ్వరికీ అంతుచిక్కడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పి సాంబశివరాజు శ్రీకాకుళం జిల్లాలో వివిధ చోట్ల బస్టాండు ఏర్పాటుకు శంకుస్థాపనలు చేశారు కాని, ముఖ్యపట్టణమైన రాజాంలో సన్మాహాలు జరగక పోవడం ఆశ్చర్యం కల్గిస్తున్నదనే ఒక విమర్శ బయల్దేరింది. మంత్రివర్యులు రాజాం మీదుగా వివిధ చోట్లకు బస్ట

ఒరులేయని యొనరించిన నరవర యుద్రియము తన మనంబున కను దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మవిధములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు 1938-1972

క్షుద్రతా సమితి!

వైట్ హౌస్ ముఖద్వారం వద్ద కావలి కుక్క పాత్రను భద్రతామండలి బహాలెస్సగా పోషిస్తున్నది. జార్జి బుష్‌గారి విశ్వాసనీయ జాగిలంగా అది తన సామర్థ్యాన్ని చక్కగా నిరూపించుకుంటున్నది. గల్ఫ్ యుద్ధ నివారణలో, శాంతి పునరుద్ధరణలో దాని నిరర్థక నిర్వాకాన్ని ప్రపంచం ఎలుగెత్తి ఖండించినా దానికి సిగ్గు ఎగ్గు కలగలేదు. మనత వహించిన సోవియట్ రష్యా పౌరోహిత్యంలో ఐక్యరాజ్యసమితి అమెరికా జీవిత భాగస్వామి అయిపోయింది. గల్ఫ్‌లో యుద్ధానంతర శాంతి సూత్రాలను ప్రతిపాదిస్తూ భద్రతా సమితి ఆదివారంనాడు ఆమోదించిన అమోఘమైన తీర్మానం ఈ సంగతినే రుజువు చేస్తున్నది.

కువైట్ నుంచి ఇరాక్‌ను వైదొలగించడమనేది అమెరికా లక్ష్యం కానేకాదని, ఇరాక్ జుట్టు చేజిక్కించుకోవడమే దాని పరమార్థమని ఈ వరకే రుజువై పోయింది. మొన్న "ముగిసిన" యుద్ధం వల్ల ఈ లక్ష్యం పరిపూర్ణంగా నెరవేరలేదు. సద్దాం హుస్సేన్ ఇంకా చావలేదు. కనీసం పలాయనమైనా చిత్తగించలేదు. ఇరాక్‌లో అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వం ఏర్పడలేదు. సమితి తీర్మాన పరిధులను దాటి ఇరాక్‌ను ఏకపక్షంగా చావబాది వదిలిన సంకీర్ణ సేనలు ఇరాక్‌పై అప్రతిహత యుద్ధ దీభత్సాన్ని మరి కొద్ది రోజులు కొనసాగించి ఉంటే అమెరికా దురితలక్ష్యం నెరవేరి ఉండేది. కాని కువైట్ నుంచి వైదొలగిన తర్వాత కూడా ఇరాక్‌ను చీల్చి చెండాడటం పట్ల ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో, అమెరికా, దాని అంతేవాసులు అయిష్టంగానే కాల్పులు విరమించారు. శేషకార్యాన్ని తిరిగి ఐక్యరాజ్యసమితి ద్వారా జరిపించుకొనే పన్నాగం పన్నారు. అది భద్రతా సమితి తాజా తీర్మానంలో ప్రస్ఫుటంగా వెల్లడి అయింది.

ఈ తీర్మానాంశాలలో ఏ ఒక్కటీ ఇరాక్ ప్రజలకు సుఖశాంతులను కలిగించేదిగా లేదు. ఇరాక్‌లో తిష్ఠ వేసుకున్న సంకీర్ణ సేనల ఉపసంహరణ ప్రసక్తి తీర్మానంలో లేదు. ఇరాక్‌పై ఏడు మాసాలుగా అమలులో ఉన్న కఠోరమైన ఆర్థిక ఆంక్షలను ఎత్తి వేసే ప్రసక్తే కూడా ఈ తీర్మానంలో లేదు. కనీసం ఇరాక్‌కు ఆహార సరఫరాలపై ఆంక్షలను సడలించాలనే మానవతా దృష్టిని కూడా ప్రదర్శించకపోవడం హేయాతి హేయం. యెమెన్ వ్యాఖ్యానించినట్లు ఇది కొన్ని దేశాల స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చే తీర్మానమే. "అతిక్రూర" అత్యాచారమే.

గల్ఫ్ సంక్షోభంపై ఐక్యరాజ్యసమితి ఆమోదించిన 12 తీర్మానాలకూ కట్టుబడి ఉంటానని ఇరాక్ ప్రకటించింది. ఆ ప్రకారమే అమెరికన్ సైన్యాధిపతులు పెట్టిన షరతులన్నిటికీ ఒప్పుకున్నది. అయినా ఇరాక్‌పై యుద్ధానికి అవకాశమిచ్చిన తీర్మానాన్ని ప్రయోజనరహితం చేయకపోవడం, గల్ఫ్‌లో యుద్ధం ముగిసిందని, కాల్పుల విరమణ జరిగిందని సమితి సాధికారికంగా ప్రకటించకపోవడం అమెరికా క్షుద్రప్రయోజనాల పరిరక్షణలో అది వహిస్తున్న నిస్సిగ్గు పాత్రను మాత్రమే నిరూపిస్తున్నది.

సమితి తీర్మానాల ప్రకారం, యుద్ధం వల్ల ఎదురైన వక్షానికి కలిగిన సకల నష్టాలకు పరిహారం చెల్లించడానికి ఇరాక్ అంగీకరించింది. అదే సమయంలో సంకీర్ణ సేనల అధర్మ యుద్ధం వల్ల, అమానుష విమానదాడుల వల్ల ఇరాక్ ప్రజలకు కలిగిన నష్టాల సంగతి ఎవరూ పట్టించుకోలేదు. పోనివ్వండి. ఇరాక్‌పై విధించిన కఠోరమైన ఆర్థిక ఆంక్షలను కూడా కొనసాగిస్తే అది కాలూ, చెయ్యి కూడదీసుకొని దైనందిన మనుగడకు ఉపక్రమించడం ఎలా మరి! యథాపూర్వంగా ఆయిల్ ఉత్పాదన మొదలు పెట్టి అన్యదేశాలకు అమ్ముకుంటేనే కదా తిరిగి దాని ఖజానా నిండేది. అప్పుడే కదా యుద్ధ నష్ట పరిహారాలను అది చెల్లించగలిగేది!

ఇరాక్ ప్రజల చేత సద్దాంపై తిరుగుబాటు చేయించి ఆతడి శవాన్ని కళ్ళ జూసే వరకు అమెరికా నిద్రపోదని, ఐక్యరాజ్యసమితికి అప్పుడు గాని ప్రశాంతత చిక్కబోదని ఈ తీర్మానం రుజువు చేస్తున్నది. ఇంతటి దుర్మార్గమైన తీర్మానంచేసిన భద్రతా మండలిని క్షుద్రతా మండలి అనడమే సబబుకాదా! ఇరాక్ ప్రజలను మరిన్ని ఇడుములపాలు చేయడం ద్వారా సద్దామ్‌పై ఎదురు తిరిగేలా బ్లాక్ మెయిల్ చేస్తున్న ఈ తీర్మానానికి అనుకూలంగా రష్యా నిస్సిగ్గుగా వోటువేసినా, వోటింగులో పాల్గొనకుండా ముఖం చాటుచేసుకున్నందుకు ఇండియా, చైనా యెమెన్‌లను అభినందించవలసిందే. అలాగే గల్ఫ్‌లో యుద్ధ విరమణను సాధికారికంగా ప్రకటించకుండా అక్కడ అమెరికా సైనిక ఆగడానికి ఇంకా అవకాశం మిగిల్చినందుకు సమితిని దుయ్యబట్టిన ఇండియాపాత్ర శ్లాఘనీయమే.

తీర్మానాన్ని ఏకాకికా ఎదిరించినందుకు క్యూబాకు జేజేలు పలకడం మానవతావిధి. గల్ఫ్ యుద్ధ విజయంతో విర్రవీగుతున్న అమెరికా దృష్టి ముందు ముందు క్యూబామీదకు మళ్లితే ఆశ్చర్యపోనక్కరలేదు. అయితే నిన్న మొన్నటి వరకు సోవియట్ యూనియన్ వహించిన సమతూకపాత్ర వహించగల సత్తా క్యూబాకు లేదు.

ఇళ్లనిర్మాణంపై దృష్టి సారించాలి!

2000 సంవత్సరం నాటికి దేశంలో "అన్ని కుటుంబాలకు ఇళ్ళు" సమకూరుస్తామని, 1987 లో అన్ని రాష్ట్రాల గృహనిర్మాణశాఖామాత్యులూ శ్రీనగర్‌లో చేసిన శపథం-శవథంగానే మిగిలిపోయింది. బొంబాయి మహానగరం జనాభా ప్రస్తుతం 120 లక్షలు కాగా అందులో సగం మంది అంటే 60 లక్షల మంది మురికివాడల్లో నివసిస్తున్నట్లు అంచనా. మన భాగ్యనగరం పరిస్థితి కూడా అతి దారుణంగా తయారయ్యింది. జనాభా 36 లక్షలు అనుకుంటే అందులో 9 లక్షల మంది 7 వందల మురికి వాడల్లో నివసిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో చదరపుకిలోమీటరుకు 16600 మంది కిక్కిరిసి జీవిస్తున్నారు. అంటే చదరపు మీటరు స్థలంలో 17 మంది ఉంటున్నారు

ఢిల్లీలో 'ప్రపంచ ఆరోగ్యసంస్థ' హెడ్ క్వార్టర్స్ వెనుకవైపున వున్న ఒక కాలనీ

జనాభాలెక్కలు తీసే సమయంలో ఫిబ్రవరి 28వ తేదీ అర్ధరాత్రి దాటగానే ఎన్యూమరేటర్లు బయలుదేరి రోడ్డుప్రక్కలు, పేవ్‌మెంట్లు, హ్యామ్‌సైపులు, వీధిఅరుగులు, గుడులు, మండపాలు, ప్లాట్‌ఫారాలు మొదలైనచోట్లన్నీ సర్వేచేసి మార్చి 1 ఉదయానికి ముందే "ఇల్లులేని ప్రజల" లెక్కలు సిద్ధంచేస్తారు. ఈ లెక్కల్లోకి అద్దెఇళ్లలో అవస్థలుపడేవారు ఎక్కువ. కేవలం భిక్షగాళ్లు, దిక్కులేని దీనులు మాత్రమే లెక్కించబడతారు. జనాభాలెక్కల షెడ్యూళ్లలో వీరికి '0' గుర్తు వేస్తారు. 1981 లెక్కల్లో వీరి సంఖ్య 14 కోట్లు. వీళ్లకు ఆశ్రయం కల్పించాలంటే 285 లక్షల ఇళ్లు నిర్మించవలసిఉందని జాతీయగృహనిర్మాణ సమితి అంచనా వేసింది. 1991 నాటికి 638 లక్షల ఇళ్లు, 2000 సంవత్సరం నాటికి 871 లక్షల ఇళ్లు కొరతగా ఉంటాయని మన ప్రభుత్వం అంచనా వేసింది.

ఇక మన రాష్ట్రం విషయానికొస్తే, గృహనిర్మాణరంగం ప్రాముఖ్యతను కోల్పోయి నత్తనడక నడుస్తోంది. "నిమిషానికో ఇల్లు" అనే నినాదాన్ని నిజంచేసి గత ప్రభుత్వం కేంద్రంచేత కీర్తించబడింది. ఎక్కా ఇళ్లనిర్మాణం ఇప్పుడు ఎక్కడోగాని జరగటంలేదు.

1989 తరువాత ఇళ్ల నిర్మాణం ఒక్కసారిగా తగ్గిపోవటం స్పష్టంగా కనిపిస్తోంది. 1981 నాటికే మన రాష్ట్రంలో 25 లక్షల ఇళ్ల కొరత ఉంది. ప్రస్తుతం అది 33 లక్షలను చేరింది. ప్రతివిటా రాష్ట్రంలో 75 వేల ఇళ్లకొరత పెచ్చుతోంది. 2000 సంవత్సరం నాటికి రాష్ట్రంలో ఇళ్లకొరత 40 లక్షలకు చేరవచ్చు, అందువలన ఇళ్ల కొరతను పూర్తిగా నివారించాలంటే ఏడాదికి నాలుగున్నర లక్షల ఇళ్లు ఖర్చించవలసివుంది. ఇంటికి రు.12 వేలు వ్యయం అవుతుందనుకున్నా సంవత్సరానికి అచ్చి తంగా రు.540 కోట్లు చేటాయించవలసి వస్తుంది. ఇందులో హడ్కో, ఎల్.ఐ.సి, జి.ఐ.సి, వాణిజ్యబ్యాంకులు పాలుపంచుకునేలా చెయ్యాలి. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని రద్దుచేసి, దాని కిస్తున్న సబ్సిడీ డబ్బును ఇళ్లనిర్మాణానికి సబ్సిడీగా ఇవ్వవచ్చు. గృహనిర్మాణంపై పెట్టబడిని ఉత్పాదక వ్యయంగా భావించాలి. ప్రజలకు స్వంత ఇల్లు సమకూరి అద్దెవ్యయం తగ్గుతుంది.

సంవత్సరం	తలపెట్టిన ఇళ్ళసంఖ్య	పూర్తిచేసిన ఇళ్ళసంఖ్య
1983-84	155256	153,962
84-85	1,36,979	136,198
85-86	1,44,762	143,557
86-87	2,05,307	202,650
87-88	1,52,938	147241
88-89	1,15,265	81362
89-90	97405	46096
90-91	1,67,622	2851

రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణంకోసం వివిధ సంస్థలిచ్చిన అప్పులు

సంవత్సరం	హడ్కో	ఎల్.ఐ.సి	జిఐసి	బ్యాంకులు	మొత్తం
	(కోట్ల రూపాయలు)				
83-85	31	12	8	1	52
85-87	46	11	5	57	119
87-89	40	13	7	48	108
89-91	21	5	5	22	53
	138	41	25	128	332

గృహనిర్మాణంపై పెట్టే ఈ పెట్టుబడి వల్ల ఒక లక్ష మంది కార్మికులకు ఉపాధి లభిస్తుంది. నిర్మాణ సామాగ్రి తయారీ కేంద్రాలు విస్తృతంగా నెలకొంటాయి. కొన్నివేల మందికి రాష్ట్రవ్యాప్తంగా పనిదొరుకుతుంది. ఒకప్రక్క ఉపాధి మరో వైపు నిర్మాణం కొనసాగుతాయి. ప్రభుత్వం డబ్బు ఒక్క పైసాకూడా దుర్వ్యయంకాదు. ఎస్టీవో రిటైర్ అయ్యే నాటికే స్వంత ఇల్లు సమకూరుస్తానని తెలుగుదేశం మేనిఫెస్టోలో ప్రకటించింది. అదే వాగ్దానం ఈనాడు ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డిగారు చేస్తున్నారు. ప్రజలందరికీ మేలుకలిగించే ఈ "ఇళ్లనిర్మాణం"పై దృష్టి సారించటం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

-నూర్ బాషారహంతులా

'వ్యక్తిగత నిరాడంబరత' జీవిత సూత్రంగా మలుచుకున్న

మధునాపంతుల

గొప్ప రచయిత ఎప్పుడూ రచన చేసేటప్పుడు భవిష్యత్తును కూడా దృష్టిలో ఉంచుకుంటాడు. వర్తమానం యొక్క బరువు, బాధ్యతల కంటే భవిష్యత్తుకు సంబంధించిన భారం కొంతమేర తేలికగా వుంటుంది. ఉజ్జ్వల భవిష్యత్తును గురించి వ్యక్తి ఎంత గొప్పగా ఊహిస్తాడో, అతనికి వర్తమానంలో అంత శ్రమ ఎదురవుతుంది. మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి ఈ శ్రమను ఎంతో విస్మృపూర్వకంగా నిర్వర్తించారు. ఆంధ్ర వాఙ్మయమునకుతెలుగు రచయితల జీవిత చిత్రణలను అందించడమే కాకుండా, ఆయన తాను తలకెత్తుకున్న కార్యాన్ని భవిష్యత్తులో కూడా ముందుకు తీసుకెళ్ళగలిగిన రచయితలకు పరోక్షగురువై మరీ ఆదర్శప్రాయులయ్యారు.

ఆంధ్ర వాఙ్మయమున కందుకూరి వీరేశలింగం పంతులుగారి కవుల చరిత్రలో సరితూగగల 'ఆంధ్ర రచయితల' గ్రంథాన్ని తెలుగు ప్రజలకు అందించిన మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ తాలూకా పల్లిపాలెంలో 1920,మార్చి 5వ తేదిన జన్మించారు. విద్వాన్ పట్టాను పొంది తెలుగు పండితులుగా పేరుప్రఖ్యాతులను ఆర్జించారు. 'ఆంధ్రరచయితలు' గ్రంథాలతోబాటు ఆంధ్రపురాణము, రత్నావళి, చైత్రరథం, కళ్యాణతార మొదలైన కవితాకృతులు వెలువరించారు.

ఓఱుమన రాజమహేంద్రవరంలో నివసించినప్పుడే 'ఆంధ్రరచయితలు' జీవిత చిత్రణల గ్రంథాలను రచయించారు ఈ గ్రంథాలను చదువుతుంటే దిగ్గజములవంటి అనేక మంది జీవద్రచయితల గోష్ఠిలో పాల్గొంటున్న విలక్షణానుభూతి కలుగుతుంది 'ఆంధ్రి' పత్రికను చాలాకాలంనడిపి 'చేతులు కాల్చుకున్నారు.' ఆ నాటి సాహిత్యలోకంలో సాహితీ హృదయ స్పందనలు అనేకం 'ఆంధ్రి' పత్రిక ద్వారా వెలువడినాయి. కవుల చరిత్రలో వీరేశలింగంపంతులుగారు కవుల బాహ్యరూపాలను చిత్రించితే మధునాపంతుల వారు తమ 'ఆంధ్రరచయితల'లో రచయితల ఆంతర రూపం చిత్రించి పాఠకులకు మరింత సాన్నిహిత్యం ఏర్పరిచారు. పరవస్తు చిన్నయసూరి జీవిత చిత్రణతో ప్రారంభించి 20 శతాబ్ది రచయితల వరకు జీవిత చిత్రణలను వ్రాసారు.

'ఆంధ్రి'పత్రికను ఆపివేసిన తర్వాత మధునాపంతుల వారు చాలా ఖేదపడ్డారు.

" అది మూడేడుల ముచ్చటై నడచిపోయె-నల్లజ్జనన్ సాహితీ
హృదయస్పందము గుర్తులందుకొని 'ఆంధ్రి' పత్రికా రత్నము
హృదయ చ్ఛాయల తెక్కుకాలమున నయ్యో! పాపినై యాపికొ
న్న దరిద్రుండను; నిద్రలో గలవరింతల్ నేటి నా యూహముల్"

దేశభక్తి ప్రపూరితములైన అనేక కవితారచనలు చేసిన మధునాపంతుల వారు తమ 'భువనవిజయము' కవితలో 'ఆంధ్ర ప్రశస్తి'ని ఇలా చేసారు.

"నారు రాయల చరిపాలనమ్ము నాడు
'భువన విజయ' మహో సభా భవన మలరె
బరికృత నిబంధ రచనా నాన బంధు రాంధ్ర
సుకవితేదు ముఖి పాణి ముకుర మనగ."

మధునాపంతుల వారికంఠం లో మహాద్భుతమైన ఓజస్సు వుంది. ఆయన ధారాప్రవాహంగా ప్రసంగించేటప్పుడు శ్రోతలు మంత్రముగ్ధులై వింటూ వుండేవారు. ఆయన సంకల్పంలో కూడుకున్న మాటలు మృత్యువుని సైతం జయించే చేతలతో వెలుగును వెదజల్లుతూ వుండేవి. ఇతరులకు చెప్పే చేయించాలనుకునే కార్యాన్ని ఆయనే స్వయంగా చేసారు. అటువంటి కర్తవ్య నిష్ఠాపరుడైన తపస్శాలి మధునాపంతుల వారి జన్మదినం నేడు!

ఈ శతాబ్దిలో ఆంధ్ర వాఙ్మయమునకు పట్టం కట్టిన సాహిత్య గ్రంథాలలో మధునాపంతుల వారు వ్రాసిన 'ఆంధ్ర పురాణం' ఒకటి. ప్రౌఢ కావ్యాలలో ఇది ప్రథమశ్రేణిని ఆక్రమించింది. 70 ఏళ్లు దాటినప్పటికీ ఈ రోజున కూడా రచనావ్యాసాంగాన్ని విడువలేదు, తెలుగు పాఠకులను మరవలేదు. నన్నయ్యభట్టు నుండి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారి వరకు సన్మానించుకున్న రాజమహేంద్రవరం గత ఏడాది శ్రీ మధునాపంతుల వారి సప్తతి మహోత్సవం ఘనంగా జరిపింది. రాశిలో తక్కువైనా వాసిగల గ్రంథాలను తెలుగు పాఠకలోకానికి అందించిన మధునాపంతుల వారికి జన్మదిన శుభాభివందనలు.

-శ్రీ వాసవ్య

భాగవత ప్రవచనాలు: 59

'అదేఅతడివైష్ణవమాయ'

తన హృదయానికి దగ్గరయిన వాడూ, తన హృదయమే తానై వలికినవాడు అయిన ధర్మజుణ్ణి, తనకు దగ్గరగా కూర్చుండపెట్టుకొని అతనిలోనికి మరల మరల చూస్తున్నాడు భీష్ముడు. వయువుకు చూసే వాళ్లు చాలా మంది ఉంటారు. లోనికి చూసే వాళ్లే కావాలి. అప్పుడు ఆ లోన ఉన్న వెలుగు మరింత ప్రజ్వరిల్లుతుంది. వెలుగులు విరజిమ్ముతుంది. ఇప్పుడు ధర్మజుడు అలా వెలుగులు విరజిమ్ముతున్నాడు.

భీష్మునికి ముచ్చట కలిగింది. ముక్తి మార్గాన్ని ఎంత ముచ్చటగా చెప్తాడు నామనుమడు, అనిపించింది. ఆ ముచ్చటలోనుండే ఇలా అన్నాడతడు: ధర్మజా! ఈ విశ్వం విష్ణు స్వరూపం. ఆ విష్ణుదేవుడు ఈ విశ్వంలో ఎక్కడ ఎప్పుడు ఏమి చేస్తాడు అన్నది ఆయనకు మాత్రమే తెలిసే అంశం. ఎవరి జీవితాల్లో ఎలాంటి సన్నివేశాలు వస్తాయి అన్నది కూడా అంతే, అలాంటప్పుడు వీవన్నట్లుగా మానవుడు దీక్షాబద్ధుడై నడచివస్తున్న సన్నివేశాలను సాధనలోని అంశాలుగా స్వీకరించి దేవదేవుని వెలుగులో తన పాత్ర పోషణను తృప్తిగా నిర్వహించడమే జరుగవలసిన పని. ఇదీ కర్తవ్యమని మనకు తెలిసి వస్తున్నంత వరకు మన మెప్పుడయితే శ్రద్ధగా దాని నాచరిస్తామో, మిగిలిన కర్తవ్యం దైవానుగ్రహ విశేషాన దానికదిగానే భాసిస్తూ ఉంటుంది.

ఎప్పటికప్పుడు భాసిస్తూ ఉంటుంది. కనుక బుద్ధిమంతుడు భవిష్యత్తును గూర్చి అంతగా ఆలోచించడు. అదే పనిగా ఊహించడు. ఇలా జరిగితే బాగుండును అని ఆశ పడడు. కర్తవ్యమిది అని తెలిసి వస్తున్నంత వరకు లోకహితానికి అనుగుణంగా, దైవానికి సమర్పణగా ఆ కర్తవ్యాన్ని నిర్వహిస్తుంటాడు. ఎప్పటికప్పుడు అంతర్యామి చేసేటటువంటి అదేశాలకై ఏ మాత్రం ఏమరపాటు లేకుండా సర్వ సన్నద్ధంగా ఉంటాడు

నిజానికి ఈ విశ్వానికి రక్షకుడు ఎవరు? కనబడుతున్న ఈ నానావిధ జీవరాసులను అనుక్షణం కాచుకుంటున్న వాడెవరు? విశ్వంగా కనఁబడుతూ, చూడటానికి ఈ కంటికి కనబడని విష్ణుదేవుడే. ఈ విశ్వరూపంలోనే దాగి ఉండి సకల జీవరాసులనూ సదా రక్షించుకుంటూ ఉంటాడతను. అతడలా రక్షించుకుంటున్నట్లు ఈ జీవరాసులలో ఎన్నింటికి తెలియవస్తున్నదంటావు? మానవులలో నయినా ఎందరు ఆ రక్షణను భుర్తింపగలుగుతున్నారంటావు? తమను రక్షణ లేదే అని, రేపేమవుతుందోనని భయంగా ముఖం పెట్టే వాళ్లే ఎక్కువమంది కనబడుతుంటారు గాని, ఇప్పుడు ఈ క్షణంలో వారు పొందుతున్న రక్షణను వారు గుర్తింపగలుగుతున్నారా అని. వారి నెవరు రక్షిస్తున్నారో వారిని గమనించగలుగుతున్నారా అని అడేవిత్రం. క్షణ పొందుతున్నాం నిండుగా పొందుతున్నాం. కాని గమనించలేకున్నాం. పైగా రేపటి మాట ఏమిటని అడుగుతున్నాం. చిత్రంగా లేదూ!

ముందు ఇప్పటికి అనుభవానికొస్తున్నది గమనించు. ఆ లభిస్తున్న రక్షణను కృతజ్ఞతలు చెప్పగలిగిన లభిస్తున్న ఈ క్షణాలను సద్వినియోగంచేయి ఇలాంటి మంచి అక్షణాలను అలవరచుకో లప్పుడు నీవు రేపటిని గురించి చింతించవలసిన అవసరమే ఉండదు నేడు రక్షిస్తున్న వాడు రేపు రక్షించడా! అతడెప్పుడూ రక్షిస్తూనే ఉంటాడు ఎరవయివు రక్షిస్తూనే, మరొకవయివు జరగవలసిన కథకు అనుగుణంగా పాత్రలనూ, సన్నివేశాలనూ నడిపిస్తూ ఉంటాడు. సాగుతున్న ఆ నడకను చూసి, ఇదే మిటీ ఇన్ని మార్పులు అని కలతచెందకు. కథ కదలకుండా ఉంటుందా! మలుపులుతిరగకుండా ఉంటుందా! మార్పులు రాకుండా ఉంటాయా? అయితే ఒక్కటి గమనించు. ఇన్నింటిలో నుంచి నీకు లభించవలసిన రక్షణ మాత్రం నీకు లభిస్తూనే ఉంటుంది. ఇది సత్యం. ఇది నిత్యం. ధర్మజా! విష్ణుదేవుని నుండి మానవుడు నిరంతరం అందుకోవలసిన సందేశమిదే నిండైన ఉపదేశమిదే. అవలయిన ఆదేశమిదే.

ధర్మజా! ఒక చిత్రాన్ని గమనించావా? అలా అనుక్షణం ఈ కనిపిస్తున్న అంతటినీ తానై రక్షించుకుంటున్న విష్ణుదేవుడు, ఈ కృష్ణదేవుడై యాదవులలో దిగివచ్చాడు కదా! ఎంతమంది యాదవులు ఇతడి యెదల మేల్కొలుపు చెంది ప్రవర్తిస్తున్నారంటావు? అతడు కనబడుతున్నాడు. కాని అతడిగా కనబడటంలేదు మనలో ఒకడుగా కనబడుతున్నాడు. మన పనులన్నీ చేసి పెడుతున్నాడు మనను మురిపిస్తున్నాడు. మైమరపిస్తున్నాడు.

ఇప్పుడు కూడా రక్షణ పొందుతున్నాము గాని, అతడిని గమనించగలుగుతున్నామా! కనబడనప్పుడు కనబడలేదన్నాం, కనబడితే, మన మధ్య నిలబడితే-మనవాడే కదా, మనలోవాడే కదా అంటున్నాం, అనుకుంటున్నాం.

యాదవుల మాట అటుంచు, మీ అన్నదమ్ములు మాత్రం ఇతణ్ణి అనేక విధాల వినియోగించలేదూ బావమరదిగా సారథిగా, సచివునిగా, నెచ్చలిగా అతడు మీకెన్నెన్ని పనులు చేసిపెట్టాడు! మీరు ఎప్పుడు ఎలా చూస్తే అలాగే గోచరించాడు కదూ! అదే అక్కడున్న చిత్రం అదే అతడి వైష్ణవ మాయ, అదే అతడి పరమప్రేమ. నాచేత ఇలాంటి పనులు చేయిస్తున్నారేమిటి అని అతడికి అనిపించలేదు. అన్ని పనులూ నావే కదా అనిపిస్తుంది. ఇలా ఇన్ని రకాల స్థితిగతులతో ఉన్న వారితో నేను తిరగవలసి వచ్చిందే మిటి అని అతనికనిపించలేదు. ఈ రూపాలన్నీ నావే కదా అనిపిస్తుంది అందుకే అతడు దైవంగా ఎన్ని రూపాలు వ్యక్తం చేస్తున్నాడో, వ్యక్తిగా వ్యక్తమవుతున్నప్పుడు కూడా, అన్ని రూపాలనూ, కాచలేనిన అన్ని రూపాలనూ అలా లీలగా ధరిస్తూ వస్తున్నాడు. అలా ధరిస్తూ వస్తున్న ఇతనిని, అలా ధరిస్తూ, మన అను నడిపిస్తూ వస్తున్న ఇతడిని ధర్మజా! మనం ఎంత వరకు గుర్తుపట్టగలుగుతున్నాము అంటావు? ఆ గుర్తులో ఎంతసేపు నిలబడుతున్నామంటావు? అతడిని అతడిగా ఎన్నిసార్లు మనం చూడగలుగుతున్నామంటావు? ఇంకా చెప్పాలి అంటే, ఎన్ని క్షణాలు మనం చూడగలుగుతున్నామంటావు? కాని అతడేమీ అనుకోడు, అది సహజమేలే అనుకుంటాడు.

పాడుకుడివి. నన్నివేశాలలో నామదేవుని స్వరూపాన్ని పాడగట్టించుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నవాడివి ధర్మజా! ఇరుగవలసిన పాడన అదే. కొనసాగనీ, జీవితాన్ని అతనికి అర్పించడమంటే ఏమిటి? ఈ జీవితంలో అతణ్ణి చూడగలగటమే ఈ జీవితం అతడిదిగా చూడగలగటమే. అలా చూడగలగాలే గాని అతడెంతగా చేరువవుతాడో నీకు తెలియనిదేముంది? అతడే మనమన్నంతగా చేరువవుతాడు. అతటి ప్రేమమయుడు ఆ భక్త సులభుడు. అంతటి ప్రేమమయుడు.

ఎంతటి ప్రేమమయుడో కాకపోతే, ఇలా మిమ్మల్నందరినీ వెంట పెట్టుకొని ఈ సమయంలో నా చెంతకు వస్తాడు! ఉత్తరాయణం రాబోతోంది. ఇక భీష్ముడు శరీరాన్ని బదిలిపెడతాడు. కనుక మనం ఈ కొద్ది సమయాన్ని అక్కడే గడుపుదాం. అతడు సంతోషిస్తాడు అనిపించిందతనికి. అంతే. వచ్చేశాడు. అందరితో వచ్చేశాడు.

ఊరికే రావటంకాదు. ఈ చివరి క్షణాలను కూడా సార్థకంగా వినియోగిద్దాం. భీష్మణ్ణి ధన్యుణ్ణి చేద్దాం అని సంకల్పించి మరీ వచ్చాడు. ఇప్పుడు నేను నీకు 'బోధ చేయాలి. ఆ బోధగా తాను నా నుండి వెలువడుతాడట. వెలువడుతున్న ఆ బోధ యందలి అక్షర ధ్వనుల తరంగాలతో ఈ శరీరం, ఈ పరిసరాలు, ఈ జగత్తు మొత్తం అన్నీ పునీతమవుతాయట. అదీ ఆయన సంకల్పం. అమోఘమయిన సంకల్పం.

నా కనిపిస్తోంది కదా - ఏ భగవద్గీత నయితే ఆయన తన నుండి దివ్య సందేశంగా వెలువరించాడో, ఆ భగవద్గీతకు ఇప్పుడు నీకు చేసే బోధ రూపంలో ఒక విలువైన భాష్యాన్ని నా నుండి అందించనున్నాడని.

'కాయ మంతా గాయమే కదా!' అన్నట్లు చూశాను నేను. 'నేను లేనా, వెలువడుతున్నది నేను కాదా, ఇప్పుడా గాయాలు కూడా నా గూర్చిన గేయాలనే ఆలపిస్తాయి.' అన్నట్లుగా చూశాడతను. అలాగే చేశాడతను ఇప్పుడు నాకీ శరీరం ఏ మాత్రం ఇబ్బందిగా లేదు. నా కెంతో హాయిగా ఉందిప్పుడు. నాలో నే నన్నది చేరుగా కనిపించడం లేదిప్పుడు, నేరుగా అతడే కనిపిస్తున్నాడు.

కాలం సమీపిస్తోంది ఈ కాసిని మంచి మాటలు అందిరి మధ్యలో మనం చెప్పుకుందాం. మానవులందరూ దేహాలను విడిచిపెట్ట వేళ ఏ దేవదేవుణ్ణి పొడ గిట్టించుకునే ప్రయత్నం చేస్తారో అతడే తానుగా వచ్చి, నా ఎదుట కొలువు దీర్చిన వేళ ఇది కొలువు దీర్చి 'భీష్ముడా! ఇక నన్ను కొలువు' అంటున్నాడతను ఇప్పుడు ఈ బోధ రూపంలో అతడిని కొలిచి, ఇక నేనతడిలోనికి ఒరిగిపోతాను. అతడిలోనికి కరిగిపోతాను ఏది ధర్మజా! ఇక మొదలు పెడదామా శాంతి బోధను.

వాతావరణం పరమ ప్రశాంతంగా ఉంది బోధ మొదలైంది కృష్ణదేవుని దివ్య స్వర తరంగితమవుతూ ఎల్లెడలా నిండుసాగింది

ధర్మజుడు తాంతలో కృష్ణుడిని చూస్తున్నాడు తన తాతను కృష్ణదేవుడిగా దర్శిస్తున్నాడు వినాలని ఇంకా ఇంకా అనిపిస్తూ ఉండగా ఎన్నింటినో వరసగా అడుగుతున్నాడు. అన్నింటినీ చెవులారా వింటున్నాడు.

ఋషి లోకం పులకించిపోతున్నది. కృష్ణునినా, భీష్మునినా, ధర్మజునినా, ఈ మూడు మూర్తులుగా నిలచి ఉన్నది ఆ ఒక్క కృష్ణుడే - అన్న దర్శనం అది పొందుతున్నది. ఆ దర్శనంతో తాదాత్మ్యం చెందుతున్నది

అపురూపమయిన ఆ బోధను అందుకుంటూ పరవశుడు అవుతున్నాడు పరీక్షిత్తు కుక యోగీంద్రుని ఎదుట కృతజ్ఞతతో చూస్తున్నాడు.

- డాక్టర్ మోపిదేవి కృష్ణస్వామి

క్లుప్తీకరణ: కందర్ప

జనఘోష

కేంద్రంలో జాతీయ ప్రభుత్వమా?

కేంద్రంలో జాతీయ ప్రభుత్వం ఏర్పాటుపట్ల పలువురు జాతీయ నాయకులు తమ తమ అభిప్రాయాలను వివరిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న రాజకీయ పార్టీలన్నియు కలసి ప్రభుత్వంగా ఏర్పడితే అది ఎంత కాలం మనగలదో జగమెరిగిన సత్యమే! ఆనాడు జనతా ప్రభుత్వం, యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం సుస్థిరమైన కలియికతో పరిపాలిస్తారని అందరూ ఆశించారు. వ్యక్తిగత ద్వేషాలతో ఆ ప్రభుత్వాలను అంతంచేసి చరితార్థులయ్యారు. "వ్యక్తిగత ద్వేషాలతో మతతత్వంగా బి.జె.పి.ని అంటరాని వారుగా ముద్రవేసి, వారిపై గోబెల్సు ప్రచారం చేస్తున్నారు. పోనీ బి.జె.పి. ని దునుపాయించి, తక్కిన పార్టీ అవారి కలియికలో ఏయోగ్యత ఉన్నదా? అంటే అదికూడా కనుచూపుమేరలో కనిపించేటట్లులేదు పార్టీపరంగా, వ్యక్తిగతంగా ద్వేషాలు పెంచుకొని, యిప్పుడు జాతీయ ప్రభుత్వం ఏర్పాటుపట్ల ఉటలాటంతప్ప, అది ఎంతోకాలం పొసగదని అందరికీ తెలియనిదికాదు." కుటిలని వ్యవహారాలకు అక్రమాలు చాటటంవలన ప్రయోజనం శ

పెట్టుబడిఆదాయం పెంపు

న్యూఢిల్లీ, మార్చి 4 : పన్నుల ద్వారా చేకూరే మొత్తం ఆదాయం రు. 58,916 కోట్లు కాగలదని భావిస్తున్నామనీ అయితే బడ్జెట్‌లో పేర్కొన్న అంచనాలు రు. 59778 కోట్లు కాగా, రు. 862 కోట్లు తగ్గినట్లు లెక్క కాగలదనీ, ఈ నేల పార్లమెంటుకు 1991-92 సంవత్సరానికి తాత్కాలిక బడ్జెట్ ప్రతిపాదిస్తూ భారత ఆర్థిక మంత్రి శ్రీ యశ్వంత్ సిన్హా తెలియజేశారు. పెట్టుబడి ఆదాయం రు. 4399 కోట్లు ఎక్కువ కాగలదనీ యిందులో 2500 కోట్లు చిన్న మొత్తాలు పొదుపు పథకాల ద్వారా చేకూరగలదనీ పన్నుల ద్వారా కాకుండా ఇతర విధాలుగా చేకూరే ఆదాయం బడ్జెటు అంచనాలలో కంటె 419 కోట్లు అధికంగా వుండే అవకాశం వుందనీ, ఆయన తెలియచేశారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా, బడ్జెట్ లోటు రు. 10,772 కోట్లు కాగల అవకాశం వుందనీ, అయితే కిందటిసారి బడ్జెట్ సమయంలో అంచనా వేయబడిన లోటు రు. 7,206 కోట్లు అనీ, ఆర్థికమంత్రి తెలియచేశారు.

ఇరాక్ ఆమోదం

ఐక్యరాజ్యసమితి, మార్చి 4 : సింధుశాఖలో కాల్పుల విరమణకు షరతులను నిర్దేశించే భద్రతా మండలి తీర్మానాన్ని తాను ఆమోదించినట్లు బాగ్దాద్, ఎ.రా. సమితికి తెలియజేసింది. భద్రతా మండలి ఆ తీర్మానాన్ని శనివారంనాడు ఆమోదించింది.

తీర్మానాన్ని [ఇది 1991 సంవత్సరపు 686వ తీర్మానంలో పేర్కొనబడింది] ఆమోదిస్తున్నట్లుగా ఇరాక్ విదేశాంగమంత్రి శ్రీ తారిఖ్ అజీజ్, ఎ.రా. సమితికి వ్రాసిన లేఖను ఇరాక్ రేడియో రాత్రి ఉదహరించింది.

ఇరాక్‌పై ఎవరూ దురాక్రమణ ధోరణితో దుందుడుకు దాడి కొనసాగించటానికి ఒక సాకు ఏర్పడటాన్ని నివారించే నిమిత్తం ఇరాక్ యీ తీర్మానాన్ని ఆమోదిస్తున్నదని ఆ లేఖలో తెలియజేశారు.

ఇరాక్ ప్రజలకు ఇంకా అధికమైన హాని కల్గించేందుకు ఎవరికీ అస్కారం ఇవ్వకుండా యీ తీర్మానాన్ని ఆమోదిస్తున్నట్లు బాగ్దాద్ తెలియచేసింది.

యుద్ధాన్ని అమెరికా, దాని మిత్రదేశాలు సాగించిన తీరును యీ లేఖలో అంతర్లీనంగా (పరోక్ష సరళిలో) విమర్శించారు.

ఇరాక్‌పై సైనిక చర్యల దరిమిలా ఇరాక్ ప్రజలకు కల్గిన కష్టాలను, బాధలను గురించి ఉపేక్ష ధోరణి, ఉదాసీన వైఖరి అవలంబించిందని భద్రతా మండలిని కూడా యీ లేఖలో నిందించారు.

ఇప్పుడిక ఇరాక్ యీ సమితి తీర్మానాన్ని ఆమోదించింది కనుక భూమిపై, సముద్రంపై, గగన తలంపై మంచి పాగే అన్ని సైనిక కార్యకలాపాలను అంతం చేస్తూ, లాంఛనమైన కాల్పుల విరమణ ప్రకటన జరగాలని శ్రీ అజీజ్ తమ లేఖలో కోరారు. ఆంక్షలు విధించే తీర్మానం సహా తనకు వ్యతిరేకంగా జరిగిన సమితి తీర్మానాలన్నిటినీ కూడా రద్దు చేయాలని శ్రీ అజీజ్ కోరారు.

ఇరాక్‌పై ఏ రీతిగా అమెరికా దాని తోపాటు సంకీర్ణ దళాలు సైనిక చర్యలను సాగించిన రీతి, మండలి సభ్యులకు బాగా తెలిసివున్నదే అని పేర్కొంటూ శ్రీ అజీజ్ ప్రాతిపదిక నదుపాయాలను అర్థిక, పౌర (లేదా సివిలియన్) సాంస్కృతిక మత అస్తులను, విద్యుత్తు, నీరు, టెలిఫోను, రవాణా, ఇంధనం వంటి మౌలిక ప్రజా సర్వీస్‌లను తదితర దైనందిన అత్యవసర సాధనాలు విపరీతంగా దెబ్బతిన్నాయని తమ లేఖలో తెలియచేశారు.

వీటి గురించి సభ్యులు తీర్మానంపై మాట్లాడుతూ ప్రస్తావించి ఉన్నారని ఈ నష్టాలమీద ఆలోచించి తీర్మానం ఇరాక్ ప్రజల బాధలను, కడగండ్లను గురించి ఉపేక్షించిందని కేవలం ఇరాక్‌పైనే అనేక భారాలను, కర్తవ్యాలను విధిస్తున్నదని శ్రీ అజీజ్ పేర్కొన్నారు.

పశ్చిమఆసియాపై మండలిశిఖరాగ్రసమావేశం

పారిస్, మార్చి 4 : సింధుశాఖ యుద్ధానంతరం, ఇక పశ్చిమ ఆసియా (లేదా మధ్య ప్రాచ్య) సమస్యా, ఆయుధనియంత్రణ గురించి చర్చించటానికిగాను, భద్రతా మండలి ప్రస్తుత సభ్య దేశాలు, ప్రభుత్వ అధినేతలూ, రాజ్యాధినేతలు, సమావేశం కావాలని, ఫ్రాన్స్ అధ్యక్షుడు శ్రీ ఫ్రాంకోయిస్ మితరాండ్ ప్రతిపాదించారు.

గతవారం సింధుశాఖలో, కాల్పుల విరమణ దరిమిలా మొట్టమొదటిసారిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఆదివారం టి.వి. ద్వారా చేసిన ప్రసంగంలో పశ్చిమ ఆసియా, సమస్యల పరిష్కార వ్యవహారం, ఐక్యరాజ్యసమితికి అప్పగించి వేయాలని స్పష్టీకరించారు.

శాంతి తిరిగి నెలకొల్పబోయే ప్రక్రియ నిర్వహించే విద్యుక్త ధర్మం ఐ.రా. సమితిపై వుంది. భద్రాతమండలి రాజ్యాధినేతలూ, ప్రభుత్వాధినేతల సమావేశాన్ని మొట్టమొదటిసారిగా ఎందుకు ఏర్పాటు చేయకూడదు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఫ్రెంచి బలాలు పూర్తిగా మేలో నిష్క్రమిస్తాయి

వచ్చే శిశిరానికల్లా సింధుశాఖలోని 12 వేల దాకా వున్న ఫ్రాన్స్ బలాలు

మితరాండ్ తాజా ప్రతిపాదన

తిరిగి స్వదేశం రప్పించి వేయబడతాయని ఆయన చెప్పారు.

"మా దళాలు, శిఖరాని కల్లా, సింధుశాఖను వదిలివేస్తాయి మారెజీ మెంట్లు చాలా వరకు ఏప్రిల్‌లో తిరిగి వచ్చేస్తాయి. మిగిలినవి మేలో తిరిగి వస్తాయి. అప్పటికి, నౌకదళం పాత్ర నిర్లక్ష్యం అయిపోతుంది" అని శ్రీ మితరాండ్ పేర్కొన్నారు.

"ఇజ్రేల్‌కు భద్రతతో కూడిన గుర్తించబడిన సరిహద్దులూ, తగు భద్రత వుండాలి, పాలెస్తీనియన్‌లకు ఒక ప్రజగా ప్రత్యేకత గుర్తింపు చేకూరాలి, వారికి ఒక స్వదేశం మాతృభూమి రాజ్యం లేవీ ఏర్పడాలి" అని శ్రీ మితారాండ్ ఉద్ఘాటించారు.

పాలెస్తీనియన్ రాజ్యం వుండాలని శ్రీ మితరాండ్ స్పష్టీకరించటం ఇదే మొట్టమొదటిసారిగా కనపడుతున్నదని, దౌత్యవేత్తలు పేర్కొంటున్నారు. లోగడ, పాలెస్తీనియన్‌లకు ఒక స్వంత దేశం రాజ్యం వంటి ఒక వ్యవస్థ మాత్రమే వుండాలని శ్రీ మితరాండ్ ప్రతిపాదించి వున్నారని వారు తెలియచేశారు. అరబ్ ఇజ్రేలీ సంఘర్షణ నివారించటానికి అంతర్జాతీయ మహాసభ జరపాలని లోగడ గట్టిగా వాదించి వున్న శ్రీ మితరాండ్, కువాయిట్ నుంచి ఇరాక్‌ను వైదొలగించటానికి సమితి ఆదేశం ఇచ్చి వున్న తర్వాత పశ్చిమ ఆసియాలో శాంతిని పునరుద్ధరించే విధ్యుక్త ధర్మం, కర్తవ్యం, ఆ సమితిపైన వున్నదని, స్పష్టంగా ప్రకటించారు.

"ప్రపథమంగా రాజ్యాధినేతలూ, ప్రభుత్వాధినేతల స్థాయిలో, భద్రతా మండలిని ఎందుకు సమావేశపరచకూడదు?" అని ఆయన అడిగారు. అటువంటి సమావేశం ప్రచ్ఛన్నయుద్ధ రోజులలో అయితే సాధ్యంకాదు కాని, ఇప్పుడు సులభంగా సాధ్యపడుతుంది అని ఆయన వివరించారు. చర్చించవలసిన ఇతర సమస్యలు లెబనాన్ సర్వం సహాధికారం, ఆయుధ నియంత్రణ పర్యావరణ పరిరక్షణ, కుర్దులతో సహా మైనారిటీల హక్కులు, అని ఆయన ఏకరవు పెట్టారు.

ఆర్గురు అమెరికన్‌లు సహా 10మంది ఖయిదీలు విడుదల

ఐక్యరాజ్యసమితి, మార్చి 4 : సుప్రభావ సూచనగా సంకీర్ణ దళాలకు చెందిన యుద్ధ ఖయిదీలను 10 మందిని విడుదల చేయాలని ఇప్పటికే జరిగిందని తేమ విశ్వాసం అనీ, వారిలో ఒక అమెరికన్ మహిళా యుద్ధ ఖయిదీ సహా ఆర్గురు అమెరికన్ యుద్ధ ఖయిదీలు వున్నారనీ, సమితిలోని ఇరాక్ రాయబారి చెప్పారు

అన్వరీ వివరణ

శ్రీ అబ్దుల్ అమీర్ ర్. అన్వరీ, విలేఖర్లతో ఆదివారం ముచ్చటిస్తూ, యుద్ధ ఖయిదీల గురించి అంతకంటె వేరే వివరాలు తెల్పలేదు. పట్టివేయబడిన ఒక యువతి సహా ఆర్గురు అమెరికన్ పౌరులు కూడా సుప్రభావ సూచనగా విడుదల చేయబడిన 10 మంది పి.ఓ.డబ్ల్యు.లు (అంటే యుద్ధ ఖయిదీ)లలో వున్నారని మాత్రమే ఇరాకీ రాయబారి చెప్పారు.

ఇరాకీనేత సద్దాంహుస్సేన్‌కి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగి అల్లరి చెలరేగిన వార్తలు వచ్చిన ఇరాకీ సిటీ బస్రాలో అలజడి గురించి కూడా ఇరాకీ రాయబారిని ప్రశ్నించటం జరిగింది.

అంతర్యుద్ధం వస్తున్నదని భావిస్తున్నారా? అని అడుగగా శ్రీ అన్‌వరీ "అది నిజంకాదు," అని ఖండితంగా పలికారు.

"బస్రాలో, పరిస్థితి ప్రశాంతంగా వుందని భావిస్తున్నాను. అయితే, దేశం విషాదకరమైన యుద్ధం నుంచి ఇప్పుడే బయటపడిందనే విషయం మరచిపోకండి. అందుచేత అక్కడేదో పరిస్థితి మిగిలిన చోట్లకంటె సుకరంగా సౌఖ్యంగా వుందని నేను అనుకోటంలేదు" అని, శ్రీ అన్వరీ వివరించారు.

కాల్పుల విరమణకు అమెరికన్ షరతులకు మద్దతునిస్తున్న శనివారం నాటి ఐ. రా.న. తీర్మానం ఇరాక్ ఆమోదించటంపై శ్రీ అన్వరీ వ్యాఖ్యానిస్తూ ఆ తీర్మానం ఏకపక్షంగా వుందని విమర్శించారు.

కాని, బాగ్దాద్ ఆ తీర్మానాన్ని ఎందుకు ఆమోదించినదీ అంటే, ఇరాక్‌పై దురాక్రమణ దాడి జరుపతలపెట్టే ఎవ్వరయినా సరే ఇంకా అట్టి దాడి జరపటానికి ఒక సాకును, మిషను కల్పించరాదనే ఆమోదించటం జరిగినదని ఆయన వివరీకరించారు. సమితి ఆర్థిక ఆంక్షలను తమ దేశంపై పూర్తిగానో, కొంతవరకో ఎత్తివేయాలనీ, శాశ్వత శాంతికి భద్రతామండలి, మార్గాన్ని సుగమంగా ఏర్పరచాలనీ ఆయన కోరారు.

ఆ ప్రాంతాల శాంతికీ, పాలెస్తీనియన్ సమస్య గురించి కూడా, కృషి చేయవలసిన అగత్యం అదను వచ్చిందని, అందుకు ఇది తరుణం అనీ ఆయన అన్నారు.

శ్రీ అన్వరీ ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ఇరాకీ యుద్ధ ఖయిదీలు ఎవరయినా విడుదల చేయబడిన విషయం తమకి ఏమీ వార్త లేదనీ తాము చేసిన మంచికి బదులుగా యుక్తమైన పరిణామం ప్రత్యుపకారం జరుగుతుందని భావిస్తున్నానే ఆయన పేర్కొన్నారు.

ఇరాక్‌పై ఆంక్షలను మరింత మానవ కార్యసంబంధమైన, పునర్నిర్మాణ సహాయానికి వీలుగా సడలించాలనే అభ్యర్థనలను పరిశీలించటానికి భద్రత వుందని, సమావేశం కావటానికి కొంచెం ముందుగా ఆయన విలేఖర్లతో ముచ్చటించారు. విద్యుత్, టెలిఫోన్ సౌకర్యం ధ్వంసం అయినదనీ పీరకంగా అయినా మామూలు జీవనం గడపటానికి అవి అవశ్యకంకదా, అని శ్రీ అన్వరీ అన్నారు.

బడ్జెట్ సంగ్రహరూపం

		[కోట్ల రూపాయలలో]		
		1990-91 బడ్జెట్ అంచనాలు	1990-91 సవరించిన అంచనాలు	1991-92 బడ్జెట్ అంచనాలు
1.	సవరించిన వసూళ్లు	57938	57381	63584
2.	పన్నుల ఆదాయం	45294	44318	49374
3.	పన్నులు కాని ఇతర ఆదాయం	126	13063	14210
4.	పెట్టుబడి ఆదాయం	34165	38564	36606
5.	ఋణాల వసూళ్లు	4576	6005	5608
6.	ఇతర వసూళ్లు	—	—	2500
7.	అప్పులు, ఇతర చెల్లింపులు	29589	32559	28498
8.	మొత్తం వసూళ్లు	92103	95945	100190
9.	ప్రణాళికేతర వ్యయం	68843	76701	76907
10.	రెవిన్యూ ఖాతా	51671	60946	64304
11.	పెట్టుబడి ఖాతా	12172	15815	12603
12.	ప్రణాళిక వ్యయం	30466	29956	33260
13.	రెవిన్యూ ఖాతా	12999	1020	17046
14.	పెట్టుబడి ఖాతా	16167	15936	16219
15.	మొత్తం ఖర్చు	99309	106717	110167
16.	రెవిన్యూ ఖర్చు	70970	74966	81350
17.	పెట్టుబడి ఖర్చు	28339	31751	28817
18.	రెవిన్యూ లోటు	—	—	—
19.	బడ్జెట్ లోటు	7206	10772	9977
20.	ఆర్థిక లోటు	31795	43331	38475

పరిశ్రమల ప్రోత్సాహకకార్యక్రమం

మునగపాక, మార్చి 4 : విశాఖ జిల్లాలో అనకాపల్లి, యలమంచిలి, చోడవరం మండలాల్లో 1990-91లో పరిశ్రమల ప్రోత్సాహక ముమ్మర కార్యక్రమం మార్చి 7,8,9 తేదిల్లో విశాఖపట్టణం జిల్లా పరిశ్రమల కేంద్రంవారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్టేటు సైనాన్సియల్ కార్పోరేషన్, స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్, సెంట్రల్ కార్యాలయ అధికార్లు, బ్యాంకు మేనేజర్లు వారి సలహాలు సూచనలు యిస్తారు. కావున ఔత్సాహికులైన పారిశ్రామిక వేత్తలు పాల్గొని క్రొత్త పరిశ్రమలు స్థాపించుటలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్టేటుబ్యాంకు బ్రాంచి మేనేజరు శ్రీ పి. ఉమామహేశ్వరరావు తెలిపారు. అనకాపల్లి, పరవాడ, మునగపాక, కశింకోట, అచ్యుతాపురం మండలాలకు మార్చి 7న అనకాపల్లి మర్రంట్సు కాన్ఫరెన్సు హాలులో కార్యక్రమం నిర్వహిస్తారని తెలియచేస్తున్నారు.

వేతన కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

గిద్దలూరు, మార్చి 4 (నవవార్త): తమ సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట వేతన కార్యదర్శులు సాగిస్తున్న నిరవధిక నిరాహారదీక్షల పరిష్కారాన్ని ముఖ్యమంత్రి చొరవ గైకొనాలని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు సంఘం కన్వీనరు, గిద్దలూరు మండల అధ్యక్షులు శ్రీ దప్పిలి రంగస్వామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. వేతన కార్యదర్శులు చేస్తున్న నిరాహారదీక్షల ఫలితంగా రైతులు అనేక విధాల నష్టపోతున్నారని, రైతులకు అవసరమైన వ్యవసాయ ఋణాలు మంజూరు చేయు సమయంలోనే నిరాహారదీక్షలు ప్రారంభించటంతో రైతులు దీర్ఘకాలిక స్వల్పకాలిక ఋణాలు సకాలంలో పొందవలసి వస్తోందని అన్నారు.

ముఖ్యమంత్రి ఇప్పటికైనా చొరవ గైకొని వారి సమస్యలు పరిష్కరించాలని రంగస్వామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

పత్రికా ఉద్యోగులకు పెన్షన్ పథకం

న్యూఢిల్లీ, మార్చి 4 : వార్తా పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, నాన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించేందుకు చట్టం చేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందని కార్మికశాఖ సహాయ మంత్రి శ్రీ రామ్‌జీలాల్ సుమన్ సోమవారంనాడు లోక్‌సభలో చెప్పారు.

లోక్‌సభలో మంత్రి వివరణ

శ్రీ సురేష్ కోడికున్నిల్ అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, పత్రికా సిబ్బందికి పెన్షన్ పథకం రూపొందించేందుకు ప్రభుత్వం ఇంతకుముందే నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసిందనీ, ఈ బృందం సిఫార్సు చేసిన రెండు పథకాలను ప్రావిడెంట్‌ఫండ్ బోర్డు గత ఏడాది ఆగస్టులో పరిశీలించిందనీ వివరించారు. ప్రావిడెంట్‌ఫండ్ బోర్డు పెన్షన్ పథకం వివరాలను రూపొందించడానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిందనీ, పెన్షన్ పథకాన్ని ఉపసంఘం ఖరారు చేసిందనీ, ఉపసంఘం నివేదిక మార్చి 7న జరిగే ప్రావిడెంట్‌ఫండ్ బోర్డు సమావేశం ముందుకు వస్తుందనీ మంత్రి చెప్పారు. ఈ నివేదిక ఆమోదింపబడిన తరువాత చట్టం చేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ రామ్‌జీలాల్ చెప్పారు.

నెలకు 5 శాతం చెల్లించినట్లయితే రు.200 నుండి 400 వరకు నెలవారి పెన్షన్ చెల్లించడానికి మొదటి పథకంలో వీలుంది.

నెలకు 8.33 శాతం చెల్లిస్తే ఉద్యోగి రిటైరైన తరువాత నెలకు రు.200 నుండి రు.825ల వరకు చెల్లించడానికి రెండవ పథకంలో వీలుంది.

నోటీసు

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మచిలీపట్నం వారు శ్రీ పి. రాజశేఖరరెడ్డి పేర జారీ చేసిన 45901897 నంబరు గల పాలసీ పోయినందున డూప్లికేటు పాలసీ యిచ్చుటకు ఎవరికి ఏ విధమైన ఆక్షేపణలు వున్నను యీ తేది నుండి ఒక నెల రోజుల లోగా మాకు తెలియజేయవలెను. గడువు లోపల మాకు ఎవరి నుండి ఎటువంటి ఆక్షేపణలు రాని యెడల డూప్లికేటు పట్టా జారీ చేయబడును.

(సం)జి. నాగరాజన్,
డివిజనల్ మేనేజరు, ఎల్.ఐ.సి. మచిలీపట్నం

మచిలీపట్నంమునిసిపాలిటీ ప్రకటన

మచిలీపట్నం పురపాలక సంఘమునకు సంబంధించిన వివిధ మార్కెట్టు మరియు కబేళాలలో రోజువారి రుసుము 1991-92 సం.నకు వసూళ్లు చేసుకొనుటకు పాక్కు పురపాలక సంఘ కార్యాలయము నందు ది. 14-3-1991వ తేది గురువారం ఉ. 11 గం.లకు బహిరంగ వేలము, కమీషనరువారిచే గాని లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని వేయబడును.

పాటలో పాల్గొనదలచిన వారు 3 రోజులు ముందుగా సాల్వెన్సీలు రు. 50,000కు దాఖలు చేసుకోవలెను. ఇతర విషయములు, పనిచేయు వేళలలో ఆఫీసులో తెలుసుకోవచ్చును.

(సం) కె. వెంకటేశ్వరరావు
కమీషనర్

మార్కాపురం పురపాలక సంఘం

ఆర్.సి.నెం. 2923/90 ఎ1, తేది. 2-3-1991

వేలం నోటీసు

1991-94 సం. (1-4-91 నుండి 31-3-1994) వరకు మార్కాపురం పురపాలక సంఘంనకు సంబంధించిన బంకులు నెం. 4, 5, 6, 8, 19, 23 మరియు పాత మార్కెట్టు నందలి ఖాళీ స్థలం బాడుగకు తీసుకొని, అనుభవించుకొను పాక్కును, ది. 25-3-91 సోమవారం ఉదయం 11-00 గంటల నుండి మునిసిపల్ ఆఫీసులో కమీషనరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగవేలం వేయబడును. వేలంపాటలో పాల్గొన దలచినవారు నిర్ణీత సాల్వెన్సి సర్టిఫికెటు దాఖలుచేసి, డిపాజిట్ చెల్లించి, నమదు నోటిఫికేషన్ షరతులకు లోబడి పాటలో పాల్గొనవచ్చును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం.) పి. సామ్యూల్‌జాన్,
కమీషనరు.

పురపాలక సంఘ కార్యాలయము, పొన్నూరు

ఆర్.సి.నెం. 141/91 బి-2, తేది. 2-3-1991

వేలం నోటీసు

1991-92 సంవత్సరమునకు పొన్నూరు మునిసిపాలిటీలోని ఈ దిగువ నుదహరించిన కూరగాయల మార్కెట్టు, మాంసము మార్కెట్టు, చేపల మార్కెట్టు, జంతువధశాల వగైరాలలో ఫీజు వసూలు చేసికొనే పాక్కు, అధికారులు వేలమును పొన్నూరు మునిసిపల్ ఆఫీసులో 1991 మార్చి 21వ తేది గురువారము సాయంకాలము 3 గంటలకు లగాయతున్ను, అటు తరువాతను, కమిషనరుగారు నిర్ణయించిన తేదీలలో పొన్నూరు మునిసిపల్ కమీషనరుగారిచే గాని, లేక యిందునిమిత్తము వారినుండి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలము వేయబడును. వేలములన్నియు 1965వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టముక్రింద చేయబడిన నిబంధనలకు గవర్నమెంటు ఉత్తర్వులకును, మరియు మునిసిపల్ కౌన్సిల్‌వారిచే నిర్ణయించబడిన యితర షరతులకు నూ, మరియు ప్రత్యేక షరతులకు లోబడి పాడవలయును. వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. పాటలో పాల్గొన్నవారు చెల్లించవలసిన ధరావత్తు నగదుగా చెల్లించవలెను.

		డిపాజిట్టు మొత్తము	కావలసినసాల్వెన్సి మొత్తము
1.	పొన్నూరు కూరగాయల మార్కెట్టు	రు.5,000-00	రు.1,00,000
2.	మాంసము మార్కెట్లు	రు.500-00	రు.10,000
3.	చేపల మార్కెట్లు	రు.200	రు.5,000
4.	జంతువధశాల	రు.200	రు.5,000

(సం.) వై. సత్యనారాయణ,
కమీషనరు.

బ్లాక్ మెయిలర్ చంద్రబాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4 : ఏడేళ్ల తెలుగుదేశం పాలనలో మామ (ఎన్.టి.ఆర్.)ను అడ్డుపెట్టుకుని అందరిని బ్లాక్ మెయిల్‌చేసి ప్రభుత్వాన్ని నడిపిన తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు పెద్ద బ్లాక్ మెయిలిస్ట్ అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. హనుమంతరావు విమర్శించారు.

హనుమంతరావు విమర్శ

ఈరోజు ఆయన గాంధీభవన్‌లో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అధికారులను తాను బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రబాబునాయుడు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

ఏడేళ్ల తెలుగుదేశం పార్టీ పాలనలో శ్రీ చంద్రబాబునాయుడు బ్లాక్ మెయిల్ చేసిన సంఘటనలు కోకొల్లలుగా వున్నాయని ఆ పార్టీ పాలనలో అధికారులతో సహా కాంగ్రెస్ వారిని కూడా బ్లాక్‌మెయిల్ చేసిన సందర్భాలు వున్నాయని ఆయన అన్నారు.

ఒకవైపు తెలుగుదేశం పార్టీ వారు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతూనే శ్రీ హనుమంతరావు చేస్తున్నాడని చెప్పడం మాత్రం విచిత్రంగా వుందని, తాను బ్లాక్‌మెయిల్ చేసిన సంఘటన ఒక్కటి చెప్పండని శ్రీ చంద్రబాబుని శ్రీ హనుంతరావు సవాలు చేశారు.

శ్రీకాకుళం జిల్లా రాజాంలో గల ప్రభుత్వ కార్యాలయాన్ని తెలుగుదేశం పార్టీవారు స్వాధీనం చేసుకొని ఆ పార్టీ కార్యాలయాన్ని నెలకొలుపుకున్నారని ఇప్పటికి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆ భవనంలో కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని తమ పార్టీ వారు జిల్లా జాయింట్ కలెక్టరుకు ఫిర్యాదు చేసినప్పటికి చర్య తీసుకోలేదని ఒక నెలలోగా ప్రభుత్వ భవనం నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని తొలగించకపోతే తమ పార్టీ ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని ఆయన చెప్పారు.

శ్రీకాకుళం జిల్లాలో బ్లాక్ మార్కెట్‌రు పాల్పడిన అధికారులను పట్టుకొని జాయింట్ కలెక్టరుకు అప్పచెబితే తెలుగుదేశం పార్టీకి చెందిన ఎం.ఎల్.ఎ ఆ అధికారిని విడిపించుకుని వెళ్లాడని, అవినీతికి పాల్పడుతున్న అధికారులకు తెలుగుదేశం పార్టీకి చెందిన వారు ఎందుకు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన ప్రశ్నించారు.

హైదరాబాద్, మార్చి 4: వెనుకబడిన తరగతులకు చెందిన న్యాయశాస్త్ర పట్టభద్రుల శిక్షణలో చేరగోరే వారికి ఇంటర్వ్యూలు వాయిదావేయబడినట్లు వె.బ.త. సంక్షేమ కమీషనర్ ప్రకటించారు. ఈ ఇంటర్వ్యూలు ఈనెల 2నుంచి జరుగవలసివున్నవి.

బ్యాంక్ ఔన్నత్యం బుర్ర కథాగానం

మునగపాక, మార్చి 4 : స్టేట్ బ్యాంకు మునగపాక శాఖ వారి ఆధ్వర్యంలో జూనియర్ నాజర్ శ్రీ రామచంద్రాపురం బాబ్జీ బృందం వారిచే రసజ్ఞులైన ఆహూతుల సమక్షంలో విస్తృత గ్రామీణ ప్రచార పథకంలో భాగంగా అల్లూరి సీతారామరాజు బుర్రకథను నిర్వహించారు. మన్య పోరాటంలో బ్రిటిష్ వారిని ఎంతో ధైర్యసాహసాలతో ఎదురించిన సీతారామరాజు బుర్రకథను రసానుభూతితో కళాకారులు గానం చేశారు. ఈ బృందంలో గాయకుడిగా శ్రీ ఎమ్. బాబ్జీ (జూనియర్ నాజర్) రాజకీయ కథకునిగా హాస్య పాత్రలో శ్రీ వీరయ్య కథకు జీవం పోశారు. మునగపాక మండలంలోనేగాక విశాఖజిల్లాలో ప్రథమ ఆదర్శబ్యాంకుగా గుర్తించబడి బ్రాంచి మేనేజరు శ్రీ పి. ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సేవలు గూర్చి గ్రామీణ ప్రజలకు అర్థమయ్యే పంథాలో కళాకారులు బ్యాంకు ఔన్నత్యాన్ని గ్రామస్థులకు చాటి చెప్పారు.

ఈ సందర్భంగా బుర్రకథ బృందం వారికి ప్రశంసాపత్రాన్ని, మెమోంటోలను అందజేసారు. బ్రాంచి మేనేజరు శ్రీ పి. ఉమామహేశ్వరరావు కార్యక్రమం జయప్రదం చేసినందుకు గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

అధికారుల ప్రవర్తనమారాలి

భీమునిపట్నం, మార్చి 4 : ప్రభుత్వం మారినా అధికారులు ఇంకా "సప్రహొక్కాల" శాసనసభ్యులు చెప్పినట్లు చేస్తున్నారని అధికారులు రాజకీయ నాయకుల అండకాదు ప్రజల అండ వుండేలా ప్రవర్తించాలని, అలా జరగకపోతే సహించేదిలేదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. హనుమంతరావు అన్నారు. పద్మనాభం మండలంలో రెడ్డిపల్లిలో గల శారదా కాన్వెంటు స్కూల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ శిక్షణా శిబిరం ప్రారంభిస్తూ ఆయన ప్రసంగించారు.

గ్రామాల నుండి ఎర్కువ నుండి జనం పట్నాలకు వలసపోతున్నారని అలా జరగకుండా కాంగ్రెస్ కార్యకర్తలు నడుం కట్టాలని పిలుపునిచ్చారు.

గ్రామాలలోవున్న నిరక్షరాస్యులను విద్యావంతులుగా చేయుటకై కార్యకర్తలు నడుము కట్టాలని చెప్పారు. పెత్తందారుల చేతులలో బినామీలుగా ఉన్న భూములు వివరములను వైటకు తీసి ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలని కోరారు.

ఏ అభివృద్ధి కార్యక్రమములు ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించినవి కాదని ప్రభుత్వము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అందరి ప్రజలకు సంబంధించినవి అని అన్నారు. ఈ విషయములో కాంగ్రెస్ కార్యకర్తలు చిత్తశుద్ధితో వ్యవహరించి ప్రభుత్వం చేపట్టె కార్యక్రమాలు అందరికీ అందేలాచూడాలని ఎక్కడైనా అవకతవకలు జరిగితే ప్రభుత్వము దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన రవాణాశాఖ మంత్రి శ్రీ పి.సాంబశివరాజు మాట్లాడుతూ, శిక్షణా శిబిరంలో నేర్చుకున్న విషయాలను తిరిగి గ్రామాలలో కివెళ్లి ప్రచారం చేయాలని చెప్పారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ మాట్లాడుతూ, క్రమశిక్షణగల కార్యకర్తలు, సమర్థవంతులైన నాయకులు ఉన్న పార్టీ మనుగడ సాగించగలుగుతుందని అన్నారు. క్రమశిక్షణ గల కార్యకర్తలను తయారు చేయుటకే ఈ శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

అధోగతిలో అంధుల హాస్టలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4 : నగరంలోని సాలార్‌జంగ్ కాలనీలో ఉన్న అంధుల హాస్టల్ పరిస్థితి దయనీయంగా ఉందని కార్మిక, ఉపాధి కల్పనశాఖ మంత్రి శ్రీ పి. జనార్దనరెడ్డి పేర్కొన్నారు.

శ్రీ జనార్దనరెడ్డి ఆ హాస్టలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ హాస్టలు పరిస్థితి మెరుగుపరచమని, వెంటనే హాస్టలుకు సంబంధించి

ఇరాక్‌పై ఆంక్షలు మండలితీర్మానం

భారత్ గైర్హాజరు

[redacted]

అమెరికా ఇరాక్ ఒప్పందం

దుబాయ్, మార్చి 4: యుద్ధఖైదీలందరిని వెంటనే విడుదల చేసేందుకు ఆదివారంనాడు సమావేశమైన సంకీర్ణ, ఇరాకీ సేనల కమాండర్లు అంగీకరించారు. కాగా యుద్ధాన్ని పూర్తిగా నిలిపివేసేందుకు ఇరాక్ కొన్ని షరతులను పూర్తిచేయవలసి వుంటుందని నిర్దేశిస్తూ ఐక్యరాజ్యసమితి ఎత్రతామండలి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఇరాక్ దక్షిణ ప్రాంతంలోని సఫ్వాన్ నగరంలో సైనిక అధికారులు గంటపాటు జరిపిన సంభాషణలలో ఖైదీల విడుదలకు సంబంధించి అంగీకారం కుదిరింది ఈ ఒప్పందం సుస్థిరమైన శాంతికి దోహదం చేయగలదనే అభిప్రాయాన్ని చర్చల అనంతరం అమెరికా సైనిక దళాల కమాండర్ నార్మన్ షార్జ్‌కాఫ్ చెప్పారు పట్టుబడిన యుద్ధ ఖైదీలను, పౌరులను తక్షణం విడుదల చేయటం, గల్లంతైన సైనికులకు సంబంధించి సమాచారాన్ని అందచేసుకోవటం మందుపాతరలకు సంబంధించిన సమాచారాన్ని తెలియచేయటం కూడా ఈ ఒప్పందంలో భాగమని జనరల్ షార్జ్‌కాఫ్ అన్నారు వాటి నిర్మూలనమాటంగా, అదనపు రికలు లేకుండా, నిర్మాణాత్మక ధోరణిలో ఇరాకీ సైనిక కమాండర్లతో చర్చలు జరిగాయని, షార్జ్ కాఫ్ అన్నారు. అన్ని అంశాలపై ఇరాకీ అధికారులు అంగీకారాన్ని తెలిపారని అన్నారు.

పరస్పర విశ్వాసానికి సంకేతనగా లాంఛన ప్రాయంగా యుద్ధఖైదీలు మార్పిడి తక్షణం జరుగుతుందని జనరల్ షార్జ్‌కాఫ్ అన్నారు. అయితే ఇందులు సంబంధించిన అన్ని వివరాలను అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ రూపొందిస్తుంది ఖైదీల మార్పిడి ఆదేశాలు, సమయానికి సంబంధించిన వివరాలు రూపొందించిన వెంటనే యుద్ధఖైదీల కార్యక్రమం పూర్తవుతుంది. ఉపయక్షాల సైన్యాలకు ఇంకా ప్రాణం నష్టం జరగకుండా చూసేందుకు గాను సంకీర్ణ, ఇరాకీ సేనలు మర్దనలకు దిగకుండా తగు చర్యలను తీసుకుంటారు. కువైట్‌లోను, అంతర్జాతీయ జలాలలోను ఏర్పాటుచేసిన మందుపాతర్ల సమాచారాన్ని సంకీర్ణ సేనలకు ఇరాక్ అందచేసిందని అమెరికా సైనిక కమాండర్ చెప్పారు. ప్రస్తుతం ఇరాకీ భూభాగాన్ని ఆక్రమించుకున్న సంకీర్ణ సేనల ఉపసంహరణ పూర్తయ్యేంతవరకు ఎటువంటి కాల్పులు విరమణ ఒప్పందంపైనా సంతకాలు సాధ్యం కాదని ఇరాక్‌కు తెలియచేశామని ఆయనన్నారు. శాంతిని సాధించే విషయంలో సగౌరవమైన పురోగతిని సాధించగలిగాం ఇది దోరణి కొనసాగినట్లయితే సుస్థిర శాంతిని సాధించగలమని జనరల్ అన్నారు. రెండవ దఫా చర్చలు అవసరం లేదని ఈ రోజు జరిగిన చర్చల ధోరణిని బట్టి భావిస్తున్నానని చెప్పారు. అవసరమైతే రెండవ దఫా చర్చలు జరగగలవన్నారు యుద్ధంలో గల్లంతయిన సంకీర్ణ సైనికుల పేర్ల వివరాలను ఇరాక్‌కు తెలియచేశామన్నారు మొత్తం 56 మంది సైనికులు కనిపించటంలేదని అందులో 35 మంది అమెరికన్‌లు కాగా పదిమంది బ్రిటన్‌కు చెందిన వారు, పదిమంది సౌదీ అరేబియాకు చెందిన వారని జనరల్ షార్జ్‌కాఫ్ అన్నారు. కాగా ఇరాకీ అధీనంలో 13 మంది సంకీర్ణ సైనికులు యుద్ధఖైదీలుగా ఉన్నారు.

భద్రతామండలిలో తీర్మానం

'యుద్ధ నష్టాలను ఇరాక్ భరించాలని, ఖైదీలను విడుదల చేయాలని, స్కడ్ క్షిపణి దాడులను నిలిపివేయాలని ఇరాక్‌ను నిర్దేశించే అమెరికా తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితిలో భద్రతామండలి ఆమోదించింది. అయితే తీర్మానంలో అధికారికంగా కాల్పుల విరమణను ప్రకటించలేదు అంతేగాక ఇరాక్ నుండి సంకీర్ణ సేనలు ఉపసంహరించుకొనాలని కూడ కోరలేదు. ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు తెలియచేయలేదు.

ఈ తీర్మానానికి వ్యతిరేకంగా క్యూబా ఓటు చేయగా భారత్, చైనా, ఎమెన్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేదు. సోవియెట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియం, జైరీ, రుమేనియాలు కలిసి ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా ఆస్ట్రియా, ఈక్వెడార్, జింబాబ్వే, ఐవరీకోస్ట్‌లు ఓటు చేశాయి. పరస్పర అవిశ్వాసానికి, వేధింపులకు ఇది సమయం కాదని చర్చ సందర్భంగా భారత ప్రతినిధి శ్రీ బన్సారీఘారేఖాన్ చెప్పారు. అమెరికా తీర్మానంపై క్యూబా మొత్తం 18 సవరణలు ప్రతిపాదించి ఓటింగ్‌ను కోరింది. ఇరాక్‌కు మందులు, ఆహారపదార్థాలు, నీరు, ఇంధనం, సరఫరాలపై ఆంక్షలను తొలగించాలని కోరుతూ భారత అధికారి ఒక ప్రతిపాదన చేశారు. అయితే ఈ ప్రతిపాదనను చర్చకు ఇంకా స్వీకరించలేదు.

బందరులో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి.

తమిళ తీవ్రవాదులే కారణం

కొలంబో, మార్చి 4: శ్రీలంక రక్షణమంత్రి రంజన్ విజేరత్నే మృతికి కారణమైన కారుబాంబు పేలుడు ఘటనకు సంబంధించి 43 మంది తమిళులను అరెస్టుచేసినట్లు పోలీసు అధికారి తెలియచేశారు. శనివారం జరిగిన పేలుడులో విజేరత్నేతోబాటు మరో 36 మంది చనిపోయారు.

ఈ హత్య ఘటన అనంతరం పోలీసులు పెద్ద యెత్తున గాలింపు చర్యలను ప్రారంభించి తమిళ యువకులను నిర్బంధంలోకి తీసుకున్నట్లు పోలీసు అధికారి చెప్పారు. ఆ పేలుడు ఘటనలకు తమిళ ఈలం లిబరేషన్ టైగర్స్ (యల్.టి.టి.ఇ.) కారణమా లేక ఇతర గ్రూపులు కారణమా అనే విషయం ఇంకా నిర్ధారణ కాలేదని చెప్పారు. ఎటువంటి అభిప్రాయానికి ముందుగా రాకుండా దర్యాప్తు చేస్తున్నామని అధికారి అన్నారు. రిమోట్ కంట్రోలు ద్వారా కారుబాంబు పేలుడును నిర్వహించారు.

పేలుడులో గాయపడిన ఒక వ్యక్తి ఆస్పత్రిలో శనివారం రాత్రి చనిపోయారు. ఇంకా మరికొందరు మృత్యువుతో పోరాడుతున్నారని పోలీసు అధికారులు అన్నారు.

ఇదిలావుండగా అధ్యక్షులు రణసింఘె ప్రేమదాస క్యాండి బహిరంగ సభలో మాట్లాడుతూ దేశ ఐక్యతకూ పాడేందుకు తన ప్రయత్నాలను కొనసాగించగలనని ప్రకటించారు. విజేరత్నేను హత్య చేయటంద్వారా దేశ సమగ్రతను దెబ్బతీయవచ్చునని ఎవరైనా భావిస్తే పొరపాటే కాగలదని ప్రేమదాస చెప్పారు.

ముఖ్యమంత్రిప్రకటనతో ట్యూషన్లకు బ్రేక్

గుంటూరు మార్చి 4:(నవవార్త) : పెద్దమొత్తాల్లో జీతాలు పొందే లెక్చరర్లు ట్యూషన్లు చెబితే చర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రి విజయవాడలో తీవ్ర హెచ్చరికలు చేయటంతో విద్యారంగంకు ప్రధాన కేంద్రమైన గుంటూరులో ట్యూషన్లు చెప్పే అధ్యాపక వర్గాల్లో సంచలనం కలిగించినట్లయింది.

ఆదివారం ఉదయం నుండి గుంటూరులో ప్రతిచోటా ఇదే చర్చనీయాంశంగా తయారైంది. తె.దే. పాయాంలో ట్యూషన్లపై దాడులు జరగటం, కేసులు నమోదు చేయటం జరిగింది. అప్పటి నుండి నేటివరకు యథేచ్ఛగా నడిపిస్తున్న లెక్చరర్స్ పెద్ద సంఖ్యలో బాహాటంగానే ట్యూషన్స్ చెప్పకొంటూ మిని కాలేజీలను నిర్వహిస్తున్నారు.

ముఖ్యమంత్రి హెచ్చరిక ఫలితంగా నేడు కొంతమంది లెక్చరర్స్ అర్ధాంతరంగా తాత్కాలికంగా ట్యూషన్లు నిలిపివేశారని తెలిసింది. మరికొందరు తమ ఇళ్లనుండి వేరేచోటికి తరలిస్తున్నారు.

ఏడాదిపాటు పాలిటెక్నిక్, లేదా ఎం.సెట్ కోచింగ్ నిర్వహించే లెక్చరర్స్ గుంటూరులో అధిక సంఖ్యాకులు ఉన్నారు. పేరొందిన కళాశాలల లెక్చరర్స్ ఎం.సెట్, పాలిటెక్నిక్ కోచింగ్‌లకు 40 రోజుల శిక్షణకు వేలు ట్యుటోరియల్ కళాశాలవద్ద గంటకు 10 వేలు సైన పుచ్చుకుంటున్న సందర్భాలున్నాయి. శిక్షణ నిమిత్తం లెక్చరర్స్ విద్యార్థులనుండి ముందుగానే ఫీజులు తీసుకున్నారు. సరిగ్గా పరీక్షల సమయంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటనతో విద్యార్థులు తల్లడిల్లిపోతున్నారు. నిజంగా ట్యూషన్స్ నిషేధిస్తే తమగతేమి కానున్నదో నంటున్నారు.

ప్రత్యేక కోచింగ్‌లే కాకుండా, డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తమతకు కాలేజీ లెక్చరర్స్ ఇళ్లవద్దనే ముఖ్య సబ్జక్టులలో శిక్షణ పొందుతున్నారు. కొందరు లెక్చరర్స్ గంటల ప్రాతిపదికపై నిత్యం వందలాది విద్యార్థులకు ట్యూషన్స్ చెబుతున్నారు. కొందరు లెక్చరర్స్ తమ కళాశాలలకు దీర్ఘకాలిక సెలవుపెట్టి మరీ ట్యూషన్స్ చెప్పకొంటున్నారు. ఈ విషయం మరీ బాధాకరం. సెలవు పెట్టినవారి పోస్టులను సకాలంలో భర్తీ చేయకపోవటంతో ట్యూషన్స్ లేని విద్యార్థులు తల్లడిల్లిపోతున్నారు.

ఇదిలా ఉండగా ట్యూషన్స్ కొసాగేట్లు చూసేందుకు ముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ల వద్దకు రాయబారాలు నడపాలని కొందరు లెక్చరర్స్ సమాలోచనలు జరుపుతున్నారు.

శాశ్వత అభివృద్ధిపథకాలకు రు.150కోట్లు

మచిలీపట్నం, మార్చి 4: (నవవార్త) : కృష్ణాజిల్లాలో 150 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ శాశ్వత అభివృద్ధి పథకాలను చేపట్టనున్నట్లుగాను, 1994 సంవత్సరం నాటికల్లా ఈ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని నిర్ణయించినట్లుగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి తెలిపారు. ఆదివారం ఇక్కడికి సమీపంలో రుద్రవరం గ్రామంలో రు. 285 లక్షల అంచనాతో చేపట్టనున్న సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకానికి ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ పంచాయితీ రాజ్ శాఖ వివిధ అభివృద్ధి పథకాలకు 25 కోట్ల 56 లక్షలు ఖర్చుచేస్తున్నట్లుగాను, మత్స్య కార్మికుల సంక్షేమానికి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లుగా తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసం ఖర్చుచేస్తున్న సొమ్ముకు మధ్యదళారీలు అడ్డుపడకుండా చూడాలని, ప్రజలకు న్యాయం చేయటంలో అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని, నెను ఇప్పుడు వేసిన పునాదిరాళ్లు కార్యక్రమం రూపు దిద్దుకొని త్వరితగతిన పూర్తికావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల స్కీములు మూలపడుతున్నాయని, ఏదైనా ఎస్టిమేట్ కమిటీ వచ్చి రెండు సంవత్సరాలలో పూర్తికావలసిన ఈ కార్యక్రమాన్ని మేము ఒక సంవత్సర కాలంలో పూర్తిచేస్తాం అని అంటే ప్రభుత్వం వీరికి పనులు ఇవ్వటానికి సిద్ధంగా వుందని, దీనివలన కోటి రూపాయలు మిగిలినట్లుగా భావిస్తామని అన్నారు. హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో రైతులు విద్యుత్ కోత గురించి అడిగారని, తమకు 18 గంటలపాటు విద్యుత్ కావాలని కోరారని, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం చెరుకువున్న ప్రాంతాలలో రోజుకు 15 గంటలపాటు విద్యుత్‌ను ఇవ్వమని చెప్పానని, పగలు 8 గంటలు, రాత్రి 7 గంటలు చొప్పున 15 గంటలపాటు విద్యుత్ రైతాంగానికి ఇస్తామని అన్నారు. నిరుపయోగంగా ఈ తీర ప్రాంతంలోని ఉప్పునీటిలో రొయ్యల చెంపకం ఎంతో ఉపయోగంగా ఉంటుందని, దీనికోసమై రెండు మూడు రోజులలో ఉప్పునీటి కయ్యల భూముల విధానాన్ని ప్రభుత్వం ప్రకటించనున్నట్లుగా ఈ సందర్భంగా తెలిపారు. దీని నిమిత్తమై తైవాన్ టెక్నాలజీని దిగుమతి చేసుకొని మన రాష్ట్రంలోకూడా చేపల, రొయ్యల పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తీర ప్రాంతంలో తుపాన్‌కు గురైన గ్రామాలకు మంచినీటి సౌకర్యం నిమిత్తమై ఒక కోటి రూపాయలు విడుదల చేస్తున్నట్లు, ఈ వ్యయంతో మంచినీటిని ట్యాంకర్లద్వారా సరఫరా చేస్తారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఈ సభకు స్థానిక శాసనసభ్యుడు శ్రీ పేర్ని కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ పాలడుగు వెంకట్రావు, పార్లమెంటు సభ్యులు శ్రీ కావూరి సాంబశివరావు, శ్రీమతి చెన్నుపాటి విద్య, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, ఫిప్ ఫిప్ శ్రీమతి రాజకుమారి, బందరు మండలాధ్యక్షులు శ్రీ చిలంకుర్తి వీరాస్వామి, జిల్లా కాంగ్రెస్(ఐ) అధ్యక్షులు శ్రీ చనుమోలు వెంకట్రావు, పలువురు శాసనసభ్యులు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి

విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

ప్రపంచ బ్యాంకు రుణసహాయంతో మచిలీపట్నంలో 4 కోట్ల రూపాయల ఖర్చుతో నెలకొల్పనున్న 132 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు

గత తెలుగుదేశం ప్రభుత్వం జరిపిన అస్తవ్యస్త నిర్ణయాల వలన ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసే స్థితి నుండి మన రాష్ట్రం విద్యుత్ కొరతకు దిగజారిపోయే పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి శంఖుస్థాపన అనంతరం జరిగిన సభలో అన్నారు. ప్రస్తుత విద్యుత్ సమస్యను ఎదుర్కొనేందుకు ఎన్.టి.పి.సి.లో గల నిల్వలనుండి 15 శాతం విద్యుత్‌ను రాష్ట్రానికి ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరటం జరిగిందని, అలాగే ఒరిస్సాలోని తాల్చేరు నుండి థర్మల్ విద్యుత్ స్టేషన్‌లకు కావలసిన బొగ్గును సరఫరా చేసేందుకు వ్యాగన్లను సమకూర్చవలసిందిగా రైల్వేశాఖను కోరటం జరిగిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. ఈ సభకు స్థానిక శాసనసభ్యుడు శ్రీ పేర్ని కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్యమంత్రితో పాటు పౌరసరఫరాల శాఖామంత్రి శ్రీ పాలడుగు వెంకట్రావు, పార్లమెంటు సభ్యులు శ్రీ కావూరి సాంబశివరావు, శ్రీమతి చెన్నుపాటి విద్య, జిల్లా కలెక్టర్ శ్రీ రాజీవ్ శర్మ, శాసనసభ్యులు శ్రీ వేదవ్యాస్, శ్రీ పి. వెంకటేశ్వరరావు, శ్రీ రత్నకుమారి, శ్రీ రత్నబోస్ తదితరులు కూడా పాల్గొన్నారు.

రత్నకుమారి మాట నిలబెట్టుకోలేదు

మంటాడ, మార్చి 4: స్వర్గీయ వంగవీటి మోహనరంగా హత్యకేసు దర్యాప్తు నెలాఖరుకల్లా సి.బి.ఐ.కి సిఫారసు చేయకపోతే శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని శ్రీమతి రత్నకుమారి రెండు నెలలు క్రిందట ప్రకటించారు. రోజులు గడిచినప్పటికీ ఎం.ఎల్.ఎ. పదవికి రాజీనామా చేయకపోగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చెప్పిన మాటలను మర్చిపోయి పదవి కోసం ముఖ్యమంత్రికి భజన చేయడం వెనుక రహస్యమేమిటో రత్నకుమారి బహిరంగంగా చెప్పాలి.

రత్నకుమారికి ఏదో ఒక పదవి ఇచ్చి రంగా హత్యకేసు గురించి పట్టించుకోకపోయినా ఫరవాలేదని ముఖ్యమంత్రి అనుకుంటే కోస్తా జిల్లాలలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసిన పరిస్థితి ప్రభుత్వానికి ఎదురుఅవుతుంది. తప్పదు రాజకీయాలు నడిపే అవకాశ కులతత్వవాదులు కొందరు రంగా హత్యకేసు నీరు కార్చేటందుకు ప్రయత్నాలు చేస్తున్నారు అలాంటి వారినికి అడ్డుకొని రంగా హత్యకేసు దర్యాప్తు జరిపించేవరకు పదవి పట్టేది లేదని శ్రీ వంగవీటి మోహనరంగా హత్య కేసులో ప్రధాన సాక్షి, ఫిర్యాది అయిన శ్రీ రాజనాల శివాజీ నేడిచట ఒక పత్రికా ప్రకటనలో తెలియచర్చినారు.

ప్రభుత్వానికి మరింత గడువు

శ్రీనగర్, మార్చి 4:: నేషనల్ కాన్ఫరెన్స్ పార్లమెంట్ సభ్యుడు ప్రొఫెసర్ సైఫుద్దీన్ సోజ్ కుమార్తె శ్రీమతి నాహిద్‌ను అపహరించిన జె.కె.ఎల్.ఎఫ్.ఎఫ్. సంస్థ తాను ప్రభుత్వానికిచ్చిన గడువును పొడిగించాలనే నిర్ణయానికి వచ్చింది.

ఇది ఇలా వుండగా శ్రీమతి నాహిద్ అపహరణకుపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకోవటం ద్వారా భద్రతాదళ సిబ్బంది పెద్ద విజయం సాధించారు. భద్రతాదళ సిబ్బంది ఆ వాహనం డ్రైవర్‌ను, కండక్టర్‌ను అరెస్టు చేశారు. జైలులో వున్న ఐదుగురు ఉగ్రవాదులను సోమవారం ఉదయం 9 గంటలకల్లా విడుదల చేయకపోతే శ్రీమతి నాహిద్‌ను హతమారుస్తామని విషేధానికి గురైన జె.కె.ఎన్.ఎల్.ఎఫ్. గత రాత్రి బెదిరించింది.

ఇదిలా వుండగా గత రాత్రి నుండి కాశ్మీర్‌లోయలో జరిగిన వివిధ సంఘటనల్లో ఒక వ్యక్తి మరణించాడు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ పి.ఎల్. హరయా గృహాన్ని ప్రేల్చివేసేందుకు ఉగ్రవాదులు యత్నించారు. నల్గురు వ్యవసాయదారులను కిడ్నాప్ చేశారు భద్రతాదళ సిబ్బంది ఏడుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు.

శ్రీమతి నాహిద్ విడుదలకు అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. త్వరలో తమకు ఏదో ఒకటి

జె.కె.ఎన్.ఎల్.ఎఫ్. నిర్ణయం

జరుగుతుందని ఆశిస్తున్నట్లు ప్రొఫెసర్ సైఫుద్దీన్‌సోజ్ విలేకరులకు తెలిపారు. తాను సురక్షితంగానే వున్నట్లు శ్రీమతి నాహిద్ తల్లిదండ్రులకు ఒక లేఖ వ్రాసింది.

జె.కె.ఎల్.ఎఫ్., కొందరు గౌరవనీయులైన పౌరులు చేసిన విజ్ఞప్తి మేరకు సోమవారం ఉదయం పరిస్థితిని సమీక్షించి ప్రభుత్వానికిచ్చిన గడువును పెంచగలమని జె.కె.ఎస్. ఎల్.ఎఫ్. పేర్కొన్నది.

ఇదిలా వుండగా జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలను అరికట్టి శాంతిని, ప్రశాంతతను పునరుద్ధరించే నిమిత్తం కేంద్రం కొన్ని తెరచాటు యత్నాలను ప్రారంభించినట్లు తెలుస్తోంది.

ఈ యత్నాల్లో భాగంగా ప్రధాని చంద్రశేఖర్ కాశ్మీర్ ఖైదీలను రాజకీయ ఖైదీలుగా ప్రకటించి వారికి కొన్ని సౌకర్యాలను కల్గించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఇదిలా వుండగా నిషేధానికి గురైన ఉగ్రవాద సంస్థలు జె.కె.ఎల్.ఎఫ్., జమాత్-ఇ-ఇస్లామీలు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని జె.కె.ఎన్.ఎల్.ఎఫ్.కు విజ్ఞప్తి చేశాయి. జె.కె.ఎల్.ఎఫ్. డిప్యూటీ చీఫ్ కమాండర్‌గా చెప్పుకుంటున్న నూర్ మహ్మద్ ఒక ప్రకటన చేస్తూ, ఉగ్రవాదుల డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించేందుకు గడువు పొడిగించాలని దానిని కోరాడు. ఈ విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యకు తలపెట్టినా, ఉగ్రవాదులందరినీ, ముఖ్యంగా జె.కె.ఎన్.ఎల్.ఎఫ్.ను ప్రభుత్వం అవమానించడానికి అవకాశం ఇచ్చినట్లవుతుందని అతను పేర్కొన్నాడు శ్రీమతి నాహిదాను కిడ్నాప్ చేయడంవల్ల జమాత్-ఇ ఇస్లామీ ఆందోళన వ్యక్తం చేసింది. ఆమెకు ఎటువంటి హాని తలపెట్టకుండా వెంటనే విడిచిపెట్టాలని అది కిడ్నాపర్లకు విజ్ఞప్తి చేసింది.

కాగా మిగతా ఉగ్రవాద సంస్థలు ఈ వ్యవహారంపై నెదవి విప్పడంలేదు కాశ్మీర్ సమస్యకు వ్యతిరేకంగా తాను పనిచేయడంలేదన్న ప్రొఫెసర్ సోజ్ ప్రకటనను హిజ్‌బుల్ ముజాహిద్దీన్ సంస్థ విమర్శించింది.

కాశ్మీర్ లోయలో ప్రస్తుత ఉద్యమాన్ని ఆయన వ్యతిరేకిస్తున్నారని అది ఆరోపించింది.

ముఖ్యమంత్రికి మొర

బందరు, మార్చి 4: (నవవార్త): స్థానిక సమస్యలతోపాటు పరిసర ప్రాంతాలకు చెంది చాలాకాలంగా అపరిష్కృతంగా వుండిపోయిన సమస్యలను వివరిస్తూ కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ గుడిసేవ సత్యనారాయణ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమిల్లి జనార్దనరెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

దీనిలో గోల్డు కవరింగ్ కార్మికులు, బందరు దేవు అభివృద్ధి, కృష్ణాపదిపైరైలు దోడ్డువంతెన, కరగ్రహారం కాలువ, మొదలగు సమస్యల గూర్చి ప్రస్తావించారు.

నాహిద్ కిడ్నాప్ వ్యాన్ పట్టివేత

శ్రీనగర్, మార్చి 4: : నేషనల్ కాన్ఫరెన్స్ పార్లమెంట్ సభ్యుడు ప్రొఫెసర్ సైఫుద్దీన్ సోజ్ కుమార్తె శ్రీమతి నాహిద్ ఇంతియాజ్ కిడ్నాప్‌కు దుండగులు ఉపయోగించిన మెటాడోర్ వ్యానును భద్రతాదళ సిబ్బంది నేడు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర డి. జి. పి. శ్రీ జె. ఎన్. పన్సేనా విలేకరులకు ఈసంగతి తెలిపారు. నగర శివార్లలో ఆ ఆకుపచ్చ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరించారు డ్రైవర్‌నూ, అతని సహచరులను నిర్బంధంలోకి తీసుకొని ప్రశ్నిస్తున్నామన్నారు. శ్రీమతి నాహిద్ జాడ కనుగొనే నిమిత్తం అనుమానంగా వున్న అన్ని ఉగ్రవాద స్థావరాలపై భద్రతాదళ సిబ్బంది గత 100 గంటలుగా నిర్విరామంగా దాడులు నిర్వహిస్తూనే వున్నారు. తీవ్ర ప్రయత్నం మీద భద్రతాదళ సిబ్బంది ఉగ్రవాదులు ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

లారీ-స్కూటర్ ఢీ: ఒకని మృతి

పామర్రు, మార్చి 4: (నవవార్త): ఇక్కడికి 5 కిలోమీటర్ల దూరంలోని గాంధీ ఆశ్రమం వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు మృతిచెందగా మరో వ్యక్తి అపస్మారక స్థితిలో వున్నాడు.

పోలీసులు కథనం ప్రకారం పామర్రు నుండి గుడివాడ వెళుతున్న స్కూటర్‌ను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనటంతో స్కూటర్ నడుపుతున్న కె. దుర్గారావు (25) అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా స్కూటర్ వెనుక కూర్చున్న శ్రీరామమూర్తి (44) అపస్మారకస్థితిలో వుండగా ఆయనను మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిరువురు బందరుకు చెందిన వ్యాపారస్థులు. పామర్రు ఎస్.ఐ. శ్రీ డి. శివరామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్.టి.పి.సి. నుండి విద్యుత్ ఇవ్వండి

మచిలీపట్నం, మార్చి 4;: : రాష్ట్రంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న విద్యుత్ కొరతను అధిగమించడానికి నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్.టి. పి.సి.) నుండి 15 శాతం విద్యుత్‌ను కేటాయించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి కేంద్రాన్ని కోరారు.

సామాజిక న్యాయంకోసం సమైక్య పోరాటం

నగీనా (హర్యానా), మార్చి 4: సామాజిక న్యాయం, సమానత సాధించేందుకు, అధికారంలో పాలుపంచుకునేందుకు గాను వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలు, వ్యవసాయదారులు, అణగద్రొక్కబడిన వర్గాలు కలిసికట్టుగా పోరాడాలని జనతాదళ్ అగ్రనాయకులు ఆదివారం పిలుపు నిచ్చారు. గుర్గాన్ జిల్లాకు చెందిన నగీనాలో ఆదివారం జరిగిన బ్రహ్మాండమైన ర్యాలీలో వలువురు జనతాదళ్ అగ్రనాయకులు ప్రసంగించారు. ప్రజలను కుల, మతాల ప్రాతిపదికపై విభజించాలని యత్నించిన వారికి తగినవిధంగా బుద్ధి చెప్పాలని జనతాదళ్ నేతలు ప్రజల్ని కోరారు. శ్రీయుతులు వి.పి.సింగ్, పార్టీ అధ్యక్షుడు శ్రీ చౌమ్మయ్, అజిత్‌సింగ్, రామ్‌విలాస్ పాశ్వాన్, శరద్‌యాదవ్, నాథూరామ్ మీర్డా, ముస్తీమహ్మద్ నయీద్, వలువురు హర్యానా మాజీ మంత్రులు ఈ ర్యాలీనుద్దేశించి ప్రసంగించారు.

అయోధ్యలోని బాబ్రీ మసీదును కాపాడేందుకే తమ ప్రభుత్వాన్ని త్యాగం చేశామని శ్రీ వి. పి. సింగ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. మతత్వాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని బి.జె.పి. ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు. మండల్ కమిషన్ సిఫార్సుల అమలుకు తమ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. అగ్ర వర్గాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉద్యోగాల్లో 5 నుండి 10 శాతం వరకు రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధంగా వున్నామన్నారు. తాను ప్రధానిగా వున్న సమయంలో అమెరికా యుద్ధ విమానాలకు ఇంధనం సమకూర్చేందుకు తిరస్కరించామన్నారు. గల్ఫ్ నుండి అమెరికా దళాలను నాధ్యమైనంత త్వరలో ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాని పదవి నుండి వైదొలగిన అనంతరం శ్రీ వి.పి. సింగ్ హర్యానాలో పర్యటించడం ఇదే ప్రథమం. ప్రజలు తీర్పు ఇవ్వవలసిన సమయం దగ్గర పడుతున్నందున వారు అధికార వ్యామోహం గల్గిన రాజకీయ నేతలకు తగిన గుణపాఠం చెప్పాలని శ్రీ వి. పి. సింగ్ కోరారు. కాంగ్రెస్ (ఐ), బి.జె.పి., జనతాదళ్ (ఎస్) పార్టీలను ఆయన దుయ్యబట్టారు. ఈ ర్యాలీలో జనతాదళ్ తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిందని చెప్పవచ్చు.

పోలీసుల మీసాలకు అవార్డులు

మచిలీపట్నం, మార్చి 4: (నవవార్త) :పోలీసులు మీసాలు పెంచాలని, పెంచిన మీసాలను బట్టి వారికి అవార్డులు ఇవ్వటం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి నవ్వుల మధ్య అన్నారు. ఆదివారం నాడిక్కడ పోలీసు గృహనిర్మాణదాయానికి శంఖుస్థాపన చేసి తర్వాత జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. సరియైన వ్యాయామంలేక పోలీసులకు అంగస్థౌష్ఠవం వుండటంలేదని, వెంటనే వ్యాయామాలు కొనసాగించి పోలీసులుపొట్టు తగ్గించుకోవాలని అన్నారు. పోలీసు సంక్షేమ కోష్ట రూపాయలు 10 లక్షల నుంచి రు. 50 లక్షలకు పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు.

సింధుశాఖలో అమెరికా సైన్యాలు

ఐక్యరాజ్యసమితి, మార్చి 4: : నర్షియా-సింధుశాఖ ప్రాంతంలో అమెరికా మిత్రపక్షాలకు అండగా వుండేందుకు కువైట్‌పై ఇరాక్ దాడి వాటికన్న పొచ్చుసంఖ్యలో సైన్యాలను ఉంచాలని అమెరికా భావిస్తున్నట్ల

మినీ స్కర్ట్‌లపై చైనీస్ యువతుల మోజు

బీజింగ్, మార్చి 4: కొత్త వింత పాతరోత అన్న సామెత ఊరికేపోలేదు. [illegible]తున్న పాశ్చాత్య ప్రభావం చైనా యువతులపై కూడా పడింది. వీరు విదేశీ సినిమాలు చూసి, తమ నగరాల్లో నివసిస్తున్న విదేశీ మహిళల ఫ్యాషన్లు చూసి తాము కూడా అలా వుండాలని మోజు పడుతున్నారట!.

దీని ఫలితంగానే చైనీస్ మహిళలు చాలా మంది ఇటీవలి కాలంలో తమ సంప్రదాయా దుస్తులకు 'గుడ్'పై చెప్పి మినీ స్కర్ట్‌లు, నైలాన్ స్టాకింగ్స్ వేసుకుంటున్నారు. ఎముకలు కొరికే చలికాలంలో కూడా వీరు ఇలా మినీస్కర్టులు ధరించి వీధుల్లో తిరుగుతున్నారు. పదహారేళ్ల ప్రాయపు యువతులు ఇలా కొత్త మోజులపై ఆశపడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. వీరేకాదు మధ్య వయస్కులైన మహిళల్లో కూడా ఈ ఫ్యాషన్ పిచ్చి బాగా పట్టుకుంది. సాధారణంగా చలికాలంలో చేనుకోసే మినీస్కర్ట్‌లంటే వీరుకూడా వ్యామోహం పడుతున్నారు. తాము అందంగా కనిపించాలంటే ఇలాంటి ఫ్యాషన్లు అనుసరించక తప్పదని వీరు భావిస్తున్నారు.

'వీరి ఫ్యాషన్ల నరదా సమాజంలో కొత్త సమస్యలు తెచ్చిపెడుతోంది. అనలు ముప్పులు ఉపయోగం ఏమిటో ఆ అలంకారం శీతోష్ణ పరిస్థితులనుంచి రక్షణ, మానమర్యాదలు కాపాడుకోవడం. అన్నవికాగా ఈ ఫ్యాషన్లు ఇందుకు విరుద్ధంగా వుంటున్నాయి. స్త్రీలు వాతావరణం నుంచి రక్షణ కన్నా తమ అందాన్ని ప్రదర్శించుకోవానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది.' అని ప్యాంగ్పై పోకస్ పత్రిక వ్యాఖ్యానించింది.

అయితే చాలా మంది యువతులు ఈ అభిప్రాయంతో విభేదిస్తున్నారు. [illegible]డి కంటే ఎక్కువ చలిగా వుంటే జపాన్‌లో యువతులు మినీస్కర్ట్‌లు వేసుకు తిరుగుతుండగా లేని అభ్యంతరం మాకెందుకు? అని వారు ప్రశ్నిస్తున్నారు.

నావికునిరక్షించినతాబేలు

చిటగాంగ్, మార్చి : ఇది ఒక తాబేలు కథ. సముద్రంలో ప్రమాదవశాత్తు పడిపోయిన ఒక నావికుని రక్షించిన తాబేలు కథ. దక్షిణ కొరియాకు చెందిన ఒక నావికుడు ప్రమాదవశాత్తు తాను ప్రయాణం చేస్తున్న నౌక నుంచి జారి సముద్రంలో పడ్డాడు. అదృష్టవశాత్తు అక్కడ ఓ సముద్రపు తాబేలు కనిపించిందతనికి. దానిని ఆసరాగా పట్టుకొని వ్రేలాడాడు. ఆరుగంటల పేపు అలా వేలాడగా చివరకు అతడిని చూసిన నావికులు పైకిలాగి అతని ప్రాణాలు కాపాడారు.

లిమకాంగ్‌యున్ అనే 28ఏళ్ల నావికుడు ఈసంఘటనను గురించి ఇలా తెలిపాడు

"ఫిబ్రవరి 22న దక్షిణ కొరియా నౌక 'మేస్టార్' డెక్‌పై నుంచి జారి చిటగాంగ్‌కు దక్షిణంగా 130 కి.మీటర్ల దూరంలో బంగాళాఖాతంలో పడ్డాను. అదృష్టవశాత్తు అక్కడ సముద్రపు తాబేలు కనిపించింది. దాని వీపుపైన ఎక్కాను. ఆ తాబేలు చాలా స్నేహభావంతో వుంది. నన్నేమీ చేయలేదు. తాబేలు మెడగట్టిగా పట్టుకొని దాని వీపుమీద స్వారీ చేస్తే అది అలా సముద్రంలో తేలుతూ వుంటుందని పుస్తకాల్లో చదివాను" అని ఆ నావికుడు చెప్పాడు

ఆ నావికుడు సముద్రంలో పడిపోయిన ఆరుగంటలకు తోటి నావికులు అతడిని చూసి తాబేలుతోనవో అతడిని క్రేన్ సహాయంతో నౌక మీదకు లాగారు. ఆ తాబేలుకు మంచి మాంసాహారం, ఆరటిపళ్లు పెట్టి ఆ తర్వాత నెమ్మదిగా దానిని మళ్లీ సముద్రంలో వొదలిడిచారు.

1500 థియేటర్ల బంద్ తాత్కాలికవేత నిర్ణయం

[illegible] అక్టోబర్ అంత్యే

కొచ్చిన్, మార్చి 4: ఇతర రాష్ట్రాల్లో అనుమతిస్తున్నట్లు కేరళలో కూడా సర్కస్ చిత్రాలకు అధికారులు అనుమతించవలసిందుకు నిరసనగా రాష్ట్ర సినీ ఎగ్జిబిటర్ల సంఘం పిలుపుపై ఈనెల 7 నుంచి కేరళలోని 1500కు పైగా సినిమా థియేటర్లను నిరవధికంగా మూసివేయనున్నారు.

ఈ సమస్య పరిష్కారానికి చర్చలు జరపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎగ్జిబిటర్ల సంఘం కోరింది. థియేటర్ల మూసివేత నిర్ణయం కనక అమలులోకి వస్తే సమ్మె రూపేణా రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయం పడిపోతుంది.

మార్కెట్ కమిటీవారి బహిరంగవేలంప్రారంభం

నెల్లూరు, మార్చి 4 (నవవార్త): స్థానిక నరుకూరు రోడ్డులో గల మార్కెట్ యార్డులో ఈనెల 5వ తేదీ నుండి చేరుశనగకాయలు, పప్పు దినుసులు, క్రయ, విక్రయ కేంద్రాలు ప్రారంభిస్తున్న సందర్భంగా జరిగే రైతుల, వ్యాపారుల సమావేశాన్ని నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ జె.కె. రెడ్డి ప్రారంభిస్తారని మార్కెటింగ్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బారావు, స్పెషల్ గ్రేడ్ సెక్రెటరీ శ్రీ జి వెంకరామిరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి నెల్లూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ తాళ్లపాక రమేష్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. 5వ తేదీ నుంచి బహిరంగ వేలం ప్రారంభం కాగా 11వ తేదీ పినలు, మినుములు క్రయ, విక్రయాలు బహిరంగవేలం ద్వారా జరుగుతాయని తెలియజేశారు. రైతులు, వ్యాపారులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

సత్యవోలులో రైతు శిక్షణా శిబిరం

గిద్దలూరు, మార్చి 4 (నవవార్త): భూసార పరిరక్షణలు చేసుకుంటే భూమిలో గల నత్రజని, భాస్వరము, పోటాష్‌లు ఉన్న శాతాన్ని కనుగొని ఆ భూమిలో వేయు పంటలు నిర్దారించుకొని పంట వేసుకుంటే పంట దిగుబడుల్లు నివారింపబడుతుంటాయని, కంపోస్టు ఎరువులవలన భూమిపై సాగుకు అనుకూలంగా తయారు చేసుకొనవచ్చునని నత్రజని, భాస్వరము, పొటాష్, జింకు లోపాలవలసిన విధానాలు గురించి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ అమరారెడ్డి (మార్కాపురం) రాచర్ల మండలం సత్యవోలు గ్రామంలో రైతు శిక్షణా కేంద్రంలో పేర్కొన్నారు

నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రానికి చెందిన డా. అన్నపురెడ్డి, సత్యనారాయణరెడ్డి, సాయిలీ సైంటిస్టు డా బాబు, వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీ జి. మాధవ [illegible] రైతులకు సలహాలు నిచ్చారు. [illegible] కార్యక్రమాన్ని సత్యవోలు మాజీ సర్పంచ్ శ్రీ పాలుమల్ల నారాయణరెడ్డి ప్రారంభించగా, రాచర్లమండల వ్యవసాయాధికారి శ్రీ ఎం. సుబ్బారెడ్డి వారి సిబ్బంది సహకరించారు.

అక్షరాస్యతావ్యాప్తికి 50 వేల బోధనా కేంద్రాలు

నెల్లూరు, మార్చి 4 (నవవార్త) జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధన కోసం జరుగుతున్న "అక్షరయుద్ధం" విజయవంతం కావడానికి, నిద్రాణంలోవున్న మారుమూల గ్రామాల్లో ప్రజల్ని చైతన్యవంతుల్నిచేస్తూ అక్షరాస్యతా కార్యక్రమం ఎలాంటి అవరోధాలు లేకుండా ముందుకు సాగిపోవడానికి పత్రికలు మూలకారణమని నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీ కె రాజా పత్రికల్ని కొనియాడారు స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో శుక్రవారం మధ్యాహ్నం జిల్లాలోని అన్ని ప్రాంతాల విలేకర్ల సమావేశంలో శ్రీ రాజా మాట్లాడుతూ, పత్రికావిలేకర్లు అక్షరాస్యతా కార్యక్రమానికి ఎప్పటికప్పుడు ప్రాధాన్యత కల్పించి ప్రచురించవేసిన పత్రికా విలేకర్లను ఆయన ప్రశంసించారు. ఈ ఉద్యమం రోజురోజుకూ ఊపు అందుకొంటున్నట్లు వీరక్షరాస్యతా రిక్కాసిని జిల్లా నుండి ప్రారద్రోలగలమన్న ఆశలు తమకు చిగురిస్తున్నట్లు ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు అక్షరాస్యతా ఉద్యమంలో ఇప్పటివరకు ఇబ్బందులు ఎదురుకాలేదని, ఆ ఇబ్బందులు ఇక నుండి ప్రారంభం కాబోతున్నాయని ఆయన తెలిపారు. జిల్లాలో 1200 గ్రామాల్లో 50 వేల బోధనా కేంద్రాల్ని ప్రారంభిస్తున్నట్లు, ఆ బోధనా కేంద్రాల విజయవంతమైన అక్షరాస్యత విజయం ఆధారపడివున్నట్లు ఆయన చెప్పారు. బోధనా కేంద్రాల్లో శిక్షకులుగా పని చెయ్యడానికి ఇప్పుడు కార్యకర్తలు ఉత్సుకత చూపుతూ ముందుకు వస్తున్నారని, ఆ కేంద్రాలు ప్రారంభించగానే కుటుంబ సమస్యలతో సతమతమయ్యే ఈ కార్యకర్తలు బోధనా కేంద్రాలకు "గుడ్‌బై" చెప్పతారేమోనన్న భయం తమకు కలుగుతుందని ఆయన వెల్లడించారు. ఆఫ్రికా దేశాల్లోను, ఇతర రాష్ట్రాల్లోను గత అనుభవాల దృష్ట్యా తమకు పై సందేహం కలుగుతోందన్నారు. ఈ కేంద్రాలను ఆయా గ్రామ సర్పంచ్‌లతో కూడిన కమిటీలు పర్యవేక్షిస్తూ విజయవంతంగా సాగిపోడానికి తాము తీవ్రంగా కృషి చేయడానికి నిర్ణయించుకొన్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామ కమిటీల పర్యవేక్షణ వుంటే ఈ బోధనా కేంద్రాలు సజావుగా సాగిపోగలవని, జిల్లా అంతటా అక్షరాస్యత సాధించగలమని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

జిల్లాలోని 2500 ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల పని తీరు పరిక్షించడానికే అధికారులు సతమతమవుతుంటారని, 50 వేల బోధనా కేంద్రాల పర్యవేక్షణ కష్టతరమైనా పర్యవేక్షక బృందాన్ని ఏర్పాటుచేసి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి సల్పుతున్నట్లు ఆయన తెలిపారు.

వర్క్‌షాపులు విజయవంతం

అక్షరాస్యత సాధనలో భాగంగా ఫిబ్రవరి 26 నుండి మార్చి 17 వరకు మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న వర్క్‌షాపులు విజయవంతం కాగలవని, ముందుగా నిర్వహించిన మనుబోలు, కలువాయి, పొదలకూరు, వెంకటాచలం, అల్లూరు మండలాల్లో నిర్వహించిన వర్క్‌షాపులు ఊహించని రీతిలో విజయవంతం కావడం అందుకు కారణమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆ వర్క్‌షాపుల్లో సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు, కో-ఆర్డినేటర్లు 100కి 120 శాతం హాజరై రికార్డుని అధిగమించడం జరిగిందని, అందువల్ల అక్షరాస్యత సాధనకు ఆయువుపట్టు అయిన వర్క్‌షాపులు అన్నీ మండల కేంద్రాల్లో పూర్తి విజయవంతం కాగలవని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళాలోకాన్ని చైతన్యంచేసే మహిళా మండలులు జిల్లాలో లేకపోయినా ఈ వర్క్‌షాపుల్లో 40 శాతం మహిళలు పాల్గొనడం తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందని, మహిళలు ఇంత సంఖ్యలో హాజరుకావడం ఇంతవరకు ఏ జిల్లాలోను జరగలేదని, ఇదీ ఒకరకంగా రికార్డు నెలకొల్పడమేనని ఆయన మహిళలను కొనియాడారు.

అక్షరాస్యతా కార్యక్రమం సమీక్షిస్తూ అందుకోసం ఇప్పటికి దాదాపు 300 సమావేశాలు జిల్లా అంతటా జరిగినట్లు ఆయన చెప్పారు. మార్చి 26 తేది నుండి జిల్లా అంతటా బోధన ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. అక్షరాస్యతా కార్యక్రమం విజయవంతం కావడానికి శాసన సభ్యులు, మండలాధ్యక్షులు, సర్పంచ్‌లు, అధికారులు, అనధికారులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు అంకితభావంతో స్వచ్ఛందంగా కృషి చేస్తున్నారని వారికి పేరు పేరునా ఆయన తన కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 17 తేది ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిలో "అక్షర దీపం" వెలిగించాలని ఆయన ప్రజల్ని కోరారు.

దోపిడీని అరికడతా

నిరక్షరాస్యతను ఆసరాగా తీసుకొని వివిధ శాఖలకు చెందిన అధికారులు పలు రకాల దోపిడీల్ని కొనసాగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ అధికారుల దోపిడీని, అవినీతిని అరికట్టే "ప్రభుత్వం" అనే ఒక పుస్తకాన్ని తెరచివుంచుతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిరక్షరాస్యుల్ని దోపిడీ చెయ్యడం ఎలా సులభతరమో జిల్లా కలెక్టర్ వివరిస్తూ, బలహీనవర్గాల గ్రుపా నిర్మాణ పథకంలో జరిగే కొన్ని అవకతవకల్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. చదువు జీవితానికి ఎంత ముఖ్యమో తెలియజెప్పడానికి ఈ ప్రయత్నం కొనసాగించడానికి పూనుకొన్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వశాఖల్లో పనిచేసే అధికారులు తమ శాఖల ద్వారా కరపత్రాల్ని ప్రచురించి నిరక్షరాస్యులకు పంచిపెట్టమని ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

అక్షరదీపం ప్రారంభం

జిల్లాలో అక్షరాస్యతా కార్యక్రమం ప్రచార ఉద్యమంలో భాగంగా "అక్షర దీపం" పక్ష పత్రిక బులిటిన్ ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో జరిగే అక్షరాస్యతా కార్యక్రమాలు, స్పందన కలిగించే కార్టూన్లు, ఫొటోలతో ఆ పత్రిక వెలువడుతుందని, ఆ పత్రికకు తానే "ఎడిటర్"గా వ్యవహరిస్తామని ఆయన తెలియజేశారు.

అమరయోధులకు సద్భావ శ్రద్ధాంజలి

బాగ్దాద్, మార్చి 4 : ఇరాక్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించటానికి, అధ్యక్షుడు సద్దాంహుస్సేన్ ఆదివారం నాడు జాతీయ యుద్ధవీరుల స్మారక చిహ్నాన్ని సందర్శించారు.

గల్ఫ్‌యుద్ధం అయిన తర్వాత సద్దాం బహిరంగంగాకనపడటం యిదే ప్రథమం. "మన ధర్మరక్షకులైన అమరయోధుల ఆత్మ ఉద్ధరణకు భగవంతుని దయ ప్రసరింప చేయటానికి ప్రార్థించేందుకు అధ్యక్షుడు యుద్ధ అమరవీరుల స్మృతి చిహ్నాన్ని సందర్శించారని బాగ్దాద్ రేడియో పేర్కొన్నది."

రాజకీయ పరిణామాలను చర్చించే నిమిత్తం ఆదివారంనాడు సద్దాం, పాలక విప్లవ కమాండ్ కవున్సిల్ సమావేశం అధ్యక్షత వహించారు.

ప్రజా సర్వీస్‌ల పునరుద్ధరణ సమస్య చర్చకు, ముగ్గురు సహాయకులతో, చిరునవ్వుతూ సద్దాం జరిపిన సమావేశం చిత్రాన్ని ఇరాకీ టెలివిజన్ విడుదల చేసింది. యుద్ధం తొలినాళ్ళ తర్వాత టి.వి.లో సద్దాం కనపడటం అదే ప్రథమం.

మంగళవారం 5-3-91

ఉదయం:

7-00: ఉదయం ప్రసారాలు
9-00: టెలిస్కూల్

మధ్యాహ్నం:

1-00: యు.జి.సి.
2-00: హిందీవార్తలు
3-00: ఇంగ్లీషు వార్తలు
4-00: యు.జి.సి.

సాయంత్రం:

5-30: కాకతీయ ఉత్సవం
6-30: మధుమేహవ్యాధి ఆహార నియమాలు
6-45: వ్యవసాయదారులకార్యక్రమం
7-00: ప్రాయోజిత కార్యక్రమం
7-30: వార్తలు
7-45: రాజశేఖర చరిత్ర
8-10: చిత్రమధు
8-40: సమాచార్
9-00: ఎ గులిస్తాన్ హమారా
9-30: వార్తలు
9-50: సంసద్ సమాచార్
10-00: డాక్యుమెంటరీ
10-30: పార్లమెంటు వార్తలు
10-40: పాడ్ ఆఫ్ అన్‌సర్టెనిటీ సీరియల్
11-45: ముఖ్యవార్తలు

దినఫలం

మంగళవారం
5-3-1991
గంటల పంచాంగము

శ్రీ ప్రమోదనామ సం.ఫాల్గుణ మాసం, బ. పంచమి : మంగళవారం

1991వ సంవత్సరము, మార్చి 5, మంగళవారం, మంగళ: బ. పంచమి: రా. 10-44, స్వాతి : రా. 9-01, వర్జ్యం రా: 3-08 మొదలు 4-53 వరకు.

1991వ సంవత్సరము, మార్చి 6, బుధవారం, బుధ: బ. షష్ఠి: రా. 12-30, విశాఖ : రా.11-15, వర్జ్యం. రా: 3-43 మొదలు 5-30 వరకు.

మేషం : పత్రికారంగానవృద్ధి, మాట నేర్పరితనంతో నాల్గు వ్యవహారాలు సానుకూలం కాగలవు. రాజకీయంగా మేలు, గ్రహించాలి.

వృషభం : ఒక వ్యవహారం విరుగుడుగా ఉన్నా, దినాంతాన మేలున్నది. అప్రయత్నాదాయం, అనుకూల మిత్ర సహాయం, పదిమందిలో ప్రతిష్ఠ, ఇత్యాది వ్యవహారాలున్నాయి

మిధునం : చాలకాలం క్రితం జరుగవలసిన ఒకనొక వ్యవహారం రణనాటికి స్థిరరూపం దాల్చుతుంది స్థితియందు పెంపు గ్రహించాలి.

కర్కాటకం : ధనలోపంలేదు, కార్యలోపం రాదు, స్థిరాస్తిని గూర్చిన చర్చలు. 'గురుడు' అనుకూలుడు కాను న్నాడు గ్రహించండి.

సింహం : అప్పులు వసూలవుతాయి, ప్రసిద్ధుల స్నేహమున్నది, మీ రాజకీయ జీవితం ఆనందప్రదం, ప్రయత్న లోపం చేయకండి.

కన్య : కాలక్రమంగా అభివృద్ధి చేకూరనున్నది. ఆదాయమున్నది. స్థితియందు పెంపు చెప్పవచ్చు. అప్పులుంటే వసూలు.

తుల : పెద్దల సహాయమున్నది. ధనవంతులు దాపునకు రాగలరు, మీ ఆదాయమందు అభివృద్ధి చెప్పనయిన విషయం.

వృశ్చికం: కార్యాచరణ లాభప్రదం. అయినవారి సంబంధం నిశ్చయింపబడుతుంది.

ధనుస్సు : చాలకాలంగా జరుగని ఒకానొక వ్యవహారం సానుకూలం కాగలదు. రాజకీయరంగాన సదవకాశాలు, నూతన మిత్ర సమాగమం.

మకరం : వ్యవహారరంగాన మేలు. వస్తువాహన సేకరణకు అనుకూలం. కృషి లోపం లేకుంటే అన్ని వ్యవహారాలందు మేలు.

కుంభం : స్థితియందు పెంపు, గృహ మార్పు, గృహానందం, అప్పలుంటే వసూలు, బంధు సంబంధాన్ని గూర్చిన చర్చలు

మీనం : ఆదాయమున్నది, వ్యాపారం సుకరంగా సాగిపోతుంది. వృత్తియందు మీకు అనుకూల మార్పులున్నాయి, గృహానందం, రాజకీయరంగాన ప్రసిద్ధి, యిత్యాదులు.

- విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

ఆకాశవాణి 5-3-91 మంగళవారం

ఉదయం:

6-10: భక్తిరంజని
7-00. సూక్తిసుధ
7-15: లలితసంగీతం
9-00: సమాచారవేదిక
11-40: ఉన్నత పాఠశాల విద్యార్థులకు

మధ్యాహ్నం:

12-05. వి. విజయలక్ష్మి గాత్రం
12-40: కార్మికుల కార్యక్రమం
1-30. పనితావని

సాయంత్రం:

5-30: యువవాణి
6-26 పల్లెసీమలు
7-15: వంటసీమలు
7-45 కాంతిరేఖలు
8-00 తోలుబొమ్మలాట
8-15 హిందీపాఠం
10-00: సంగీతసభ

Printed and Published for Nageswararao Estates Ltd, by S. Nageswara RAo, at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA-520 003, Editor G. Sreerama Murthy, (Vijayawada), Phones Business: 61247, 61248, Editorial 75667.

పాటర్‌సన్ వీరవిహారం: ఆస్ట్రేలియా 371

ఆస్ట్రేలియా అధిక్యతకు అడ్డుకట్టవేసిన పాటర్‌సన్

కింగ్‌స్టన్, మార్చి 4 : ఆస్ట్రేలియా వెస్టిండీస్ మధ్య జరుగుతున్న తొలిటెస్ట్ మూడోరోజు ఆటలో డేవిడ్‌బూన్ సెంచరీ సాధించగా, విండీస్ బౌలర్ పాటర్‌సన్ వీరవిహారంచేయుట, రెండో ఇన్నింగ్స్‌లో డెస్మండ్‌హేన్స్ జాగ్రత్తగా ఆడి 84 పరుగులుచేసి 6000 పరుగుల మైలురాయిని చేరటం, తిరిగి మెక్‌డెర్మట్ విండీస్ రెండు వికెట్లు సాధించటం విశేషం.

మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఫాస్ట్‌బౌలర్ మెక్‌డెర్మట్, హ్యూస్, బౌలింగ్‌కి దెబ్బతిన్న వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్స్ రెండో ఇన్నింగ్స్ జాగ్రత్తగా ఆడుతూ మూడోరోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్లు కోల్పోయి 187 పరుగులు సాధించారు.

డెర్మట్ బౌలింగ్‌లో గాయంపాలై సరిగా ఆడలేకపోయిన విండీస్ ఓపెనర్ డెస్మండ్‌హేన్స్ ఆదివారం వీరవిహారం చేసి 84 పరుగులు సాధించాడు. డెర్మట్ బౌలింగ్‌లోని హేన్స్ హెల్మెట్ క్యాచ్ యిచ్చి ఔటయ్యాడు. మరో ఓపెనర్ గార్డన్ గ్రీనిడ్జ్ 35 పరుగులు సాధించి డెర్మట్ బౌలింగ్‌లోనే హెల్మెట్ క్యాచ్‌యిచ్చి అవుటవ్వగా వరల్డ్ టాప్ ర్యాంకింగ్ బ్యాట్స్‌మెన్స్ రిచీ రిచర్డ్‌సన్ 33 పరుగులతోను, యువ బ్యాట్స్‌మెన్స్ కార్ల్ హోపర్ 11 పరుగులతోను నాటౌట్‌గా ఆడుతున్నారు.

వెలుతురులేమి కారణంగా మూడోరోజు ఆట కొద్దిగా ముందుగా ఆపివేశారు. ఆస్ట్రేలియా ఇప్పటికి వెస్టిండీస్‌పై 80 పరుగుల ఆధిక్యతతో వుంది.

ఓదశలో ఆస్ట్రేలియా విండీస్‌పై భారీ ఆధిక్యత సాధించే అవకాశాలుండగా వెస్టిండీస్ ఫాస్ట్‌బౌలర్ ప్యాట్రిక్ పాటర్‌సన్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్స్ త్వరత్వరగా పెటయ్యారు. డేవిడ్‌బూన్ సెంచరీ సాధించి నాటౌట్‌గావుండగా మరో ఎక్క ఆస్ట్రేలియా వికెట్లు టపటపా పడిపోయాయి. 357 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా ఆ తర్వాత కేవలం 11 పరుగులకే అన్నివికెట్లు కోల్పోయి 371 పరుగులకే తొలి ఇన్నింగ్స్ ముగించింది.

రెండోరోజు ఆట ముగిసే సమయానికి 296 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా మూడోరోజు స్టీవ్‌వా 39 పరుగులకు మార్షల్ రికార్డులలోకి ఎక్కాడు.

బూన్ ఓవైపు సెంచరీ సాధిస్తుండగానే ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్స్ వరుసగా అవుటయ్యారు. పాటర్‌సన్‌కు ఓ దశలో హ్యాట్రిక్ లభించాల్సింది. అయితే తృటిలో ఆ అవకాశం తప్పిపోయింది. ఆఖరి నాలుగు వికెట్లు కేవలం 19 బంతులలో 83 పరుగులకే కోల్పోవటం విండీస్ జట్టులో ఆనందం వెల్లివిరిసింది.

స్కోరు వివరాలు:

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: 264, ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 371, మార్ష్ (సి) డూజాన్ (బి) అంబ్రోస్ 69, టేలర్ (సి) హోపర్ (బి) పాటర్‌సన్ 58, బూన్ నాటౌట్ 109 బోర్డర్ (సి) డూజాన్ (బి) హోపర్ 31, జోన్స్ (సి అండ్ బి) హోపర్ 0, స్టీవా (ఎల్.బి. డబ్ల్యు) మార్షల్ 39 మాథ్యూస్ (సి) డుజాన్ (బి) పాటర్‌సన్ 10, హెలీ (ఎల్.బి. డబ్ల్యు) వాల్ష్ 0, మెక్ డెర్మట్ (బి) పాటర్‌సన్ 2, ఎక్స్‌ట్రా పరుగులు 52, మొత్తం పరుగులు: 371, వికెట్లపతనం: 1-39, 2-159, 3-227, 4-228, 5-329, 6-357, 7-358, 8-365, 9-365.

విండీస్ బౌలింగ్ : అంబ్రోస్ 30-3-94-2, పాటర్‌సన్ 24-1-83-5, మార్షల్ 22-3-57- 1, వాల్ష్ 23-4, 73-1, హోపర్ 21-37-1.

వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: 187/2, గ్రీనిడ్జ్(సి) హెలీ (బి) డెర్మట్: 35, హేన్స్ (సి) హెలీ (బి) డెర్మట్: 84, రిచర్డ్‌సన్ (నాటౌట్): 33, హోపర్ (నాటౌట్): 11, ఎక్స్‌ట్రా పరుగులు: 24, మొత్తం: 2 వికెట్ల నష్టానికి 187, వికెట్లపతనం 1-18, 2-134, ఆస్ట్రేలియా బౌలింగ్:డెర్మట్ 18-8-32-2, హ్యూస్ 11-2, 2-37-0, హ్యూస్ 11-1-40-0, మాథ్యూస్ 8-0-32-0, బోర్డర్ 7-0-21-0, స్టీవా 3-1-6-0

విండీస్:187/2

డెస్మండ్ హేన్స్: 84

సెంచరీ సాధించిన బూన్

నేను రిటైర్ అయినప్పుడు మా అబ్బాయికేమీ బాదర బందీ అవ్వకూడదు.

ఎల్ ఐసి వారి జీవన్ ధార

నా జీవితాంతం పెన్షన్ పొందటానికై నాకు హామీ ఇస్తుంది.

ఎల్ ఐసి జీవన్ ధార పెన్షన్ పథకం అంటే, మీ వార్ధక్యంలో మీక్కావలసిన ఆసరా మీరు రిటైర్ అవ్వటానికి మరింత ముందే, ఈ జీవన్ ధార మీ రిటైర్డ్ జీవితమంతా నెలసరి ఆదాయాన్ని అందించేలా పదుపాయాన్ని సన్నిద్ధం చేస్తుంది ఇదెలా పనిచేస్తుందో చూడండి

మీరు 35 సం వయస్సు గలవారై నెలకు రూ 500/- ప్రీమియం చొప్పున మీకు 59 సం లు వచ్చేంతవరకూ చెల్లించాలి ఆ తర్వాత మీకు కనీసం రూ 5595/- చొప్పున నెలనెల పెన్షన్ మీకు 60 సంవత్సరాలు వచ్చినప్పటినుండి మీ జీవితాంతం చెల్లించబడుతుంది

ఈ జీవన్ ధార వల్ల పొందే లాభాలను చూడండి

- తరువాతి తేదీ వేసిన (పోస్ట్ డేటెడ్) 12 చెక్కులు (ప్రతి నెలకు ఒక్కొక్కటి చొప్పున) సంవత్సరం మొదట్లోనే పంపబడుతుంది.
- ఒక సంవత్సరంలో చెల్లించే రూ. 40,000/- ప్రీమియం, ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80 CCA క్రింద, తను పన్ను చెల్లించవలసిన ఆదాయంలో నుంచి 100% మినహాయింపు లభిస్తుంది.
- అదనంగా బోనస్ — అంటే నెలసరి ఆదాయం మొదలయిన తర్వాత మరియూ పాలసీదారుడు మరణించిన తదుపరి కూడా తనకు చెల్లించవలసిన అసలు సొమ్ముతోపాటు తన చట్టబద్ధమైన వారసునికి ఈ బోనస్ చెల్లించబడుతుంది.

పథక కరపత్రం మరియు వివరాలకై మీ దగ్గర్లోని ఎల్ ఐసి ఆఫీసు లేదా ఎల్ ఐసి ఏజెంట్ లేదా డెవెలప్‌మెంట్ ఆఫీసర్‌నయినా సంప్రదించండి మీ పెంపులో అనందంలో మీకు సహాయం చేస్తాం

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

CLARION-LIC-11 TEL